ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 192 పేజీలు: 16 వెల: 6.50

**ప్రధాని ఎస్పీజిలో మహిళా అధికారి** 5లో

**కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

# వాట్సప్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు

## 15 నుంచి అందుబాటులోకి..



సోమవారం సచివాలయంలో ఆర్టీజిఎస్‌పై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

### నియోజకవర్గాల సమస్యలపై శాస్త్రీయ విశ్లేషణ జరగాలి

### ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని వినియోగించాలి

### ఆర్టీజిఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజిఎస్) కేంద్రాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజిఎస్‌లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన >>2



సోమవారం సచివాలయంలో సినిమా నిర్మాతలతో సమావేశమైన మంత్రి కందుల దుర్గేష్

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

### ఈ యేడాది నంది అవార్డులు ఇస్తాం

### నిర్మాతలతో భేటీలో మంత్రి దుర్గేష్ వెల్లడి

### వచ్చే నెల సిఎంతో సమావేశం

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సెక్రటేరియట్‌లోని రెండవ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్‌తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్‌ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్‌కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్‌ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండోవారంలో సిఎం, డిప్యూటీ సిఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తర >>2



### ఢిల్లీలో విపక్ష ఎంపీల భారీ ర్యాలీ

# రాహుల్ అరెస్టు

### అఖిలేష్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

### ఇసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని రాహుల్ ఆరోపణ

### పార్లమెంటు వద్ద తీవ్ర ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బీహార్‌లోప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు చేపట్టిన పార్లమెంట్ టు ఇసి ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనితోప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేసారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలందరినీ ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. బీహార్‌లో ఓట్ల సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎంపిలు ఈర్యాలీచేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీజరిగిందంటూ ఎంపిలు నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ,ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ ఎంపి అఖిలేష్‌యాదవ్ సహా >>2

# మెగా డిఎస్సీ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీ ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక మెగా డిఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తొలుత క్యాండిడేట్ లాగిన్‌లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్ టికెట్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే సర్వీసెస్ అని వస్తుంది. అక్కడ ఎపి డిఎస్సీ ఫలితాలను ఎంపిక చేసుకోవాలి. స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్థులు రాసిన పేపర్లు. సాధించిన మార్కులు, టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను లోతుగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా డిఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు డిఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్ నంబరు ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. ఈ అవకాశం రెండు రోజులు అంటే ఆగస్టు 13 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. >>2

# జిల్లాలు 32కు పెంపు!



### అమరావతి పేరుతో కొత్త జిల్లా

### కొన్ని జిల్లాల పరిధులు మారే అవకాశం

### అద్దంకి, కందుకూరు మళ్లీ ప్రకాశంలోకి?

### ప్రజలనుంచి సూచనలకు ఆహ్వానం

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజావసరాలకు అనుగుణంగా జిల్లాల సరిహద్దుల మార్పుకు సంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కొన్ని జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేస్తుండగా, అవి స్వరూపం మార్చుకోనున్నాయి జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం ఉంది.. కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు.. గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశం జిల్లాలోకి మారనున్నట్లు సమాచారం. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు అవకాశం ఉండగా, అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం.. పాలనా సౌలభ్యం సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఉన్న జిల్లాల నుంచి కొత్త జిల్లాలోకి పలు నియోజక వర్గాలు మారనున్నాయు. త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమై.. తాజా పరిస్థితులకు అనుగుణంగా కొత్త జిల్లాలు.. సరిహద్దు మార్పులపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రతిపాదిత

**జిల్లాలు ఏర్పడితే వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు**

పలాసజిల్లాలో ఇచ్ఛాపురం,పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు వస్తాయి శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం. మన్యం పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి.. విశాఖపట్నం జిల్లాలో భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి. అల్లూరి సీతారామరాజు అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని. కాకినాడజిల్లాలో కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం జిల్లాలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట. పశ్చిమ గోదావరి నరసాపురం జిల్లాలో తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం. ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం. కృష్ణా మచిలీపట్నం జిల్లాలో కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు.. ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలో విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం. అమరావతి జిల్లాలో పెదకూర >>2

### విశాఖలో ఘోరం

# ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లిన బస్సు

### మహిళ మృతి

**విశాఖ క్రైమ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఘోర ప్రమాదం జరిగింది. ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి బస్సు అదుపుతప్పి దూసుకెళ్లింది. ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లిన బస్సు.. అక్కడ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్. కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) చనిపోయింది. మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే బ్రేకులు ఫెయిల్ కావటం >>2

### పోక్సో కేసులో

# నిందితునికి యావజ్జీవం

### రూ. 10వేల జరిమానా విధించిన కోర్టు

### సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించినందుకు మరో ఐదేళ్లు శిక్ష

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ 8ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10000ల జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు >>2

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి



సోమవారం విజయవాడలో పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

### జాతీయ పతాక రూపకర్త తెలుగువారు కావడం గర్వకారణం

### భారత్‌ది డెడ్ ఎకానమీకాదు, గుడ్ ఎకానమీ

### ప్రతి ఇల్లు, ఆఫీసుపై జాతీయ జెండా ఎగరాలి

### 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాత్రి నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానన్నారు. కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా అని అన్నారు.

**పింగళి తెలుగువారు కావడం గర్వంగా ఉంది..**

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రంకాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే >>2



భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి దృశ్యం

# మరో 3 రోజులు భారీ వర్షసూచన

### పిడుగులు పడే ప్రమాదం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కోస్తాంధ్రపై ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం, బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలుపడే అవకాశం >>2

### జడ్పీటీసీ ఉప ఎన్నికలకు

# పోలింగ్ నేడే

### పులివెందుల, ఒంటిమిట్టలో హోరాహోరీ, 14న కౌంటింగ్

**కడప, ఆగస్టు 11, ప్రభాతవార్త బ్యూరో:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికలకు నేడు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికలకు తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పులివెందుల జడ్‌పిటిసి స్థానానికి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీచేయనుండగా, వైసిపి తరఫున తుమ్మకూరు హేమంత్‌రెడ్డిలు బరిలో దిగారు. మొత్తం 11మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఒంటిమిట్ట స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి, వైఎస్సార్సీ తరఫున మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలు పోటీపడుతున్నారు. పులివెందులలో 10500 ఓటర్లు ఉండగా, ఒంటిమిట్టలో 24600 ఓట్లు ఉన్నాయి. పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. పోలింగ్‌కు బ్యాలెట్ పేపరు వినియోగిస్తున్నారు. ఈ నెల 14న కౌంటింగ్ జరగనుంది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో అందరి దృష్టి పులివెందులపైనే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలు డబ్బులు ఖర్చు చేస్తున్నాయి. పులివెందులలో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. ఎలాగైనా ఈఎన్నికల్లో గెలిచి పట్టు నిలుపుకోవాలని వైఎస్సార్సీ ప్రయత్నిస్తుండగా, ఏలాగైనా విజయం సాధించి తెలుగుదేశం జెండా ఎగురవేయాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారంచేశారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు ఒంటిమిట్టలో కూడా ఇరుపార్టీల అభ్యర్థులమధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా ఉంది. రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీపార్టీలకు పెట్టని కోటలా ఉన్న ఒంటిమిట్ట కోటను బద్దలుకొట్టాలని మంత్రి ప్రయత్నిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడే మకాం పెట్టి రాత్రింబవల్లు ప్రచారం చేశారు. పార్టీలో నేతల మధ్య నెలకొన్న విబేధాలను పరిష్కరించి నేతలందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చారు. దీంతో ఆ పార్టీకి విజయావకాశాలు మెరుగుపడ్డాయని చెప్పుకోవచ్చు. మండిపల్లి మంత్రదండం ఫలిస్తే ఆశించిన ఫలితం అధికార పార్టీకి లభిస్తుంది. జడ్‌పిటిసి ఉప పోరులో ఏ పార్టీది పై చేయి అవుతుందో వేచి చూడాలి.

12-08pg2exHMNWJQE Final.qxd:12-08pg2exHMNWJQE Final.qxd 1/1/02 7:09 AM Page 1





ఎంపిల కోసం న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన కార్వర్టర్ వద్ద శ్రమ జీవులతో మాట్లాడుతున్న ప్రధాని మోడి

# భారీ వర్షసూచన

>> ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం .. బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.



సోమవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమి నేతలు నిరసన ప్రదర్శనలు జరిపిన దృశ్యం

# జిల్లాలు 32కు పెంపు!

>> పాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ. గుంటూరు జిల్లాలో గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు. బాపట్ల జిల్లాలో బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు. పల్నాడు నరసరావుపేట జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ. మార్కాపురం జిల్లాలో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి. ఒంగోలు జిల్లాలో ఒంగోలు, అద్దంకి, సంతనూతల పాడు, కొండెపి, కందుకూరు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావాలి, కోవూరు, ఉదయగిరి. గూడూరు జిల్లాలో గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట. శ్రీ బాలాజీ తిరుపతి జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం. మదనపల్లి జిల్లాలో మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి. శ్రీసత్యసాయి హిందూపురం జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర. అనంతపురం జిల్లాలో అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపర్తి. ఆదోని జిల్లాలో ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం. కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం.. వైఎస్సార్ కడప జిల్లాలో కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల. అన్నమయ్య రాజంపేట జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాలుంటాయి.

**జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈనెల 13వ తేదీన జిఒఎం భేటి**

జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశం వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమోతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లాల పున:వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు. దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగా జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరు గురితో మంత్రుల బృందాన్ని(జీవోఎం) ఏర్పాటు చేసింది.

# ఫలితాలు విడుదల

>> ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరినతర్వాత.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నియామకానికి మెగా డిఎస్సీ నిర్వహించింది. ఈపరీక్షకోసం మొత్తం 3,36, 307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2వ తేదీ వరకు.. అంటే 23రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిశాల్లో సైతం ఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**రెండు రోజుల వరకే గడువు..**

ఇక ఈ ఫలితాలు విడుదల చేసిన అనంతరం మెగా డిఎస్సీ పరీక్ష కన్వీనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొంద వచ్చని సూచించారు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్ సైట్‌లో హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోనే అవకాశమిచ్చామన్నారు. ఈ అవకాశం ఆగస్ట్ 13వతేదీ వరకు అందు బాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# దూసుకెళ్లిన బస్సు

>> తోనే ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ప్లాట్ ఫామ్ మీదకు దూసుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఈఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బ్రేక్ ఫెయిల్ వలనే ప్రమాదం జరిగిందా? లేదా డ్రైవర్ నిరక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు. ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మనవడి బారసాలకోసం కూతురు ఇంటికి వచ్చింది. ఫంక్షన్ అయిపోవడంతో తిరిగి ఎస్.కోట వెళ్లడానికి ద్వారక ఆర్టీసి కాంప్లెక్స్‌లోని 25వ నెంబర్ ప్లాట్‌ఫారంవద్ద బస్ కోసం వేచి ఉండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై విశాఖనుండి శ్రీకా కుళం వెళ్తున్న శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు దూసుకొచ్చింది. ఈ సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారంఅందుకున్న స్థానిక పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

# 700 ప్రభుత్వ సేవలు

>> వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సిసి కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాన్ల వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సిఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. దీనిపైన సిఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

**డేటా లేక్‌తో సత్ఫలితాలు**

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈక్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, డిప్యూటీ సిఇఒ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని కలిసిన

# టిడిపి కేంద్రమంత్రులు, ఎంపీలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు సమావేశాలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్,ఇతర ఎంపీలు పిఎం ఛాంబర్‌కు వెళ్లి ప్రధాని మోడీని కలిశారు. ఈ సందర్భంగా మోడీ విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవడంతో అది విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని, మరింత సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే అక్వా,మత్స ఉత్పత్తులు,మిర్చి,ఇతర ఆహార ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టి సారించామని చెప్పారు. పలు మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు,వాటి ఫలితాలు,కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజక వర్గంలో ఎలా విజయవంతం చేశారో తేలియచేసే పుస్తకాలను టిడిపి ఎంపీ లావు కృష్ణదేవయాలు ప్రధానికి అందించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విజయనగరం ఎంపీ అప్పలనాయుడని ప్రధాని మోడీకి పరిచయం చేశారు.అప్పలనాయుడు కొత్తకొత్త విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోడీ కితాబిచ్చారు.

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి

>> మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీగుళ్లకు గుండెచూపించిన టంగుటూరి, గొట్టి పాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతులచ్చన్న, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపైపుట్టడం మన అదృష్టం అన్నారు.

**భారత్‌ది గుడ్ ఎకానమీ..**

ప్రధాని మోడీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోడీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపి నంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనది గుడ్ ఎకానమీ అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యత కల్గిన మనం భావితరాలకు తెలిసేలా మూడు రంగుల జెండాను ప్రాముఖ్యతను మన పిల్లలకు తెలియజేసేలా అందించాలన్నారు. 140 కోట్ల ప్రజల ఆత్మ గౌరం మువ్వన్నెల జెండా రూప శిల్పి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

ఎపి సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటినికి పురిటిగడ్డ మన విజయవాడ అని అన్నారు. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి మన సత్తాను తెలియజేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పోరాటాల ఫలితమే భారత దేశ స్వాతంత్రం అని అన్నారు.. తరతరాల పోరాటాల ఫలితమే ఆగస్టు 15న మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరువేస్తున్నామన్నారు. త్యాగధనుల కలలను సాకారం చేసే దిశగా భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్యానికి చేరువ అవుతున్న వేళ వికసిత్ భారత్ లక్ష్యానికి చేరువ కావాలని అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 సాకారం కావాలన్నారు.పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పరాయి పాలనలో మగ్గుతున్న దేశ స్వాతంత్ర్య కోసం ప్రయత్నించిన ఎంతో మంది మహానుభావులను గౌరవించే బృహత్తర కార్యక్రమం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అన్నారు. భారత దేశంలో జాతీయ భావాన్ని మన గుండెల్లో నెలకొల్పేలా చేసింది మన మువ్వన్నెల జెండా అని కొనియాడారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన గద్దె సత్యన్నారాయణ సతీమణి గద్దె సుశీల, రామపిళ్ల నరసాయమ్మ కుమార్తు జయప్రకాష్, సదరుబోయిన నాగరాజు సతీమణి మంగాదేవి లను ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, మెమొంటో అందించారు.

మువ్వన్నెల జెండా కథ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి కి భాషా సాంస్కృతిక శాఖ సిఇఒ వేగుళ్ల మల్లిఖార్జునరావు గీసిన జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య చిత్ర పటాన్ని ముఖ్యమంత్రి కి బహుకరించారు..కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

12-08-2025,మంగళవారం(సంకట చతుర్థి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ ఉ.8.41
పూర్వాభాద్ర ఉ.11.52
వర్జ్యం : సా.5.11 - 7.06
దు.ఉ.8.25-9.16, రా.11.41-12.32
శుభసమయం:ఉ.6.30-7.15, సా.6.45-7.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** : ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం** : నూతన వ్యాపారాలు పురోభివృద్ధి ఉంటాయి. పరిశ్రమలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మిథునం**: ఆప్తుల సలహాలతో నూతన కార్యక్రమాలను చేపడతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం**:పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**సింహం**: నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య** : సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ప్రయాణాలు.

**తుల** : ఉద్యోగాలలో ఆకస్మికమైన మార్పులు చోటుచేసుకుంటాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం**:ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు**: విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది.

**మకరం**: అరుదైన అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కుంభం**: దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

**మీనం** : దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

>> ఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో సిఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# ఆకట్టుకున్న రేగుళ్ల మల్లిఖార్జునరావు చిత్రం

## జెండా పట్టిన వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర సంగ్రామం



పింగళి వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రీకరించి రేగుళ్ళ చిత్రం

**విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్రకారుడు సామాజిక స్పృహ, చారిత్రక అవగాహన కలిగి ఉంటే చారిత్రక నేపథ్యాన్ని సజీవంగా ప్రదర్శిస్తారు, జాతీయోద్యమంలో ముువ్వెన్నల జెండా మహోజ్వల దేశభక్తి జ్వాలను రగిలించింది. ఆపతాక నిర్మాత పింగళి వెంకయ్య గత శతాబ్దంలో త్రివర్ణపతాకం చేపట్టి వందేమాతరం అంటూ మహాత్ముని బాటలో వేసిన మూకుమ్మడిగా వేసిన అడుగులు బ్రిటిష్ వారి సామ్రాజ్యాన్ని బీటలు చేసాయి. ఈ పోరును అంతటిని తన చిత్రంలో రూపొందించారు.

ప్రఖ్యాత చిత్రకారులు ఎపి భాషా సంస్కృతి, సృజనాత్మశాఖ కీలక బాధ్యులు రేగుళ్ల మల్లిఖార్జునరావు. ఆయన మన జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యచేత పతాకం పట్టించి, నేపథ్యంగా నాటి సంగ్రామాన్ని ఎంతో ఆలోచింపచేసే రీతిలోచిత్రీకరించారు. ఈ చిత్రాన్ని ఆయన సోమవారం మహా ఘర్‌తిరంగ్ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుకు అందజేసారు.

## వీరయ్య చౌదరి హత్య కేసు..

# ప్రధాన నిందితునికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంగోలులో టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసు నిందితునికి ముందస్తు బెయిలు మంజూరు చేసేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ రాజేష్ బిందాల్,జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో ముందస్తు బెయిలుకు అతడికి అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. కేసులో డబ్బులు చేతులు మారడం,ఫోన్ కాల్స్ సహా తగినన్న ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని పిటీషనర్ తరపు న్యాయవాది చెప్పగా...కింది కోర్టులో తెచ్చుకోవాలని ధర్మాసనం సూచించింది.

# రాహుల్ అరెస్టు

>> సుమారు 300 మంది లోక్‌సభ రాజ్యసభ విపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ఎలాటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మొహరించారు. ఈ రహదారిని బ్లాక్‌చేసి బారికేడ్లుపెట్టారు. దీనితోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేష్‌యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఎంపిలుఅక్కడే బైఠాయించి నిరసనలు తెలిపారు. దీనితో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడినుంచి తరలించారు. బీహార్ సమగ్రసవరణ బీహార్‌సర్ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్ ఈసీకి లేఖరాసారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం విపక్షాలతో భేటీకి అంగీకరించింది. అయితే 30 మంది విపక్ష ఎంపిలు మాత్రమే సమావేశానికి రావాలని చెపుతూ సోమవారం మధ్యాహ్నం అపాయింట్‌మెంట్ ఇచ్చింది. దీనితోనే విపక్ష ఎంపిలందరూ ఎన్నికల సంఘానికి ర్యాలీ తీయడంతో అనుమతులు లేవని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# నిందితునికి యావజ్జీవం

>> జైలు శిక్ష రూ.10,000ల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చినబాబు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఎస్పీ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నంబర్: 172/2024 అండర్ సెక్షన్ 103,238,65 (2) 66 బిఎన్ఎస్ యాక్ట్ క్రింద, సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 యాక్ట్ ఆఫ్ హిందూపురం రూరల్ పిఎస్ వైట్ సెక్షన్ నెంబర్ 92/2024 గల ఈకేసులో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి డిఎస్పి ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సిఐ ఆంజనేయులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు, నిందితుడి గంగాధర్ కి సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష, 10,000 జరిమానాతో పాటు సాక్ష్యాన్నితారుమారు చేసే ప్రయత్నం చేసినందుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీలు కంజక్షన్, కెవి మహేష్, సి ఐ శ్రీనివాసులు, అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఎపిపి ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీ నారాయణ , కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు లిఐసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేరస్తుడికి శిక్షపడేందుకు ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో నేరస్తుడికి సోమవారం యావజ్జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని ప్రశంసించారు.

# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

- పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట వేస్తున్నాం
- కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాం
- ఇఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి: మంత్రి సుభాష్

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి** :కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కోనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు.ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మా[గారాల్లో] ప్రమాదాలు చోటు చేసు కున్నాయని, వాటి నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ది రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ప్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.

ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూఅనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.

ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తామన్నారు.

## వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలకాదేశాలు జారీ చేసారు. అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తేవాలన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో ర్యాంగింగ్ అంశంపై జరిగిన సమావేశంలో ర్యాంగింగ్ అంశంపై మంత్రి అధికారులతో పలు అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేసారు. వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావాలన్నారు.. కొత్తగా జాయినైన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకు రావాలన్నారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు, సహచరులతో అమానుషంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమన్నారు.జాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించాలి.



## ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఇతర ఎంపీలతో కలిసి ఎంపీ వేమిరెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ప్రధాని నరేంద్ర మోడీ ఆప్యాయంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ సైనిక పరాక్రమాలను ప్రదర్శించారని ప్రధానమంత్రిని కొనియాడారు. నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు.

# శ్రీవారి దర్శనంలో 'శ్రీవాణి'కి డిమాండ్



అదనంగా మరో 400 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీకి యోచన!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు ...30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో ప్రవేశం...20వేల మంది వరకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు...మరో 25వేల వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు....మరో ఐదారువేల వరకు ఆర్జితసేవలటిక్కెట్ కలిగిన భక్తులు, విఐపి బ్రేక్ దర్శనాలు ఇలా పలు రకాలుగా తిరుమలకు వస్తున్నారు. అయినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో బంగారువాకిలిలో కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉన్న "శ్రీవాణి బ్రేక్"(10,500 రూపాయలు టిక్కెట్)దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ భక్తుల నుండి కనిపిస్తోంది. రోజువారీగా ఆన్‌లైన్‌లో మూడునెలల ముందే వెయ్యిటిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. అదేగాక ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలో ప్రత్యేక కౌంటర్‌లో 800 టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు ఉదయం వేళ జారీఅవుతున్నాయి. తిరుమలలో ఉదయం 10గంటలకు జారీచేసే ఈ టిక్కెట్ల కోసం ఉదయం 6గంటలనుండే భక్తులు బారులుతీరి నిలబడుతున్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరి ప్రమేయం అవసరం లేకుండా నేరుగా క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందు అన్న విధంగా టిక్కెట్లు జారీ చేస్తారు. 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం వెయ్యమంది నుండి 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 400 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేసేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఇలా వెయ్యిమంది భక్తులు దర్శనానికి సుమారుగా రెండుగంటల సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శనం లిస్ట్ -1 ఆలయంలోపల స్వామివారి దగ్గరగా వెళ్ళి మరీ వివిఐపిల్లా ఆశీస్సులందుకునే భాగ్యం కలుగుతుంది. దీనికోసం సామాన్యభక్తులు ,ధనవంతులు భక్తులు శ్రీవాణిదర్శనాలకు సుముఖత చూపుతున్నారు. కలియుగప్రత్యక్ష దైవం వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని ఆలయంలోపల మరింత దగ్గరగా దర్శనం చేసుకునే సదుపాయం ఉన్న శ్రీవాణి దర్శనాల టిక్కెట్ కోసం భక్తులు భారీగా డిమాండ్ ఉంది. దీంతో టిక్కెట్లు జారీని మరింత సౌలభ్యం చేయడానికి వీలుగా భక్తులకు ముందుగానే టోకెన్ విధానం అమలుచేస్తున్నారు. ఉదయం 7గంటలకు క్యూలైన్‌లో నిలబడిన భక్తులకు టోకెన్ అందులో భక్తుని పేరు, వరుస సంఖ్య, చరవాణి నంబర్ వేస్తున్నారు. ఈ టోకెన్లు తీసుకున్న భక్తులు మధ్యాహ్నం 1గంట లోపు కౌంటర్‌వద్దకు చేరుకుని టిక్కెట్ పొందవచ్చు. దీనివల్ల ఎన్ని టిక్కెట్లు జారీ అయ్యాయి,ఎన్ని ఉన్నాయి అనే సమాచారం ముందుగానే భక్తులు తెలుసుకునే వీలుకలిగింది. ఉదయం నుండి గంటల తరబడి క్యూలో నిలబడే అవకాశం ఉండదు. ఈ క్యూలైన్ నిర్వహణ, టిక్కెట్ల జారీ విషయాన్ని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. టోకెన్ జారీ వల్ల ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన టిక్కెట్లు అందుకునే వెసలుబాటు కలిగింది. ఇంకా రానున్న రోజుల్లో ఈ శ్రీవాణి దర్శనాల భక్తులకు వారివారి చరవాణిలకు (మొబైల్‌నంబర్లకు)టిక్కెట్ మెసేజ్ పంపితే టిక్కెట్లు పొందే సులభవిధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మృతి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి (93) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తినియోజకవర్గంలో అలుపెరగని రాజకీయ నాయకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన చివరి దశలో వైకాపా మద్దతుదారుడుగా నిలిచారు. 1970 నుంచి న్యాయ వృత్తిలో రాణించిన ఆయన 1976-77లో జనతా పార్టీలో చేరటంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.ఐదు సార్లు శాసనసభ్యుడుగా పోటీ చేసిన ఆయన 1988లో ఉప ఎన్నికల్లో సుమారు 4500 ఓట్లుతో గెలిచారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డారు. తాను,తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయటంలో రెండవ అభిప్రాయం లేకుండా పని చేసే ఆయన కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1988 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి తరపున సాక్షాత్తు ఎన్‌టిరామారావు మూడు రోజుల పాటు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో ప్రచారం చేసినా ప్రయోజనం లేక పోయింది. 2019 తరువాత ఆయన వైకాపా పార్టీకి మద్దతుదారుడుగా నిలిచారు.

## అదుపు తప్పి బోల్తాకొట్టిన కారు.. ఒకరి మృతి - పలువురికి గాయాలు

**దగదరి (నెల్లూరు), ఆగస్టు 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన సున్నబట్టి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు.. బెంగుళూరులోని యలహంక నందు నివాసముంటున్న పినపాటి రత్నరాజు(83) తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగుళూరు నుంచి తెనాలికి కారులో వెళ్తూ ఉండగా సోమవారం ఉదయం సుమారు 6.30గంటల ప్రాంతంలో నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలోని జాతీయ రహదారి 16పై నెల్లూరు నుంచి కావలికి వెళ్ళ రోడ్డు నందు సున్నబట్టికి సుమారు 2 కిలోమీటర్ల ముందు రత్నరాజు ప్రయాణిస్తున్న కారుని నడుపుతున్న రత్నరాజు అల్లుడు వంశీ సదరు కారుని అతి వేగంగా అజాగ్రత్తగా నడపటం వలన కారు అదుపు తప్పి

రోడ్డు పక్కన తిరగబడగా.. అందులో ప్రయాణిస్తున్న రత్నరాజు అక్కడికక్కడే మృతి చెందగా రత్నరాజు భార్య విజయకుమారికి ఎడమ చెయ్యికి గాయం అయింది.

## రొయ్యల సాగుకు సాంకేతిక రుణ సౌకర్యం

### - నాబార్డ్, ఎపిజిబి, ఆక్వా ఎక్స్ఛేంజ్ ఒప్పందం


నాబార్డ్ ఏపీజీబీ ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన కార్యక్రమంలో రూ.1.25కోట్లు రుణ మంజూరు పత్రాలను రొయ్యి సాగుదారులకు అందిస్తున్న దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్.,రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్).ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్‌ప్రాంతీయ కార్యాలయచీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅలాగే ఆక్వా ఎక్స్ఛేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజుపాల్గొన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన ఆక్వాకల్చర్ ఫైనాన్సింగ్ నమూనాగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూ.1.25 కోట్లు విలువైన రుణ మంజూరు పత్రాలను ఐదుగురు రొయ్యల సాగుదారులకు అందజేయగా, ఐఓటీ పరికరాలను కూడా పంపిణీ చేశారు గ్రామీణాభివృద్ధికి తన అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తూ, నాబార్డ్ ఎలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, పోలవరం మండలాల 10 గ్రామాల్లో గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు కోసం 346.27 లక్షల గ్రాంట్ మంజూరు చేసింది.

## పులివెందుల ఎన్నికల్లో జోక్యానికి హైకోర్టు తిరస్కృతి

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు,

బ్యాలెట్ పేపర్లుతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.


ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు.

## మచిలీపట్టణం సాహితీ మిత్రుల సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో విజేత డి నాగజ్యోతి శేఖం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** డా. వి.వి. శోభ స్మారక రాష్ట్ర స్థాయి కవితల పోటీ ఫలితాలును మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ వారణాసి సూర్యకుమారి, భావ తరంగిణి భవిష్య సోమవారం మచిలీపట్నంలో విడుదల చేశారు. ప్రపంచ శాంతి గురించి లేదా దేశభక్తి గురించి "మచిలీపట్నం సాహితీ మిత్రులు" సంస్థ కవితల పోటీ రాష్ట్రవ్యాప్త ఆన్లైన్ పోటీలను నిర్వహించింది. పోటీకి మొత్తం 64 మంది కవులు వచన కవితలు, పద్యాలు, గేయాలు, మినీ కవితలు పంపారు. ఈ పోటీలలో విజేతలుగా శ్రీమతి డి నాగజ్యోతి శేఖర్ "శిథిల స్వప్నాలు" (వచన కవిత) కాకినాడ... ప్రథమ బహుమతి. రూ.2500 డా. సూర్యదేవర రవికుమార్ "ప్రపంచ శాంతి" (పద్యాలు) గుంటూరుకు ద్వితీయ బహుమతి. రూ. 1500 ఎన్ లహరి (వచన కవిత) "శాంతి సౌరభం" హైదరాబాద్‌కు తృతీయ బహుమతిగా రూ. 1000 కోరాడ అప్పలరాజు (వచన కవిత) "అమరత్వం" అనకాపల్లికి ప్రత్యేక బహుమతి. 500 రూ.గండికోట సుధీర్ కుమార్ (వచన కవిత) "ఆనందాల విరి" నెల్లూరుకు ప్రత్యేక బహుమతి.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ఎన్‌విఎల్ నరసింహారాజు దాత ఎస్వీ అన్నప్రసాదంకు 10లక్షలు,ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను సోమవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి - 17న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిధిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపధ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం కృష్ణాష్టమి ఆస్థానం జరుగుతుంది. బంగారువాకిలిలోని ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాస మూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు కృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం జరిపిస్తారు,. ఆ తరువాత 17వతేదీ ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు.

ఆ తరువాత శ్రీదేవి భూదేవి సమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లను యువత ఉత్సాహంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 17వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## జోరువానలతో మాల్వాడిగుండం జలాశయం పరవశం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావంతో గత ఐదురోజులుగా తిరుమల,తిరుపతిలో కురుస్తున్న బలమైన వర్షాలకు తిరుమల కొండల్లోంచి జల పాతాల హోయలు ప్రవాహం మారాయి. శేషాచలంఅడవిలోని సప్తగిరులపైనుండి ఎన్నో రకాల ఔషధమూలికలతో కూడిన వాననీరు కొండపై నుండి అవ్వాచారికోన, మాల్వాడి గుండం,కపిలతీర్థం జలాశయం దుముకుతున్నాయి. సోమవారం ఉదయం నుండి జలపాతాలు ప్రవహిస్తున్నాయి. ఈ తెల్లటిపాలనీటిపొంగు భక్తులను పరవశుల్ని చేస్తున్నాయి. తిరుమల నుండి దిగే మొదటిఘాట్‌లో చివరమలుపు దాటాక మల్వాడిగుండం ప్రవాహం వస్తోంది. దీన్ని చూడటానికి భక్తులు ఆసక్తిచూపుతున్నారు. అంతేగాక కొందరు వాహనదారులు సెల్ఫీలుతీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అక్కడ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా భద్రత సిబ్బంది ఉన్నారు.

## వైసిపి రవీంద్రనాథ్‌రెడ్డి పై కేసు నమోదు

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం తిరుమలలో రాజకీయవ్యాఖ్యలు చేయ రాదని నిషేధం ఉన్నా, నిబంధనలు ఉల్లంఘించి రాజకీయవ్యాఖ్యలు చేసిన మాజీ సిఎం వైఎస్ జగన్ మేనమామ కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డిపై టిటిడి విజిలెన్స్ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆలయం ముందు ఆదివారం ఉదయం ఆయన కూటమి ప్రభుత్వంపై రాజకీయంగా విమర్శలు చేయడం దుమారం రేపింది. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుపై తిరుమల పోలీసులు న్యాయాధికారుల అభిప్రాయం మేరకు కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది.

## పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం

### - మామిడి రైతుకు ప్రత్యామ్నాయ వెసులుబాటు - రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. చిత్తూరు పర్యటన నిమిత్తం వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ సోమవారం చిత్తూరు చాయ్ పే చర్చ, తిరంగా ర్యాలీ, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సాగు, తాగు నీటితో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. అలాగే హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తి అయితే జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల ఆయుకట్టుకు సాగు నీరు అందుతుందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయలసీమలో నీటి సమస్యలను పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. 118 బచావత్ ట్రిబ్యూనల్, కృష్ణా బేసిన్ స్థిరీకరణ చేస్తే రాష్ట్రానికి అదనంగా 120 టిఎంసిల నీరు రావాల్సి వుంటుందన్నారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాల్సి వుంటుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువైన వాతావరణంను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయ్యిందని, దీనికి తోటు రాయలసీమ జిల్లాల్లో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవసరమైన నీటిని తీసుకురావడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఈ మామిడి సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి పల్ప్ ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో ఆంక్షలు నెలకొనడంతో దేశం నుండి మామిడి పల్ప్ విదేశాలకు తరలించడానికి వీలు లేకపోవడంతో మామిడి రైతులు ఈ సీజన్‌లో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారన్నారు. భవిష్యత్తులో మామిడి రైతులు నష్టపోకుండా భారతీయ జనతా పార్టీ పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తోందన్నారు. మామిడి రైతులు మామిడిని వారే ప్రాసెసింగ్ చేసుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తోందన్నారు. అలాగే మామిడి రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు వారికి పంట గిట్టుబాటు ధర అధికంగా వుండేలా తాము ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే దేశంలోనే చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరుగా నిలిచిందని, పాలకు సరైన రేటు కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసు కుంటుం దన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జిల్లా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

NIT No. 18/MAU61-USI0HB(OTH)/321/2025-CETT Dt : 11.08.2025

**E PROCUREMENT TENDER NOTICE**

**NAME OF WORK:** "Providing of Housekeeping, Sanitation, Pest Control Services, Technical Services and for supply of house keeping material for sanitation etc., for the building of AP High Court i.e., High Court Main Building, Annexe building, Six Temporary Court Halls Building, High Court Digitization Center building & External area at Nelapadu for a period of One year"- **Estimate Cost Rs.360.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **14.08.2025 to 29.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **29.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.08.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

NIT No.71/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS Dt. 08.08.2025

**NAME OF WORK:** APCRDA-"RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL for the period of 2 years". The bid can be downloaded on AP e-procurement portal from **12.08.2025 to 20.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **20.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **20.08.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

- ఐ.జాన్సన్

# 'సర్' కొత్త సవాళ్లు!

దేశంలో 'ఓట్ల చోరీ' జరుగుతోందన్న సరికొత్త ఆరోపణలతో 'కాంగ్రెస్' పార్టీ ఎన్నికల సంఘంతో ఓ చిన్న సైజు యుద్ధమే ప్రకటించింది. బీహార్ ప్రత్యేక ఓటర్ల రివిజన్ కార్యక్రమం మొదలెట్టక ముందు, తర్వాత జరుగుతున్న తతంగాన్ని విపక్షాలు ఏ విధంగానూ అంగీకరించలేకపోతున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ల దొంగతనం' విషయమై తీవ్ర ఆరోపణలకు కొనసాగింపుగా ఇప్పుడు 'ఓటు చోరీ' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఓటర్ల డిజిటల్ జాబితాలు బయటపెట్టాలని డిమాండ్ చేసిన నేపథ్యంలోనే ఈ వెబ్‌సైట్ రూపకల్పన జరిగింది. 'ఓటు చోరీ' వ్యవహారాన్ని బట్టబయలు చేయడం చాలా కీలకమంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా వీడియోను సమస్త ప్రజానీకానికి అందేలా విడుదల చేశారు. గత పదేళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని కోరుతూ ఆగస్టు 8న బెంగుళూరు ఫ్రీడమ్ హాల్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం బిజెపి కలిసి ఓటు అక్రమాలకు పాల్పడ్డాయని ఢంకా భజాయించి చెప్పారు. అంతకు ముందే కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురం అసెంబ్లీ సెగ్మెంట్ లెక్కలనా సరాగా చేసుకొని రాహుల్ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. తాజాగా కర్ణాటక ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీ ఆరోపణలకు సంబంధించి ఆధారాలను కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఢిల్లీలో పార్లమెంటు నుంచి ఇసి కార్యాలయానికి ర్యాలీ ప్రారంభించింది. రాజధాని నగరం విపక్షాల నినాదాలు, వాగ్వాదాలతో దద్దరిల్లింది. ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపిలూ ఇందులో పాల్గొన్నారు. బిజెపి ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందన్న విషయంలో నిజనిర్ధారణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తుల ద్వారా జాబితాలను పరిశీలించే కార్యక్రమాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాలు ఇదే కార్యాచరణలోకి మళ్లాయి. ఎన్నికల సంఘంతో భేటీకి అనుమతి ఉంది. కానీ ఎంపీలు ర్యాలీగా వెళ్లేందుకు పోలీసుల సమ్మతి లేదు. దాంతో రాహుల్ గాంధీతోసహా మల్లిఖార్జున ఖార్గే, ప్రియాంక గాంధీ ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు, విపక్ష భాగస్వామ్య పార్టీల ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. 'ఓటు చోరీ' అంశానికి కాంగ్రెస్ అనుకున్నంత ప్రచారానికి ఎన్నికల సంఘమే అవకాశమిస్తోంది. ఎన్నికలు దేశం గుండె చప్పుడని, అలాంటి పరిస్థితుల్లో ఒక్క ఓటు దొంగిలించబడినా అది ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని రాహుల్ స్పష్టంగానే విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి నష్టంవాటిల్లుతోంటే కూటమి ఎంపీలు ఊరుకోబోమని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందంటూ ప్రజల్ని చైతన్యపరిచే బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకున్నారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు తొక్కిపడుతున్నారు? నకిలీ ఓట్ల నమోదు సాకుతో అసలు సిసలైన ఓటర్ల ఓట్లను ఎందుకు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇవీ రాహుల్ ప్రశ్నలు. దశాబ్దం కిందట బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు మంది బలంతో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌లు ఆక్రమించడం వంటి ఆరోపణలు ఉండేవి. వాటిలో ఏ మాత్రం లోపం జరిగిందని భావించినా ఎన్నికల అధికా రులు రీపోలింగ్‌కు ఆదేశించి, ఎన్నికలు సజావుగా జరిపించామని అనిపిస్తుంటారు. ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం వచ్చిందో అప్పటి నుంచి ఎన్నికలపై ఎన్నో సందేహాలు ఉన్నాయి. వాటిని సందేహించడంలో ఎవరూ తక్కువ వారు కాదు. వారెవరికీ మినహాయింపులు లేవు. గెలిచిన వారు ప్రజాస్వామ్యం గెలిచిందని సంబరపడితే, ఓడిన వారు ఇవిఎంలలో లోపమని ఆరోపణలు చేయడం సర్వసాధారణమే. ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సందర్భంలో అన్ని పార్టీల వారూ ఇలాంటి మీమాంసలకు అర్థం తెలుసుకోవాలనుకుంటుంటారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం (ఎస్ఐ ఆర్) ప్రక్రియపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్‌ను సున్నితంగా మందలించింది. దాదాపు 65 లక్షల ఓటర్లు అక్కడ లేరని వారి కార్డులు తీసేయడాన్ని ఇప్పటికీ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. బెంగళూరులో నోరెత్తగానే ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజాయితీ ఉంటే తాను చేసే వాదనలను ధృవీకరించే అధికార ప్రకటనపై రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రూల్స్ 20(బి)ప్రకారం ప్రమాణ పత్రాలపై సంతకం చేయాలని రాహుల్‌కు సవాల్ విసరారు. ఇలాంటి ఆరోపణలపై ఈసి ఈ విధంగా స్పందించడం ఇదే మొదటిసారి కాకపోవచ్చు. కాని మహదేవ్‌పూర్‌లో నకిలీ ఓట్ల, నకిలీ చిరునామాలు, ఒకే చిరునామపై వందలకొద్దీ ఓటర్ల నమోదు వంటి అంశాలపై రాహుల్ గాంధీ పూర్తి ఆధారాలతో ఎన్నికల సంఘానికి వివరాలిచ్చినా సింపుల్‌గా కాదంటూ చాలా పెద్ద మొత్తంలో దొంగ ఓటర్లను తేల్చి చెప్పారు. వీటన్నిటినీ తగు ఆధారాలతో చూపెట్టినా ఎన్నికల సంఘం పెద్దగా పట్టించు కోవడం లేదు. ఇంతేగాక ఇసి విచిత్రమైన వాదనలు చేస్తోంది. గల్లంతైన ఓటర్ల జాబితా ప్రచురించాలనే నిబంధన ఏదీ లేదని ఎన్నికల సంఘం వాదిస్తోంది. తమ ఓట్ల తొలగింపు జరిగినా ఓటరుకు ఎలాంటి హక్కు లు ఉండవన్న రీతిలో ఎన్నికల సంఘం అడ్డగోలుగా వాదిస్తోంది. ఏది సహేతుకమో, ఏది అహేతుకమో తేల్చాల్సింది సుప్రీంకోర్టులోనే. ఆందోళనలు ఓ హెచ్చరిక మాత్రమే.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.



మహాత్మా గాంధీ

# జీవ ఇంధన విప్లవంతో దేశానికి కొత్త దిశ!

*జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం. జీవ ఇంధనా లను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు. ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు.*

డి. జె. మోహన రావు

ప్రపంచం ప్రస్తుతం రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. అవి వాతావరణ మార్పు, ఇంధన భద్రత. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల పెరిగే కర్బన ఉద్గారాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుండగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత ఆర్థిక వ్యవస్థలకు సవాలుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, భారతదేశం జీవ ఇంధనాల వినియోగాన్ని ఒక వ్యూహాత్మక పరిష్కారంగా చూస్తోంది. జీవ ఇంధనాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి బహుళ లక్ష్యాలను సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం దాదాపు 85 ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారాన్ని మోపడంతో పాటు, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గులకు భారత దేశాన్ని ప్రభావితం చేస్తుంది. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం సాధ్యమవుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ఇది భారతదేశ జాతీయ భద్రతకు కూడా చాలా కీలకం. ఎందుకంటేఇంధన సరఫరాలో విఘాతం కలిగినప్పుడు తలెత్తే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుంది. భారత ప్రభుత్వం జీవ ఇంధన రంగ అభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. 2018లో విడుదల చేసిన జాతీయ జీవ ఇంధన విధానం ఈ రంగంలో ఒక ముఖ్యమైన మలుపు. ఈ విధానం ప్రధాన లక్ష్యాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేసే కార్యక్రమాన్ని 2025 నాటికి 20కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో 2030గా ఉన్న ఈ లక్ష్యాన్ని జీవ ఇంధనాల ప్రాముఖ్యతను గుర్తించి,ప్రభుత్వం ముందుకు జరిపింది. 2014 నాటికి కేవలం 1.5 ఉన్న ఇథనాల్ మిశ్రమం ప్రస్తుతం 12కు పైగా చేరుకుంది. జీవ ఇంధనాల ఉత్పత్తికి ఆహారేతర పంటలు, పాడైపోయిన ఆహార ధాన్యాలు, మిగులు ధాన్యం, చెరకు పిప్పి, ఉపయోగించిన వంట నూనె వంటి వాటిని ఉపయోగించడానికి ఈ విధానం అనుమతినిచ్చింది. ఈ విధానం ఆహార భద్రతకు భంగం కలగకుండా చూస్తుంది. వ్యవసాయ వ్యర్థాలైన వరి గడ్డి, గోధుమ గడ్డి, చెరకు పిప్పి వంటి వాటి నుండి రెండో తరం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారీ పెట్టుబడులు, ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటువ్యవసాయ వ్యర్థాల కాల్చివేత వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని కూడా నివారిస్తుంది. ఉపయోగించిన వంట నూనె నుండి బయోడీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎస్ఎటిఎటి (సరసమైన రవాణా వైపు స్థిరమైన ప్రత్యామ్నాయం) పథకాన్ని ప్రవేశ



పెట్టింది. దీని ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు బయో డీజిల్‌ను సేకరించి రవాణా రంగంలో వినియోగిస్తున్నాయి. భారతదేశం జీవ ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పురోగతి అనేక సానుకూల ఫలితాలను ఇస్తోంది. పర్యావరణ ప్రయోజనాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేయడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు తగ్గుతాయి. ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇంకా రైతులకు కొత్త మార్కెట్లు సృష్టించాయి. ఎలా అంటే ఇథనాల్ ఉత్పత్తి కోసం మిగులు చెరకు, మొక్కజొన్న, పాడైపోయిన ధాన్యాలను ఉపయోగించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఇది వ్యవసాయ రంగానికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. అంతేకాక విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇథనాల్ మిశ్రమం ద్వారా సుమారు రూ. 22,600 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. ఇథనాల్ మిశ్రమం పెరిగే కొద్దీ ఈ ఆదా మరింత పెరుగుతుంది. వ్యర్థాల నుంచి సంపద సృష్టి కూడా సాధ్యం అవుతుంది. వ్యవసాయ వ్యర్థాలు, పురపాలక వ్యర్థాలు, పశువుల పేడ నుండి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమస్యకు ఒక సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. జీవ ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లు ఉన్నాయి. వాటిని అధిగమించడం భవిష్యత్తు వృద్ధికి కీలకం. ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాల సరఫరాను స్థిరంగా కొనసాగించడం ఒక సవాలు. ఆహార పంటలకు, ఇంధన పంటలకు మధ్య సమతుల్యతను పాటించడం అవసరం. దీనికి పరిష్కారంగా రెండవ, మూడవ తరం జీవ ఇంధనాల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టాలి. ఈ జీవ ఇంధనాల ఉత్పత్తికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అభివృద్ధికి భారీ పెట్టుబడులు అవసరం. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగం నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. జీవ ఇంధన పంటలైన చెరకు, మొక్కజొన్న సాగుకు అధిక నీటి వనరులు అవసరం. దేశంలో ఇప్పటికే ఉన్న నీటికొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలపై దృష్టి సారించాలి. జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనాలను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు.ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు. ●

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి తలవంపులు

జి. అజయ్ కుమార్

పదవులు కోసం సిద్ధాంతాలను తాకట్టు పెట్టి ప్రజల విశ్వాసాన్ని వంచించే రాజకీయ సంస్కృతి, ప్రజాస్వామ్యంలో కేవలం ఎన్నికల్లో గెలుపు మాత్రమే కాదు గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కూడా చాలా ముఖ్యం. ప్రజాస్వామ్యం అనేది ప్రజల నమ్మకం మీద నిలిచే వ్యవస్థ. ఒక అభ్యర్థి ఏ పార్టీకి చెందినవాడో చూసి, అతని సిద్ధాంతాలను విశ్వసించి ఓటు వేస్తారు. కానీ ఎన్నికల తర్వాత ఆ ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్కసారిగా మరో పార్టీకి మారిపోతే ఆ ఓటరు విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇటీవల తెలంగాణలో ఈ ఫిరాయింపుల పర్వం పతకాస్థాయికి చేరింది. పార్టీ పిరాయింపులు కొత్తవి ఏమి కావు, త్రేతాయుగంలో విభీషణుడు రావణుని విడిచి శ్రీరాముని వద్దకు చేరాడు. ద్వాపరయుగంలో కర్ణుడిని శ్రీకృష్ణుడు పక్షం మార్చమని కోరినా, కర్ణుడు స్నేహబంధం కోసం తిరస్కరించాడు. అలా పురాతన కాలం నుంచే ఈ ఫిరాయింపుల పర్వం కొనసాగుతుంది. ఆధునిక కాలంలో 1967లో హర్యానాలో గయాలాల్ అనే రాజకీయ నాయకుడు ఒకే ఏడాదిలో మూడు సార్లు పార్టీ మార్చడంతో "ఆయా రామ్, గయా రామ్" అనే పదం పుట్టింది. ఇలాంటివి అడ్డుకోవడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చింది. ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని విడిచిపెట్టి మరో పార్టీలో చేరితే అనర్హత వేటు తప్పదు. కానీ 2/3 వంతు గుంపుగా మారితే చట్టరీత్యా సరైనదే అనే విషయాన్ని ఈ చట్టం చెబుతుంది. ఇదే కొన్ని రాజకీయ పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారింది. ఈ నిబంధన వలన గుంపుగా ఫిరాయింపులు పెరిగిపోయాయి. ప్రభుత్వాలు అస్థిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు కూడా కొన్ని సార్లు ఏర్పడ్డాయి. అసోసియేషన్



ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం 2016 నుంచి 2021 సంవత్సరాల మధ్య కాలంలోసుమారు 443 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వీరిలో అధిక శాతం అధికార పార్టీలలో చేరారు. కర్ణాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఈగణాంకాలు ప్రజాస్వామ్యాన్ని, ఓటరును అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా వుంది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ మారారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఫిరాయింపులను నిలువరించలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. అలాగే స్పీకర్‌ను 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల విశ్వాసం దెబ్బతింటుంది. ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వక్రీకరించబడుతుంది. ప్రజాస్వామ్యం వ్యక్తిగత ప్రయోజనాలకు బానిసఅవుతుంది. అభివృద్ధి మరుగున పడుతుంది. చట్టాన్ని కఠినతరం చేయాలి. పార్టీ మారిన వారిని వెంటనే అనర్హులను చేయాలి. అలాగే తప్పనిసరిగా ఉపఎన్నికలు నిర్వహించి ఫిరాయించిన నేత మళ్లీ ప్రజల తీర్పు పొందేలాచేయాలి. ఓటర్లు ఇలాంటి నేతలకు బలమైన గుణపాఠం చెప్పాలి.వ్యక్తుల కన్నా సిద్ధాంతాలకు విలువ ఇవ్వాలి. అలా అయితే ప్రజాస్వామ్యం బలపడుతుంది మంచి పరిపాలన అందించబడుతుంది. ప్రజాస్వామ్యానికి నిజమైన బలం ఓటు పవిత్రలో ఉంది. ఫిరాయింపులు ఈపవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఓటరును అపహాస్యం చేస్తున్నాయి. అలాంటి వాటిని చట్టపరమైన చర్యలతో పాటు విచక్షణతో కూడిన ఓటరు తీర్పు మాత్రమే ఆపగలదు. స్వార్థంకోసం పార్టీలు మారే రాజకీయ నాయకులను భవిష్యత్‌లో ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటిస్తేనే ఇలాంటి వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. నమ్మకంతో ఓటు వేసిన ప్రజలను వంచించడం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం. ●

# బ్లూ ఎకానమీతో దేశ సుస్థిరాభివృద్ధి!


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

రెండువేల ముప్పై నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ) దోహదపడాలని భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో గుంటర్ పౌలీ రచించిన ది బ్లూ ఎకానమీ 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్ అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీర ప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్'గా పిలుస్తారు. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్నినీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి బ్లూ ఎకానమీ దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను సన్‌రైజ్ సెక్టార్‌గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు. చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద



కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏటా సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షలాది మంది మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బతింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం. భారత ప్రభుత్వం నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్ పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి నీలి కాంతి మిషన్‌ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని నీలి విప్లవం పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏటా గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏటా 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది. సముద్రవనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి.భారత దేశానికి 80శాతం చమురు సముద్రఉపరితల రవాణాద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. లైఫ్ బిలో వాటర్ అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్రతీరాల్లో పవన శక్తిఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి.భారతంలో సముద్ర జలవనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు.పేదరిక నిర్మూలనలో సముద్రవనరులుప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. డీప్ సీమిషన్‌ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. సాగర్మలా ప్రాజెక్ట్ 2015 వేదికగా పోర్టుల టెక్నా లజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి ఓ స్మార్ట్‌అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను ఇంటిగ్రే టెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ స్థాపించడం జరిగింది. బ్లూగ్రోత్ ఇనిషియేట్వ్‌లో భాగంగానేషనల్ ఫిషరీస్ పాలసీ తేవడం తెలుసు. 2025నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం,ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్రజలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. ●

## ప్రజావాక్కు



### నియమావళి అతిక్రమిస్తే శిక్షే

భారత ప్రధానమంత్రి మన జాతీయ జెండాకు ప్రాధాన్యత కల్పించటానికి 'హర్‌ఘర్ తిరంగా' నినాదంతో పౌరులను చైతన్య పరచటానికి 2022వ సంవత్సరంలో జాతీయ పతాక నియమావళి నిబంధనలను సరళీకృతం చేసి పౌరులందరూ ఎల్లవేళలా తమ తమ ఇళ్లపై జెండా ఎగరేసుకోవటానికి అవకాశం కల్పించారు. అనేకమంది పతాక నియమావళిని అతిక్రమిస్తున్నారు. నేడు చాలా మందిఇళ్లపై పీలికలు అయిపోయిన,వెలిసిపోయిన, మాసిపోయిన, మట్టికొట్టుకుపోయిన జెండాలు దర్శనం ఇస్తున్నాయి.పౌరులు జాతీయ పతాకానికి ఇవ్వవలసిన గౌరవంఇవ్వక బాధ్యతమరచి ప్రవర్తిస్తున్నారు.జాతీయ పతాక నియమావళి అతిక్రమిస్తే అపరాధ రుసుముతోపాటు మూడేళ్ల కారగార శిక్ష విధించే అవకాశం ఉంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### తారు రోడ్లు వేయాలి

**భారత** ప్రభుత్వం ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిలో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో , గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచినీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్ కోసం సిమెంట్ రోడ్లు తొవ్వుతున్నారు. పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కొత్తగా తారు రోడ్ వేయాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

### ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం..

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారత్‌లోపలు రాష్ట్రాలు భారీ వరదలకు గురవుతున్నాయి. ఇటీవలి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోసంభవించిన ఘోరమైన వరదలు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించాయి. వరదల తీవ్రత, తరచుగా సంభవించే విపత్తులు పెరుగుతున్న నేపథ్యంలో, దేశానికి సమగ్రం, కఠినం,శాస్త్రీయ వరద నిర్వహణ వ్యవస్థ అత్యవసరమైంది. ఇప్పుడు పట్టణప్రాంతాలలో అనియంత్రిత నిర్మాణాలు,నదుల సహజప్రవాహానికి అవరోధాలు, వంటి కారణాలతో వరదలు మరింత విధ్వంసకరంగా మారుతున్నాయి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రాహుల్ గాంధీ ఆరోపణలు ఆలోచించాల్సిందే?

**లోక్‌సభలో** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం నాటి మీడియా సమావేశంలో, దేశంలో భారీగా ఓటింగ్ మోసం జరుగుతోందని, ఎన్నికలను తప్పుదారి పట్టించడానికి ఎన్నికల సంఘం (ఈసీ)బీజేపీతో చేతులు కలిపిందని సంచలన ఆరోపణలు చేశారు. 'డెమొక్రసీ డిస్ట్రాయ్డ్' అనే శీర్షికతో రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో బూత్ స్థాయిలో ఎన్నికల ఫ్రాడ్ ఎలా జరిగిందో వివరించారు. రాహుల్ వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే కర్ణాటకరాష్ట్రం బెంగుళూరులోని 'మహదేవ్ పుర' నియోజకవర్గంలో జరిగిన వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓటర్ల జాబితాలో 40,900 బూటకపు చిరునామాలు ఉన్నాయని రాహుల్ రుజువులతో సహా నిరూపించారు. నెలలు తరబడి డేటా అనలైజ్ చేసిన తర్వాతే తాము ఈ ఆధారాలు చూపిస్తున్నామన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### అసెస్మెంట్ బుక్స్ వల్ల ఇబ్బందులున్నాయి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తమ పరీక్షలను అసెస్మెంట్‌బుక్స్‌లో నిర్వహించాలని నిర్ణయించి పుస్తకాలను సిద్ధం చేసి పాఠశాలలకు చేర్చింది. సంవత్సరం పాటు జరిగే పరీక్షలు అన్నీ ఆ పుస్తకాల్లోనే రాయవలసి ఉంటుంది. అయితే అస్సెస్మెంట్ బుక్స్‌లోరాస్తే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహించే ఫార్మేటివ్ అసెస్మెంట్ 1, తదుపరి పరీక్షలకు సంబంధించి నూతనంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్‌లోరాయాల్సి ఉంటుంది. ఒకే బుక్‌లో ఎఫ్.ఏ 1, ఎఫ్.ఏ 2 పరీక్షల ప్రశ్నలకు సంబంధించిన జవాబులుంటాయి. ఇవే ప్రశ్నలు తిరిగి ఎస్.ఏ 1 కి వస్తాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్రపంచీకరణలో పలుచబడుతున్న ట్రంప్

**అమెరికా** అధ్యక్షుడు ఒక చపల చిత్తుడు క్షణానికి ఒక మాట మాట్లాడతాడు. విచిత్ర ప్రవర్తన,ఎప్పుడ ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు.ఆయన ఆకారం, చేష్టలు చూస్తుంటే వానరమే నయమనిపిస్తుంటుంది. పటిష్టమైన భారత ఆర్థిక వ్యవస్థను చూసి,అరగంటలోపే ఆపరేషన్‌సిందూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రమూకలను మట్టి కరిపించిన భారత రక్షణశక్తినిచూసి, సర్పం' లా తయారౌతాడు ట్రంపు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం



## మూజువాణి ఓటుతో చర్చలేకుండానే బిల్లు ఓకే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదంతెలిపింది. బైజయంత్ పాండా నేతృత్వంలోని 31 మంది సభ్యులతో కూడిన సెలక్షన్‌కమిటీచేసిన సిఫారసులమేరకు నవీకరించిన బిల్లును ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లుప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటిచర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదం పొందింది. బీహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో దీనిపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు పాస్ అయిన తర్వాత సభ మంగళ వారానికి వాయిదావేసారు. ఆరుదశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఈఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ఆదాయపుపన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలక్ట్‌కమిటీకి పంపించింది. కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకున్న అనంతరం ఆదాయపు పన్ను (నం.2) బిల్లు 2025ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గత శుక్రవారమే పాతబిల్లును ఉపసంహరించారు. సెలక్ట్ కమిటీ సిఫారసులన్నింటినీసుమారుగా ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 1961లో రూపొందించిన ఐటిచట్టానికి 66 బడ్జెట్‌లలో ఎన్నో సవరణలుజరిగాయి. దీనితో సంక్లిష్టంగా తయారయింది. ఈచట్టాన్ని సమీక్షించి సరళీకృతం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లోప్రభుత్వం తెలిపింది. ఆమేరకు కొత్త బిల్లును రూపొందించారు. లోక్‌సభ ఆమోదం తర్వాత ఆబిల్లు రాజ్యసభకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్తచట్టంగా మారుతుంది. 2026 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వస్తుంది. పాత ఆదాయపు పన్ను చట్టంలో గత ఏడాది అసెస్‌మెంట్ ఇయర్ అనేపదాలు వాడుకలో ఉన్నాయి. కొత్తబిల్లులో వీటిస్థానంలోపన్ను సంవత్సరం అనేపదంవినియోగంలోకి వస్తుంది. 2025 ఆదాయపు పన్ను బిల్లు కొత్తపన్నులేమీ విధించదు. ప్రస్తుతంఉన్న పన్నుశ్లాబులు రేట్లను మార్చదు. అలాగే ఐటీఆర్ ఫైలింగ్ గవువు తేదీలు ఆదాయపు పన్ను శ్లాబులు మూలధన లాభాల్లో ఎటువంటి మార్పులు ఉండవు. వేతనాలనుంచి డిడక్షన్ల పరంగాచూస్తే ప్రామాణిక తగ్గింపు, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు వేరువేరుసెక్షన్ల నిబంధనలకింద ఉన్నాయి. వీటిని ఒకేదగ్గరకు తీసుకొచ్చి పట్టిక రూపంలో కనిపించేటట్లుచేసారు.



# కర్ణాటకలో లక్ష నకిలీ ఓట్లున్నా ఇసి మౌనమేనా?

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయన్నారు. ఈనిజం దేశముందున్నా ఎన్నికల సంఘంమాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు 'పార్లమెంటు ఇసి' ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపిలను అదుపులోకి అక్కడి నుంచిబస్సులో తరలించారు. ఇది రాజకీయ పోరాటం కాదు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. 'ఒక మనిషి, ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.



## తుర్కియేలో భూకంపం: రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రత

### యువతి మృతి, 29 మందికి గాయాలు

**అంకారా, ఆగస్టు 11:** తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. సిందిర్గి పట్టణంలో భూకంప కేంద్రం ఉందని, ఆ పట్టణంలో 16 భవనాలు నేలమట్టమయ్యానని పేర్కొన్నారు. భవన శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందగా, మరో 29 మందికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ బృందాలు కృషి చేస్తున్నాయి. మరోవైపు, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆకాంక్షించారు. భూకంప ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం తుర్కియోలో మారణహోమాన్ని సృష్టించింది. భూకంప ధాటికి 53వేలకుపైగా ప్రజలు మృతిచెందగా, వందల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రమాద తీవ్రత గురించి టర్కిష్ మంత్రి అలీ యెర్లికాయ విలేకర్లతో మాట్లాడారు. ఇస్తాంబుల్, పర్యటక కేంద్రమైన ఇజ్మీర్‌తో సహా దేశంలో పశ్చిమాన ఉన్న అనేక నగరాల్లో భూకంపం సంభవించిదని పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి వెంటనే విపత్తు దళాలు చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించాయని చెప్పారు. భూకంప ధాటికి 16 భవనాలు కూలిపోయాయన్నారు. మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో అందులో ఉన్న ఆరుగురు నివాసితులు ఉన్నారని, వారిని రెస్క్యూటీం క్షేమంగా బయటకు తీశారని ఆయన తెలిపారు. అయితే ఓ 80 యేళ్ల వృద్ధుడు శిథిలాల నుంచి వెలికి తీసిన కొద్ది సేపటికే మరణించారని చెప్పారు.

# రాహుల్‌కు నోటీసులివ్వడానికి వాళ్లెవరు?

## ఇసిపై కర్ణాటక డిప్యూటి సిఎం ఫైర్



**బెంగళూరు, ఆగస్టు 11:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తామని డికె శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఇసికి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఇసి నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వి. అన్బుకుమార్ రాహుల్‌కు నోటీసులు జారీ చేశారు. ఈనెల7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు. అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సిఇఒ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఇసిఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.



## ప్రధాని ఎస్పీజీలో మహిళా అధికారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోడీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోడీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా. ఎస్పిజిలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. మణిపూర్ సేనాపతి జిల్లాలోని కైబీగ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లక్ష చేరిన ఆమె ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్పిజిలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హైసెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతా దళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పిజి బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగాను భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నంచేశారు. 1985లో ఎస్పిజి ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలుకురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తిక ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

# డాలరుతో బలపడిన రూపాయి

## 87.53వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగింపు



**ముంబయి, ఆగస్టు 11:** అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్న ప్పటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికారష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఈనెల 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపుదశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపో యింది. మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది.

భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు న్నందుకు గాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం అన్యాయం, నిర్హేతుకం" అని విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడను న్నాయి. ఈ నెల 12న దేశీయ సిపిఐ, 14న డబ్ల్యూపిఐ గణాంకాలు విడుదల కాను న్నాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (డిఐఐ) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతు నిస్తున్నారు.

## ఢిల్లీ వాషింగ్టన్ విమాన సర్వీసులు నిలిపివేత

### ఎయిరిండియా తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** టాటా గ్రూప్ యాజమాన్యం లోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి నేరుగా నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్వహణాపరమైన కారణాలతోనే ఈ చర్యలు చేపడుతున్నట్లు సంస్థ ఒకప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 7878 విమానాలకు రెట్రోఫిటింగ్ పనులను గతనెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల ఏర్పడే విమానాల కొరత, అలాగే పాకిస్థాన్ గగనతలం ఇంకా మూసివేసి ఉండటంతోసుదూర ప్రయాణాలకు ఎక్కువ సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వివరించింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయా ణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తామని ఎయిర్ ఇండియా హామీఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని పేర్కొంది. అయితే, ఈ డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్‌స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది.

## భార్య మృతదేహం బైక్‌కు కట్టి తీసుకు వెళ్లిన భర్త

### సాయం కోసం ఆర్తనాదాలు..

**నాగ్‌పూర్, ఆగస్టు 11:** నాగ్‌పూర్‌లో మానవత్వాన్ని ప్రశ్నించే అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో కళ్లెదుటే భార్య ప్రాణాలు కోల్పోగా, సహాయం కోసం భర్త చేసిన ఆర్తనాదాలు అరణ్యరోదనలయ్యాయి. గంటల తరబడి వేచి చూసినా ఎవరూ కనీసం స్పందించకపోవడంతో, చివరకు భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు బయలుదేరాడు. ఈ హృదయ విదారక దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాకు చెందిన అమిత్ యాదవ్ (35), గ్యార్సి దంపతులు ఉపాధి కోసం నాగ్‌పూర్‌లోని లోనారా ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈనెల 9న రాఖీ పండుగ సందర్భంగా వీరు బైక్‌పై నాగ్‌పూర్ నుంచి మధ్యప్రదేశ్‌లోని తమ స్వగ్రామం కరన్‌పూర్‌కు బయలుదేరారు. నాగ్‌పూర్ జబల్‌పూర్ జాతీయ రహదారిపై మోర్ఫాటా సమీపంలోకి రాగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్యార్సి కిందపడిపోగా, ట్రక్కు ఆమెపై నుంచి దూసుకెళ్లింది. డ్రైవర్ ట్రక్కును ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో గ్యార్సి అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మరణంతో కుప్పకూలిపోయిన అమిత్ యాదవ్, సహాయం కోసం అటుగా వెళ్తున్న వాహనదారులను వేడుకున్నాడు. కానీ, ఎవరూ ఆగలేదు. ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితిలో, భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు తీసుకెళ్లేందుకు సిద్ధపడ్డాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత, పోలీసులకు ఈ విషయం తెలిసింది. వెంటనే వారు వెళ్లి అమిత్ యాదవ్‌ను ఆపారు. అనంతరం మృతదేహాన్ని నాగ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటన మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతపై తీవ్ర చర్చకు దారితీసింది.

# లోయలో పడిపోయిన పికప్ ట్రక్

## ఏడుగురు మహిళలు దుర్మరణం, పలువురికి గాయాలు

**పూణె,ఆగస్టు 11:** మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి.

ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రిచించ్‌వాడ్ డిసిపి శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు. పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## 1971 యుద్ధ వీరుడు పారుల్కర్ కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1971లో జరిగిన యుద్ధంలో పాక్‌కు బందీగా చిక్కి ఆ దేశంలో చాలాకాలం పాటు కారాగారవాసంలో వుండి తప్పించుకుని ఇండియాకు వచ్చిన యుద్ధ వీరుడు డికె ఫారుల్కర్ (82) ఆదివారంనాడు పూణేలో గుండె పోటుతో కన్ను మూశారు. డికె పారుల్కర్ పూర్తి పేరు దిలీప్ కమలాకర్ పారుల్కర్. అప్పట్లో భారత వాయుసేనలో గ్రూప్ కెప్టెన్‌గా పనిచేసిన పారుల్కర్ వింగ్ కమాండర్‌గా వున్న సమయంలో 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించింది. ఈ సందర్భంగా పాక్ భూభాగంలో ఫైటర్ జెట్ విమానంతో బాంబులు వేసిన ఆయన విమానం కూలిపోగా పాక్ సైనికులకు బందీగా చిక్కారు. ఆ తరువాత ఆయన చాలా కాలం పాటు పాక్ జైల్లో వున్నారు. అయితే తనతో పాటు పాక్ చెరలో వున్న ఇద్దరు భారత సైనికులతో కలిసి జైలు నుంచి పారుల్కర్ సాహోసపేతంగా తప్పించుకున్నారు. పారుల్కర్‌తో పాటు మరో ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న విషయం రెండు రోజుల తరువాత కానీ పాక్‌కు తెలియలేదంటే ఆయన ఎంత పక్కాగా పథకం రచించారో ఊహించుకోవచ్చు.

## భారత్‌కు పాక్ సైన్యాధిపతి అణు బెదరింపులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ సైన్యాధిపతి అసీం మునీర్ అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది.

## ఇసిని రిగ్గింగ్ యంత్రంగా మార్చిన బిజెపి: స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 11:** బిజెపి ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన ఆరోపణలకు తమిళనాడు సిఎం, డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ మద్దతు తెలిపారు. ఎన్నికల సంఘాన్ని బిజెపి 'పోలింగ్ రిగ్గింగ్ యంత్రం'గా మార్చిందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ డిఎంకె కలిసి నిలబడుతుందన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఉండలేం అని వ్యాఖ్యానించారు. ప్రతి రాష్ట్రానికి పూర్తి మెషిన్ రీడబుల్ ఓటరు జాబితా విడుదల చేయాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని కోరారు. మరోవైపు, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను ఇసి విడుదల చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలిన విషయాన్ని గుర్తు చేశారు.

## కాల్పుల్లో కొలంబియా సెనెటర్ మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొలంబియా సెనెటర్, అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ప్రాణాలు కోల్పోయారు. జూన్‌లో మిగ్యుల్ బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఓ ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా ఓ దుండగుడు ఆయన వెనుక నుంచి తలపై పలుమార్లు కాల్పులు జరిపాడు. వెంటనే అప్రమత్తమై అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. బొగోటా మేయర్ కార్లోస్ గాలన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అనంతరం 15 ఏళ్ల నిందితుడు సహా ఈ కేసులో అయిదుగురు అనుమానితులను కొలంబియా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనను మిగ్యుల్ పార్టీ కన్జర్వేటివ్ డెమొక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ హత్యాయత్నంలో రాజకీయ కోణం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేసింది. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతను సోమవారం కన్నుమూశారు. కాగా వచ్చే యేడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమొక్రటిక్ పార్టీ నుంచి మిగ్యుల్ పోటీకి దిగారు.

## దసరాలో ప్రసాదాల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఆలయ ఇఒ

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా నిర్మితమవుతున్న కట్టడములను పాక్షికంగా ఆగష్టు నెలఖారులోగా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కాంట్రాక్టర్‌ను ఒప్పించి సిబ్బందిని పెంచి త్వరితంగా భక్తులకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఎండోమెంట్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు తదితరులకు ఆదేశాలు అందచేశారు. దుర్గమ్మవారి సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడ గాంధీనగర్‌కు చెందిన వక్కలగడ్డ విఠల్‌రావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,11,116/-లు విరాళంగా ఆలయ అధికారులకు అందించారు. దాతలకు దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మద్యం కేసు.. కెసిరెడ్డి,శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విచారణ

విజయవాడ ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ మద్యం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విజయవాడ ఏసిబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటీషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేయగా...న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సజ్జల శ్రీధర్ రెడ్డి ఎ-6గా ఉన్నారు. మరోవైపు మద్యం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పైనా విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 13కి వాయిదా వేసింది. ఈ కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ-1గా ఉన్నారు. నిందితులిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## 13న మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం

విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్త ప్రతినిది దివంగత మాజీ మంత్రి,గాంధేయవాది మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి ఎుురస్కారాల ప్రధానోత్సవం-2025ను ఈ నెల 13న హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం,మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరవుతారన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవీ రమణాచారి తదితరులు పాల్గొంటారన్నారు. అమెరికా అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యన్నారాయణ ,సోలాపూర్ తెలుగు భాష అభివృద్ధి మండలి అధ్యక్షుడు కమటం మల్లిఖార్జున్‌లకు పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు బుద్ధప్రసాద్ వెల్లడించారు.


## గ్రామాల్లో హెచ్ఐవి, మాదక ద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు

### - ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి: అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల12ను ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన అలాగే స్కూల్లో కాలేజీ లలో హెచ్ఐవి.మాదకద్రవ్యాల అలవాటు విరమణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ నీలకంఠారెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. సోషల్ మీడియా మాధ్యమాలు ,కరపత్రాల విడుదలఈ మాడ్యూల్ ను విడుదల చేయడంద్వారామరియు క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్ఐవి సోకే ప్రమాద స్థాయి నీ గుర్తించే ప్రశ్న పత్రం యువతకు అందుబాటులో ఉండేలా తద్వారా వారు యొక్క స్థితి వారికి మాత్రమే తెలిసేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.


ప్రతి వారం హెచ్ఐవికి సంబంధించిన ఒక కొత్త థీమ్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుంది దీనికి కారణం మన దేశంలో జరిగిన సర్వేలో ఎయిడ్స్ యొక్క అవగాహన సుమారు యువతులలో 24శాతం యువకులలో 35 శాతం మంది మాత్రమే హెచ్ఐవిగురించిన అవగాహన కలిగి ఉన్నారు. కనుక దీని పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పజలలో అవగాహన పెంచి హెచ్ఐవి ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పిస్తూ హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ఆరోగ్యంగా జీవించేలా అన్నిగవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా ఎఆర్‌టి మందును అందుబాటులోకి ఉంచడం జరుగుతుంది. హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ చట్టం2017 యాక్ట్ గురించి ప్రజలలో తెలియజేయడం.

## కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్ సిఎం చంద్రబాబు నాయుడు




విజయవాడ, ఆగస్టు11,ప్రభాతవార్తప్రతనిధి: ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులుపోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..”రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తరదక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు : మాజీ సిఎం వైఎస్ జగన్



విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ “ఎక్స్” వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. “ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు“ అని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. “ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు.

# రైతులకు గిట్టుబాటు ధరకోసం విప్లవాత్మక సంస్కరణలు

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

రాజంపేట, ఆగస్టు11 ప్రభాతవా ర్త రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.ఎక్కడ రైతు ఇబ్బంది పడుతున్నా తక్షణం స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్ర చరిత్రలోనే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటలలోగా 12,000 కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని రాష్ట్ర పౌరసరఫలాలు శాఖ మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పగడాల వరలక్ష్మి ప్రమాణస్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు రైతుల సంక్షేమం భయంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైల్వే కోడూరు ప్రాంతంలో ఉద్యాన పంటలు అధికంగా పండిస్తున్న రైతుల కోసం ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో 113 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు వంతున అందజేశారని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 24 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పవన్ కళ్యాణ్ వద్ద నుండి లక్ష రూపాయల పరిహారం తీసుకునేందుకు వెళ్లకూడదని రైతు కుటుంబాలను బెదిరించిన దుర్మార్గ మైన మనస్తత్వం గత వైసిపి ప్రభుత్వానిదిని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోనీ రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.గత ఖరీఫ్ రవి సీజన్లో కూటమి ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలతో ఖరీఫ్,రబీ లో 63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోగా వారి ఖాతాలకు నగదు జమ చేయడం ద్వారా చరిత్ర సృష్టించామన్నారు. ఇటీవల మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు,

## సంక్షేమపథకాలు కష్టమైనా ఇష్టంతోనే ఇస్తున్నాం : ఆర్థికమంత్రి పయ్యావుల

గన్నవరం(కృష్ణా), జులై 11, ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా సంక్షేమపథకాల అమలు కష్టమైనా ఇష్టంతోనే అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. హైదరాబాద్ స్టార్ వైద్యశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో గ్రామస్తుల కోసం నూతనంగా నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పయ్యావుల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రూ.10లక్షల కోట్ల అప్పులు, రూ.1.25లక్షలకోట్ల పెండింగ్ బిల్లులను గత వైసిపి ప్రభుత్వం తమకు వారసత్వంగా అప్పగించిందన్నారు.

## ఒంటిమిట్ట, పులివెందుల మావే ..

### ఓటమి గ్రహించే వైసీపీ ప్రేలాపనలు ; టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 11, ప్రభాత వార్త ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీ స్థానాలు కూటమి ప్రభుత్వం ఖాతాలో జమ కానున్నాయని తెలిసే వైసీపీ ఓటమి భయంతో ప్రేలాపనలు చేస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తిస్థాయి సన్నద్ధంగా ఉన్నారని, ఇందులో ఎటువంటి అనుమానము ఎవరికి అవసరం లేదని, వైసీపీ అరాచకాలకు తెరదించుతూ ఈ ఎన్నికల్లో ఓటర్లు తీర్పునివ్వనున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుంటే తమ అరాచకాలు, ఎత్తులు సాగడం లేదని వైసిపి తీవ్రంగా మధన పడిపోతుందని, ఏదోరకంగా అడ్డంకులు కలిగించేందుకు పసలేని ఆరోపణలు చేస్తోందని అన్నారు. అందుకే ఎంపీ అవినాష్ రెడ్డి సేవ్ డెమోక్రసీ అంటూ గగ్గోలు పెడుతూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరి కుయుక్తులన్నీ ప్రజలు పసిగట్టారని, వీరి అరాచకాలకు భరతం పట్టే రీతిన తీర్పును ఇవ్వనున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చే దిశగా తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని ఇనస్తున్నాయని, ఒంటిమిట్ట సీతా రామ చంద్రుల ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో ఉన్నాయని అన్నారు.ఒంటిమిట్ట ,పులివెందుల రెండు జెడ్పిటిసి స్థానాలు కూటమి ఖాతాలో చేరబోతున్నారని అన్నారు. ఈ రెండు ప్రాదేశిక నియోజక వర్గాల ఓటర్లు తమ విస్పష్ట తీర్పును ఎటువంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇదే మా శుభాభినందనలని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నానని అన్నారు.






సమావేశంలో కలెక్టర్, ఎంఎల్ఏ,ఆర్‌డిఓ

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజావేదిక: 1500 అర్జీలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరే కదలి వచ్చారు. సోమవాం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమస్యల ప్రాధాన్యతను వివరించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కరించాలని తన రెవెన్యూ సిబ్బందికి సూచించారు.వేదికలో వచ్చే ప్రతి అర్జీకి నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించటం ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్‌కు గల శ్రద్దకు నిదర్శనమని వచ్చిన ప్రతి అర్జీకి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆదేశించిందని ఇందుకు అనుగుణంగా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తికి వచ్చి సమావేశం నిర్వహించటం తమ అదృష్టమన్నారు. వచ్చిన అర్జీలన్నీ భూ సమస్యలే. భూములు తమ పేరును మార్చేసిన అర్జీలే ఎక్కువగా వచ్చాయి. మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. తాను గెలిచినప్పటి నుంచి ప్రతి రోజూ వందలాది మంది తమ భూములకు వేరేవారి పట్టాలు ఇచ్చారంటూ అభ్యర్థి స్తున్నారన్నారు.ఈ సమస్యలుకూడా పరిష్కరించలేరా? అంటూ జనం నిలదీస్తున్నారని ఈ నెల 5నజరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కలెక్టర్‌ను అభ్యర్థించిన వెంటనే వారం రోజుల్లో శ్రీకాళహస్తిలోనే ప్రజా వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పి రావటం అభినందనీయం అన్నారు.ప్రతి 90 రోజుల కొక మారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలాంటి ప్రజా వేదికలను ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ అభ్యర్థనను కలెక్టర్ వెంకటేశ్వరన్ ఆమోదించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక . . .

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కారవేదికలను ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమవటం అప్పటి కప్పుడు పరిష్కారం చూపుతూ కాని వాటికి నిర్దేశించిన గడువులోపల పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకోవటం జవాబుదారి తనానికి నిదర్శం అన్నారు. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రతి అర్జిని ఆన్‌లైన్లో నమోదు చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయటం జరిగిందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయటం రశీదులు అందించటం గమనించదగ్గ విషయం అన్నారు.

## డిజిటల్ పంటల సర్వే, ఇ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

### - వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు


విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి రాష్ట్రంలో అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట, వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం (దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు.డిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు ఈ పంటడేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు .బహువార్షిక ఉద్యాన పంటలను తప్పనిసరిగా ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని , ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు .గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు .ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు సమావేశంలో తెలిపారు .చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.ఢిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165843 రైతులతో 441627 ఎకరాల విస్తీర్ణంలో ..ఈ పంట.. నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్ లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు .ఏపీ ఎయిమ్స్ అందిస్తున్న వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పనిసరిగా పురుగుల/తెగుళ్ల ఉధృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్యటించి యాప్‌లో నమోదు చెయ్యాలని తెలిపారు.

## బిసిల సంఖ్యా శాతం తేల్చండి

### - ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించిన దక్షిణాది రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి షణ్ముగం

చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా అన్ని కులాలకు కుల గణన జరుగుతోందని, అయితే అధికంగా 56 శాతం వున్న బిసీల కులగణన మాత్రం జరుగడం లేదని దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమసంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం ధ్వజమెత్తారు. జిల్లా బిసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో సోమవారం దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమలతలు ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ చట్టసభలు, ఇతర అన్ని రంగాల్లో అత్యధిక శాతం బిసీలు వున్నారని, అయితే వారికి ఏ రంగంలోను సామాజిక న్యాయం జరుగడం లేదన్నారు. దేశంలో అత్యధికంగా బిసీలు 56 శాతం వున్నారని, అయితే వారి కుల గణ ప్రకారం వారికి రిజర్వేషన్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆరోపించారు. పదుల శాతంలో వున్న కులాలకు కుల గణన చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక శాతం వున్న బిసీల్లో ఎందుకు కుల గణన చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. కుల గణన చేస్తే దేశ వ్యాప్తంగా బిసీల సత్తా తెలిసిపోతుందని అనేక రాష్ట్రాలు బిసీల కుల గణన చేపట్టడం లేదని ఆరోపించారు.

## రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు

విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర పూర్వ.ప్రస్తుత సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2013 భూ సేకరణ, పునరావాసం చట్ట ప్రకారం పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బలవంతంపు భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిధిగాహాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసం బలవంతంగా భూములు లాక్కోవద్దన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 జిల్లాల్లో 1,91,472 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పాలకపక్షాలు తుంగలో తొక్కాయని ఆయన విమర్శించారు. ఇవి కాక మరో లక్ష ఎకరాలకు ప్రభుత్వం నోటీసులిచ్చిందన్నారు. ముఖ్యంగా భోగాపురం ఎయిర్‌పోర్టు, వంశధార, పోలవరం, గండికోట, వాన్‌పిక్, లేపాక్షిహబ్, సోలార్, గ్రీన్‌ఎనర్జీ, పోర్టుల పేరుతో సేకరించారన్నారు. అంతే కాకుండా కారిడార్‌లు, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్లు, సోలార్, బల్క్‌డ్రగ్, ఎస్ఇజడ్‌లు, హైవేలు, అమరావతి రాజధాని పేరుతో లక్షలాది ఎకరాలు భూములు సేకరించారని వీఎస్ఆర్ పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూముల్చిన రైతులకు ఉపాధిలేక పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు.పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో గత పదేళ్ళలో రాష్ట్రంలో భూ సేకరణ, భూ సమీకరణ ద్వారా సేకరించిన భూములు ఎన్ని ఎకరాలు? కార్పొరేట్లకు కేటాయించిన భూములెన్ని? ఆయా పరిశ్రమల ద్వారా స్థానికులకు దక్కిన ఉద్యోగాలెన్ని? నిర్వాసితులకు పరిహారం, పునరావాసం లెక్కలపై సామాజిక అధ్యయనం చేయిస్తే ప్రభుత్వ డొల్లతనం బయట పడుతుందని అన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాలని, పూర్తినష్టపరిహారం, పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు కల్పించాలన్నారు.

## చేనేతలకు చేయూత,కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి: మనిషికి సంస్కృతిని నేర్పిన చేనేత వృత్తిని కాపాడుకోవడానికి ప్రభుత్వం నిత్యం తపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం గ్రామంలో చేనేత కార్మికులతో కలిసి 100 అడుగు చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అము చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వర్గాలు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించడం సంతోషంగా ఉంది.రాష్ట్రం గత ఐదు సంవత్సరాలు ఎదుర్కొన్న గడ్డు పరిస్థితుల నుండి అభివృద్ధి బాటలో నడిపించుకుంటున్నాం. దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో 94శాతం సీట్లు సాధించుకున్నాం. ప్రజలు నమ్మి అందించిన అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసమే వినియోగిస్తామని భరోసా ఇస్తూముందుకు సాగుతున్నాం.



## ప్రజా సేవ ప్రయాణం నయనానందం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి సర్వేంద్రియానాం.. నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. తొలి అడుగుగా 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# అతి త్వరలో అందుబాటులోకి రానున్న కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 11, ప్రభాతవార్త

విశాఖలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతం కైలాసగిరిపై నూతనంగా నిర్మిస్తున్న గ్లాస్ బ్రిడ్జి అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని వీఎంఆర్డీయే చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ 8వ పేజీలో

# బీచ్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర



**కాళీమాత ఆలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్న బైక్ ర్యాలీ -ప్రజలు, యువత భాగస్వామం కావాలని.. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు**

విశాఖపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6.30 గంటల నుంచి (12వ తేదీ) స్థానిక బీచ్ రోడ్లో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు 8వ పేజీలో

## గాజువాకలో ఎమ్మెల్యేతో కలిసి
# జివిఎంసి కమిషనర్ విస్తృత పర్యటన



విశాఖపట్నం ఆగస్టు 11 ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక అభివృద్ధికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, పలువురు కార్పొరేటర్లతో కలిసి 65,66,73,76,87 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గాజువాక లోని పలు సమస్యలను శాసనసభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కొత్త గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్డు లో 40 అడుగుల నుండి 100 అడుగుల రోడ్డుగా విస్తరణ చేపట్టాలని, ఆ మార్గంలో పలుచోట్ల కాలువలు మరమ్మత్తులు ఉన్నాయని, బాబు జగజీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి ఉన్న100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టడంతో పాటు సర్వీస్ రోడ్లు, అండర్ కేబుల్ వర్క్, సెంటర్ మీడియన్, కాలువలు ఏర్పాటు చేయాలని, 76వ వార్డులోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన దుర్వాసన వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అవుతున్నందున తగిన పరిష్కారం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న గెడ్డలో పూడిక తీత పనులు చేపట్టాలని, 73వ వార్డులోనే ఆదర్శ గ్రౌండ్‌ను అభివృద్ధి పరచాలని, 87 వార్డు వడ్లపూడి ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని, 8వ పేజీలో

## ఒంటిమిట్ట, పులివెందుల
# మావే



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 11, ప్రభాతవార్త

ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీ స్థానాలు కూటమి ప్రభుత్వం ఖాతాలో జమ కానున్నాయని తెలిసే వైసీపీ ఓటమి భయంతో ప్రేలాపనలు చేస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉన్నారని, ఇందులో ఎటువంటి అనుమానం ఎవరికి అవసరం లేదని, వైసీపీ అరాచకాలకు తెరదించుతూ ఈ ఎన్నికల్లో ఓటర్లు తీర్పునివ్వనున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుంటే తమ అరాచకాలు, ఎత్తులు సాగడం లేదని వైసిపి తీవ్రంగా మథన పడిపోతుందని, ఏదో రకంగా అడ్డంకులు కలిగించేందుకు పసలేని ఆరోపణలు చేస్తోందని అన్నారు. అందుకే ఎంపీ అవినాష్ రెడ్డి సేవ్ డెమోక్రసీ అంటూ గగ్గోలు పెడుతూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తు న్నారని, వీరి కుయుక్తులన్నీ ప్రజలు పసిగట్టారని, వీరి అరాచకాలకు భరతం పట్టే రీతిన తీర్పును ఇవ్వనున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చే దిశగా తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తున్నాయని, ఒంటిమిట్ట సీతారామ చంద్రుల ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో ఉన్నాయని అన్నారు. ఒంటిమిట్ట ,పులివెందుల రెండు జెడ్పీటిసి స్థానాలు కూటమి ఖాతాలో చేరబోతున్నాయని అన్నారు. ఈ రెండు ప్రాదేశిక నియోజక వర్గాల ఓటర్లు తమ విస్పష్ట తీర్పును ఎటువంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇదే మా శుభాభినందనలని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నానని అన్నారు.

# ఉక్కులో ఒప్పంద కార్మికుడు మృతి



అగనంపూడి, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ 1లో ఒక ఒప్పంద కార్మికుడు మృతి చెందాడు. వివరాల్లో ఉన్నాయి ఇస్లాం పేట దరి మద్దివానిపాలెం నివసిస్తున్న సురేష్ సింగ్(42) ఎస్ఎంఎస్ 1లో కె ఆర్ ఎల్ కంపెనీలో అన స్కిల్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈరోజు ఉదయం ఏ షిఫ్ట్ వీధిలో ఉండగా సుమారు 15 టన్నులు స్క్రాప్ దిమ్మను క్రేన్ ద్వారా తరలిస్తుండగా దుమ్మకు ఉన్న విరాట్ ఊడిపోవడంతో నేరుగా దిమ్మ సురేష్ సింగ్ పై పడింది. అతను అక్కడికక్కడే మృతి చెందాడు. బీహార్ కి చెందిన ఈయనకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. సంఘటన స్థలం పరిశీలించి స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖలో ఘోరం..
# ఆర్టీసీ బస్సు బీభత్సం

**బస్సు బ్రేక్స్ ఫెయిల్.. ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లిన వైనం -బస్సు కోసం వేచి ఉన్న మహిళ మృతి**



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఘోర ప్రమాదం జరిగింది. ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి బస్సు అదుపుతప్పి దూసుకెళ్లింది. ప్లాట్?ఫామ్ మీదకు దూసుకెళ్లిన బస్సు.. అక్కడ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్. కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) చనిపోయింది. మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే బ్రేకులు ఫెయిల్ కావటంతోనే ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లినట్లు భావిస్తున్నారు. అయితే కళ్లు మూసి తెరిచేలోపు తమతో పాటుగా బస్సు కోసం ఎదురుచూస్తున్న మహిళ ప్రాణాలు కోల్పోవటంతో మిగతా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బ్రేక్ ఫెయిల్ వలనే ప్రమాదం జరిగిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు. మనవడి బారసాల కు వచ్చి ఇంటికి వెళ్తున్న తరుణంలో ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మనవడి బారసాల కోసం కూతురు ఇంటికి వచ్చింది. బారసాల ఫంక్షన్ అయిపోవడంతో తిరిగి ఎస్.కోట వెళ్లడానికి ద్వారకా ఆర్టీసి కాంప్లెక్స్‌లోని విశాఖ-పలాస 25వ నెంబర్ ప్లాట్ఫారం వద్దా బస్ కోసం వేచి ఉండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై విశాఖ నుండి శ్రీకాకుళం వెళ్తున్న శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు దూసుకొచ్చింది. ఈ 8వ పేజీలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలి -అధికారులను ఆదేశించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం ప్రతినిధి, ఆగస్టు 11, ప్రభాతవార్త

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు 15న పోలీస్ పరేడ్ మైదానంలో జరగబోయే వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం సమీక్షించారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ చెక్ చేసుకోవాల న్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమ కూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకుల కు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**సంక్షేమాన్ని చాటిచెప్పేలా శకటాలు, స్టాళ్లు**

ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన నిర్వహించాలని, స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, యూసీడీ ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు, ఇతర కార్యకలాపాలను తెలుపుతూ జీవీఎంసీ, మాస్టర్ ప్లాన్ 2041లో భాగంగా చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టుల గురించి వివరిస్తూ వీఎంఆర్డీఏ, తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం, విద్యా ప్రమాణాలు ఇతర అంశాలను ప్రస్తావిస్తూ విద్యా శాఖ, టూరిజం, వైద్యారోగ్య శాఖల ఆధ్వర్యంలో, పీ-4, ఇతర సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఐసీడీఎస్, యూసీడీ, డీఆర్డీఏ, ప్రాథమిక రంగాలైన వ్యవసాయం, మత్స్యశాఖల ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అలాగే వివిధ పథకాల కింద లబ్ధిపొందిన ప్రజలకు నగదు పంపిణీకి సంబంధించి చర్యలు తీసుకోవాలని, జాబితా రూపొందించాలని సూచించారు. ఇవే అంశాలపై సూక్ష్మస్థాయి నిర్దేశాలు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ అధికారులతో సోమవారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన ఇందిరా విహార్ ఆడిటోరియం



మధురవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త

పీఎంపాలెంలో అల్వార్ దాస్ ఎడ్యుకేషనల్ క్యాంపస్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన "ఇందిరా విహార్" ఆడిటోరియం ను, విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయులు డా.సుంకర అల్వార్ దాస్, ఇందిరాదాస్ విగ్రహాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు పాల్గొని సుంకర అల్వార్ దాస్, ఇందిరాదాస్ విగ్రహాలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సుంకర అల్వార్ దాస్, ఇందిరాదాస్ విద్యారంగానికి చేసిన అపూర్వ సేవలను అభినందించారు. వారి ఆశయాలను ఆదర్శంగా మలుచుకున్న వారి వారసులు రవీంద్ర, రాజేంద్ర విద్యాసంస్థల అధినేతలుగా ఎదిగారని కొనియాడారు. అల్వార్ దాస్ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో ప్రీ-ప్రైమరీ నుండి పీజీ వరకు అనేక కోర్సులను, గత నాలుగు దశాబ్దాలుగా అందిస్తున్న తీరు అద్భుతమని కొనియాడారు. కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ "ఇందిరా విహార్" ఆడిటోరియంలో విద్యార్థులకు అకడమిక్ సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కాన్ఫరెన్సులు, కమ్యూనిటీ ఈవెంట్లను నిర్వహించడానికి అనువైన వేదికగా నిలుస్తుందని,విద్యార్థుల అదనపు ప్రతిభా వికాసానికి దోహదం చేస్తాయన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికదాస్ మాట్లాడుతూ అల్వార్ దాస్ గ్రూప్ యొక్క నిబద్ధతకి,సేవాభావానికి, విశిష్టమైన విలువలకి ఈ వేదిక నిదర్శనమన్నారు. కార్యక్రమంలో అల్వార్ విద్యా సంస్థల అధినేతలు డా.విజయా రవీంద్ర, దివ్యాదాస్, డైరెక్టర్లు తేజ, కళ్యాణ్, రాహుల్ అలాగే పలువురు నగర ప్రముఖులు, విద్యాసంస్థల అధినేతలు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 40 సెమీ ఫైనలిస్ట్ జట్లను ప్రకటించిన సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఇండియా, యువత కోసం నిర్వహించే దేశవ్యాప్త ఆవిష్కరణ పోటీ నాల్గవ ఎడిషన్, సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కోసం 40 సెమీ ఫైనలిస్ట్ జట్ల జాతీయ షార్ట్‌లిస్ట్‌ను ఈరోజు ప్రకటించింది. ఈ జట్లు ఇప్పుడు పోటీ తదుపరి దశకు చేరుకుంటాయి. ఇక్కడ అవి మెంటర్‌షిప్, ప్రోటోటైపింగ్ మద్దతు పొందుతాయి. సామాజిక ప్రభావం కోసం తమ ఆలోచనలను మరింత అభివృద్ధి చేయడానికి ఆవిష్కరణ వేదికలకు ప్రాప్యతను పొందుతాయి. ఈ సంవత్సరం సెమీ ఫైనలిస్టు జట్లు అద్భుతమైన భౌగోళిక వైవిధ్యాన్ని సూచిస్తున్నాయి. కాచర్ (అస్సాం), బాగ్ పత్ (ఉత్తరప్రదేశ్), మహబూబ్‌నగర్ (తెలంగాణ), దుర్గ్ (ఛత్తీస్‌గఢ్), సుందర్‌గఢ్ (ఒడిశా) వంటి మారు మూల ప్రాంతాలతో సహా 15 భారతీయ రాష్ట్రాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు మద్దతు ఇవ్వడం కొనసాగిస్తోంది. సాంకేతికత, ఆవిష్కర్తలకు శక్తి ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి వీలు కల్పిస్తోంది. 2025 ఎడిషన్ "సాల్వ్ ఫర్ టుమారో"లో సురక్షితమైన, తెలివైన, సమ్మిళిత భారత్ కోసం ఏఐ, భారతదేశంలో ఆరోగ్యం, పరిశుభ్రత, శ్రేయస్సు భవిష్యత్తు, విద్య, మెరుగైన భవిష్యత్తు కోసం క్రీడలు, సాంకేతికత ద్వారా సామాజిక మార్పు, సాంకేతికత ద్వారా పర్యావరణ సుస్థిరత్వం అనే నాలుగు కీలక ఇతివృత్తాల కింద ఎంట్రీలను ఆహ్వానించింది. సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 టాప్ 40 సెమీ-ఫైనలిస్ట్ జట్లను ప్రకటించడానికి మేం సంతోషిస్తున్నాం అని, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన ఈ యువ ఆవిష్కర్తలు నిజమైన సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. వారి ఆలోచనలు అర్థవంతమైన మార్పును నడిపించడానికి భారతదేశ యువతకు గల అద్భుత సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ యువత తదుపరి దశలోకి అడుగుపెడుతున్నప్పుడు, వారికి మార్గదర్శకత్వం, వనరులు అందించడానికి, వారి ఆలోచనలను తెలివైన, మ రింత సమగ్రమైన భారత్ కోసం వాస్తవ-ప్రపంచ ప్రభావంగా మార్చడానికి ఒక వేదికతో మద్దతు ఇవ్వడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని సామ్‌సంగ్ ప్రతినిధి ఎస్పీ చున్ అన్నారు.

## మూడేళ్ల తర్వాత కుటుంబం చెంతకు!

**పోలీసులు, రెడ్ క్రాస్ సేవల్ని అభినందించిన కుటుంబ సభ్యులు**



విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

మూడేళ్ల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చేసిన ఓ వ్యక్తిని ఇప్పుడు క్షేమంగా ఆ కుటుం బానికి అప్పగించగా వారంతా సంతోషం వ్యక్తం చేశారు. పోలీసులు, రెడ్ క్రాస్ సేవల్ని అభినం దించారు. పశ్చిమ బంగాలోని ఇండస్ బసకూర సమీపంలోని దామూకు చెందిన శాన్తిచరణ్ బాగ్‌డి (32) అనే వ్యక్తికి తండ్రి జగ్గి బాగ్‌డి, తల్లి ఫుల్మని రాయ్, చెల్లెళ్లు అరోకోరాయ్, రూబీరాయ్ ఉన్నారు. చరణ్‌కు పెళ్లయి భార్య పూజ, కుమార్తె ఊర్మిళ ఉన్నారు. కొన్నాళ్లకు చరణ్‌కు మానసికంగా ఆరోగ్యం కుంగిపోయింది. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. చాలా చోట్ల వెదికినా ఫలితం లేకపోవడంతో చరణ్ కుటుంబ సభ్యులు ఇండస్ ప్రాంత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఓసీ హార్బర్ సమీపంలోని ఓ వ్యక్తి ఒంటిపై దుస్తుల్లేకుండా తిరుగుతున్నాడని సమాచారాన్ని స్థానికుడు కాల్ సెంటర్ 112ద్వారా ఎంవీపీ పోలీసులకు తెలియజేశారు. దీంతో సీఐ మురళీ ఈ విషయాన్ని పెదవాల్తేరులో జీవీఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న రెడ్ క్రాస్ హోంలెస్ షెల్టర్ మేనేజర్ మురళీ దృష్టికి తీసుకు వెళ్లారు. బ్లాక్‌హోల్ సిబ్బంది సురేష్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని చరణ్‌ను గత నెల 16న మానసిక ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. చికిత్స అనంతరం చరణ్‌లో కాస్త మార్పు కనిపించగా ఆయన స్వస్థలం వివరాల్ని సిబ్బంది ఆరా తీశారు. అనంతరం ఇండస్ పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడి సిబ్బంది చొరవతో చరణ్ పూర్తి వివరాల్ని సేకరించగలిగారు. వెంటనే చరణ్ కుటుంబ సభ్యులు విశాఖ చేరుకుని పోలీసుల్ని ఆశ్రయించారు. చరణ్ సోదరుడు మింటోరాయ్‌కు ఎంవీపీ ఎస్ఐ అధికారుల సమక్షంలో క్షేమంగా అప్పగించారు. మూడేళ్ల తర్వాత చరణ్ కనిపించడంతో వారి ఆనందానికి హద్దుల్లేవు.

## ఎంఎస్ఎంఇ పార్కు స్థలసేకరణను అడ్డుకున్న కృష్ణాపురం రైతులు

పద్మనాభం, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం గ్రామంలో సూది కొండ వద్ద ఎంఎస్ఎంఇ పార్కు కోసం సోమ వారం మండల రెవెన్యూ అధికారులు చేపట్టిన స్థలసేకరణను ఇదే గ్రామ రైతులు అడ్డుకున్నారు. గ్రామంలో సూది కొండ వద్ద సర్వేనెంబరు 93లో 52 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎం ఈ పార్కుకి మేనెలలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేసారు. ఈ స్థలం కాకుండా అదే కొండ అవతల 88 సర్వే నంబరు లో చేపట్టిన స్థలసేకరణను గ్రామ రైతులు అడ్డుకున్నారు. తాము పూర్వం నుండి ఈ స్థలంలో తోటలు వేసు కోవడమే కాకుండా పశువులు, గొర్రెలు, మేకలను పెంచుకొని జీవనం సాగిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ స్థలం కోసం తమకు చెప్పలేదని, గ్రామసభ ఏర్పాటు చేయకుండా దౌర్జన్యంగా జె.సి.బి. తో చదును చేయడం సమంజసం కాదని రైతులు మండిపడ్డారు.ఈ స్థలంలో సుమారు డెబ్బై నండి తొంబై మందిరైతులు ఉన్నారని తెలిపారు. కష్టాన్నే నమ్ముకున్న తమకి న్యాయం చేయాలని రైతులు కలెక్టర్ కంటనిరు పెట్టారు.



# హనుమంతువాక జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

**రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొని గోవులను తరలిస్తున్న వ్యాను బోల్తా -ప్రమాదంలో మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి -కేసు నమోదు చేసి వ్యాన్ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్న ఆరిలోవ పోలీసులు**

ఆరిలోవ, ఆగస్టు 11, ప్రభాతవార్త



హనుమంతువాక పాత డైరీ ఫారం జాతీయ రహదారిలో ఆదివారం అర్ధరాత్రి రోడ్డు రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని వ్యాన్ ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నుండి అక్రమంగా తరలిస్తున్న గోవుల వ్యాను ఆదివారం అర్ధరాత్రి హనుమంతువాక జాతీయ రహదారిలో రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొనడంతో పాటు వ్యాన్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వ్యాన్‌లో ఉన్న 18 గోవులు వెలవెలలాడాయి. ప్రమాదం జరిగిన తీరును చూసి వాహనదారులు భయభ్రాంతులను చెందారు. గాయాలు పాలైన గోవులను వ్యాన్లో నుండి ఒక్కొక్కటిగా బయటకు తీసి కాపాడారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.. గాయాల పాలైన 18 గోవులను పోలీస్ స్టేషన్ కి తరలించారు. వాన్ డ్రైవర్ గాడి రాంబాబును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గాజువాకలో ఎమ్మెల్యేతో కలిసి జివిఎంసి కమిషనర్ విస్తృత పర్యటన

విశాఖపట్నం ఆగస్టు 11 ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక అభివృద్ధికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, పలువురు కార్పొరేటర్లతో కలిసి 65,66,73,76,87 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గాజువాక లోని పలు సమస్యలను శాసనసభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కొత్త గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్డులో 40 అడుగుల నుండి 100 అడుగుల రోడ్డుగా విస్తరణ చేపట్టాలని, ఆ మార్గంలో పలుచోట్ల కాలువలు మరమ్మత్తులు ఉన్నాయని, బాబు జగజీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి ఉన్న100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టడంతో పాటు సర్వీస్ రోడ్లు, అండర్ కేబుల్ వర్క్, సెంటర్ మీడియన్, కాలువలు ఏర్పాటు చేయాలని, 76వ వార్డులోని గాగ్యేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వలన దుర్వాసన వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అవుతున్నందున తగిన పరిష్కారం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న గెడ్డలో పూడిక తీత పనులు చేపట్టాలని, 73వ వార్డులోని ఆదర్శ గ్రౌండ్ ను అభివృద్ధి పరచాలని, 87 వార్డు వడ్లపూడి ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని, వడ్లపూడిలో ఉన్న 4 ఎకరాల స్థలములో స్పోర్ట్స్ అరీనాగా అభివృద్ధి చేయాలని, ఎమ్.వి.వి ఎమ్.కె పార్కు పక్కన ఉన్న స్థలంలో ప్రజల కు తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు కమిషనర్‌కు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ స్పందిస్తూ గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్‌లో ఎన్టీఆర్ విగ్రహం వరకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలు, బడ్డీలను తొలగించి ఆ రోడ్డును 40 అడుగుల నుండి 100 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న కాలువలు శిథిల వ్యవస్థలో ఉన్నందున వాటి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి వున్న 100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ, ఇరువైపుల ఫుట్‌పాత్లు, అండర్ గ్రౌండ్ కేబుల్, సెంటర్ మీడియన్ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, బొండా జగన్నాథం, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాయల్ బాబు, ఎంఆర్‌సిఎస్ అప్పారావు, రత్నాకర్ రెడ్డి, ఏఎం ఓహెచ్ కిరణ్, ఎసిపి వెంకట్రావు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 113 వినతులు

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 113 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జీవిఎంసి కమిషనరు కేతన్ గార్గ్‌తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసి సంబంధించి 113 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 05, 2వ జోన్ కు 21, 3వ జోన్ కు 15, 4వ జోన్ కు 07, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 25, 7వ జోన్ కు 03, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %c% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 67, ఇంజినీరింగు విభాగమునకు 22, యుసిడి విభాగమునకు 05 కలిపి మొత్తంగా 113 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టు కున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పల్లమరాజు, అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లి కాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు చిడుకొండలు, ఎమ్.ఆర్. ఎస్ అప్పారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.ప్రసన్న వాణి, డిపిఒ విజయశంకర్, శాంతి కుమారి, మేరీ గోల్డ్, డీసీపీలు మధుసూదనరావు, వెంకటేశ్వరరావు, ఏసీపీలు రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, రామక్రిష్ణ, షబ్నమ్ ఖాన్, రూప్సి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు, టి.పి.ఆర్.ఓ రజనికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘోరం..

7వ తరువాయి ..

సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. సీఐ ఎర్రంనాయుడు నేతృత్వంలో రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అతి త్వరలో అందుబాటులోకి రానున్న..


7వ తరువాయి ..

వెల్లడించారు. సోమవారం ఉదయం కైలాసగిరి పై నిర్మాణంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి పనులు పరిశీలించారు. గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఆసియా లోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం కైలాసగిరిపై జరుగుతోందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం కైలాసగిరి పై ఏర్పాటు చేయనున్న త్రిశూల్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రామారావు, దుర్గా ప్రసాద్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

**వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి : ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు**

ఆరిలోవ, ఆగస్టు 11, ప్రభాతవార్త



రాబోయే వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వా హకులు చందాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉత్సవాలు జరుపుకున్న నిర్వాహకులు తప్పనిసరిగా సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పందిళ్ల నిర్వాహకులు రోడ్లకు అడ్డంగా పందిళ్లు వేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగించొద్దని, వాహనదారులకు, పాదచారులకు ఆటంకాలు లేకుండా పందిర్లు వేయాలని తెలిపారు. డీజేలు, భారీ సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులకు గురి చేయవద్దని, చందాలు పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని హెచ్చరించారు.

# బీచ్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

7వ తరువాయి ..

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ పతాకం ప్రాముఖ్యతను, స్వాతంత్ర్య పోరాటంలో, దేశ ప్రజలను సమైక్యంగా ఒక్క తాటిపై నిలిపి ఉంచడంలో జాతీయ జెండా భూమికను తెలిపే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. సోమవారం వీజేఆర్‌సీ అనంతరం అధికారులను ఈ మేరకు ఆదేశించారు. పక్కా ఏర్పాట్లు చేయాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకాన్ని ఎగరేయడం ద్వారా దేశభక్తిని వ్యక్తం చేయడం, జాతీయ పతాకంపై వ్యక్తిగత అనుబంధాన్ని మరింతగా పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు భారీ ఎత్తున తిరంగా యాత్ర సాగుతుందని, దీనిలో భాగంగా బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. థింసా, కోలాటం, భరతనాట్యం వంటి కళా రూపాల ప్రదర్శనతో తిరంగా యాత్ర జరుగుతుందన్నారు. యాత్రలో ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## గాజువాకలో ఎమ్మెల్యేతో కలిసి..

7వ తరువాయి ..

వడ్లపూడిలో ఉన్న 4 ఎకరాల స్థలములో స్పోర్ట్స్ అరీనా గా అభివృద్ధి చేయాలని, ఎమ్.వి.వి ఎమ్.కె పార్కు పక్కన ఉన్న స్థలంలో ప్రజల కు తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు కమిషనర్ కు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ స్పందిస్తూ గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం వరకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలు, బడ్డీలను తొలగించి ఆ రోడ్డును 40 అడుగుల నుండి 100 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న కాలువలు శిథిల వ్యవస్థలో ఉన్నందున వాటి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి వున్న 100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ, ఇరువైపుల ఫుట్పాత్లు, అండర్ గ్రౌండ్ కేబుల్, సెంటర్ మీడియన్ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, బొండా జగన్నాథం, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాయల్ బాబు, ఎంఆర్‌సిఎస్ అప్పారావు, రత్నాకర్ రెడ్డి, ఏఎం ఓహెచ్ కిరణ్, ఎసిపి వెంకట్రావు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఉన్న ఎఎంసి మార్కెట్ యార్డు అభివృద్ధి చెందేనా ?



పద్మనాభం, ఆగస్టు 11, ప్రభాతవార్త

పద్మనాభం మండల కాంప్లెక్స్ వద్ద శిథిల వస్థలో ఉన్న భీమిలి మార్కెట్ కమిటీకి సంబం ధించిన యార్డు ఈ సారైనా అభివృద్ధి చెందేనా అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మార్కెట కమిటీ ఛైర్మన్‌గా కురిమిన రాముస్వామి నాయుడుతో పాటు పన్నెండు మంది డైరెక్టర్లుతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే గత హుదూద్ తుఫానుకి యార్డులో ఉన్న గోడౌన్లు నామ రూపాలు లేకుండా శిధిలమయ్యాయి. అప్పడి నుండి ఈ యార్డు గురించి పట్టించుకొనే నాధులు కరవయ్యారు. ఈ గోడౌన్లు లేక రైతులు తమకి పండిన పంటలను దాచుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, జిల్లా ఉన్నత అధికారులు స్పందించి యార్డులో ఉన్న గోడౌన్లును అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, దయాకాంత్ మెడిసన్స్ & సర్వీసెస్, డి.నెం.6-72/5, ఫ్లాట్ నెం.522, ఎమ్‌కె గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, బిహెచ్‌పివి పోస్ట్, పీలా నగర్, విశాఖపట్నం – 530012. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, ఫ్లాట్ నెం.403, 4వ ఫ్లోర్, బ్లాక్-6, ప్లాట్ నెం.134, నేచర్ వ్యూ అపార్ట్‌మెంట్స్, చోడపాలెం గ్రామం, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం – 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, స్టార్ జెన్ హాస్పిటల్ & డయాగ్నోస్టిక్స్, లక్కీ స్టార్ ఎంటర్‌ప్రైజెస్, యలమంచిలి రోడ్డు, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన, అచ్యుతాపురం, విశాఖపట్నం – 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, డోర్ నెం.12-88/1, బాలాజీ నగర్, పాత డెయిరీ ఫారమ్, విశాఖపట్నం – 530040.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 13-01-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 12-01-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 24,61,332/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది. 13.01.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 23.03.2022**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 29-03-2022**న (**ప్రజాశక్తి : విశాఖపట్నం జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది. 13-01-2022** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, యలమంచిలి సబ్ రిజిస్ట్రార్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.218 (డిటిసిపి, హైదరాబాద్ సి.నెం.1091/2009/వి, రిఫరెన్స్ నెం.338/2008/వి1, తేది.16.07.2009 ఆఫ్ ఆర్‌డిడిటిపి, విఎస్‌పి, కన్‌ఫర్మ్‌డ్ టి.ఎల్.పి.నెం.50/2009/వి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ లోని ప్లాట్ నెం.134 మరియు ప్లాట్ నెం.135 యొక్క తూర్పు భాగం) లోని 750 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 450 చ॥గ॥ల మొత్తంలో 37.05 చ॥గ॥లు లేదా 31.354 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "నేచర్ వ్యూ టవర్స్" బ్లాక్-6, నాల్గవ అంతస్తు నందు 900.06 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు నెం.19గా మార్క్ వేసిన 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2923/2020, తేది.15.07.2020 ప్రకారం యలమంచిలి లక్ష్మణరావు, తండ్రి : యలమంచిలి కుమార్ గారికి చెందినది. **ఐటమ్ నెం.1 స్థలమునకు హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.133 – 90 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.138 & 139 – 75 అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.135లో మిగిలిన స్థలం – 90 అ॥లు, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు – 75 అ॥లు., **ఐటమ్ నెం.2 ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు :** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఫ్లాట్ నెం.404 ఆ తరువాత లిఫ్ట్ & సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం :** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది: 11-08-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Main tab page 62_Main tab page 62.qxd 8/11/2025 11:09 PM Page 1






# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

## - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు,ఆగస్టు11, ప్రభాతవార్త**

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వాహనాలు, పరిశ్రమలు, సేవారంగాలను నెలకొల్పిన 160 మందికి రాయితీలు అందించాల్సి ఉండగా ఒక్కరికి రాయితీ విడుదల చేయడానికి చర్యలు చేపట్టడం లేదని పరిశ్రమల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తుంచి రాయితీలు అందించాలని స్పష్టం చేసారు. ప్రతీ మండలంలోను ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులుగా నియమించి తగిన శిక్షణ అందించాలని చెప్పారు. పది క్లైములు కూడా పరిష్కరించ లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పరిశ్రమలు, క్రషర్లు నుండి వస్తున్న కాలుష్యాలపై ఫిర్యాదులు వస్తున్నాయని నివారణ చర్యలు చేపట్టలాన్నారు. క్రషర్లను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం పి ఓ కె. సింహాచలం, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవిశంకర్, సహాయ సంచాలకులు ఆర్. వి. రమణారావు, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, కాలుష్య నియంత్ర మండలి ఇ ఇ సరిత తదితరులు పాల్గొన్నారు.



## చాపరాయిలో పర్యటకుల సందడి

**డుంబ్రిగుడరూరల్,ఆగస్టు10,ప్రభాతవార్త**



ప్రముఖ పర్యటక ప్రదేశం చాపరాయి జలపాత ఆదివారం మై దాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్య లో తరలి రావడం తో సందడి నెలకుంది. వరుసగా మూడు రోజులుగా సెలవు దినాలు కావడం తో విద్యార్థులు, ఉద్యోగులు కుట్టుంబ సమేతంగా తరలివచ్చి జలపాతం వద్ద ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో సందడి చేశారు.

## అలంకారప్రాయంగా టవర్లు

**డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త**



మారుమూల గ్రామాల్లో టవర్ల కల్పనతో అభివృద్ధికి బాటలు వేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, జియో టవర్ల నిర్మాణాలకు మూడేళ్ల కిందట చర్యలు చేపట్టింది. మన్యంలో శరవేగంగా ఆయా టవర్ల నిర్మాణాలు జరిగాయి. జియో, ఎయిర్టెల్ సేవలు అందుబాటులో ఉండగా, బీఎస్ఎన్ఎల్ సేవలు ఇప్పటికి కల్పించలేదు. మారుమూల కొల్లాపుట్టు పంచాయతీ బొడ్లమామిడి, దిగువ కొల్లాపుట్టు, చంపగుడ, మొర్రిగుడ గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సేవల కల్పనకు టవర్లను నిర్మించారు. ఇప్పటికి సెల్ సంకేతాల కల్పనకు చర్యలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధితశాఖ అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ సేవలను కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## కొయ్యూరు ఎంఈఓ2గా వబ్బలరెడ్డి ప్రసాద్

**కొయ్యూరు ఆగస్టు 11 ప్రభాతవార్త**



కొయ్యూరు ఎంఈఓ2 గా మండలంలోని బాలారం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తున్న వబ్బల రెడ్డి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించి ఎంఈఓ1 రాంబాబు తో కలిసి ఎంపీడీవో జీడివి ప్రసాదరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ2 ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలలు సక్రమంగా పనిచేస్తూ, విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ 2 ప్రసాద్ ను పలువురు ఉపాధ్యాయులు, సీఆర్పీలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముంచంగిపుట్టు పి.ఎ.సి.ఎస్. ఛైర్మెన్‌గా సామల బాబూజీరావు

**- మండలంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా**
**- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

**ముంచంగిపుట్టు ఆగస్టు 11 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండల పిఏసిఎస్ ఛైర్మన్ గా సామల బాబూరావును టిడిపి అధిష్టానం నియమించినట్లు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో .సన్యాసము తెలిపారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండల పిఏసిఎస్ నూతన ఛైర్మన్ బాబూజీ రావు మాట్లాడుతూ తనను పిఏసిఎస్ ఛైర్మన్‌గా ఎంపిక చేసినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా పార్టీకి చేస్తున్న సేవను గుర్తించి తనను ఛైర్మన్‌గా ఎంపిక చేసేందుకు సహకరించి పార్టీకి తాను చేసిన సేవలను అధిష్టానానికి తెలియజేసిన అరకు నియోజక వర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సివేరి దొన్నుదొర, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు అధిష్టానం ఛైర్మన్ బాధ్యత అప్పగించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీలో క్రమశిక్షణతో మెలగడమే కాకుండా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని, వ్యవసాయ పర పతి సహకార సంస్థలో ఉన్న రైతుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ ప్రభుత్వం మం జూరు చేస్తున్న పథకాలు వారికి చేరే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షురాలు సన్యాసమ్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులుతో కలసి పార్టీ అభివృద్ధికి బలోపేతానికి మరింత శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా బాబుజీరావు అన్నారు.

## మండల కేంద్రంలో అందుబాటులోనికి ఆధార్ కేంద్రం

**కొయ్యూరు ఆగస్టు 11 ప్రభాతవార్త**




ఎట్టకేలకు మరలా మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ అందుబాటులోనికి వచ్చింది. గత కొంతకాలంగా మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగిన ఆధార్ సెంటర్ ఇటీవల కొద్ది రోజుల క్రితం మూతపడిన విషయం తెలిసిందే. దీనితో వినియోగదారులు ఆధార్ సేవలకై దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. అయితే మరలా మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలోనే ఆధార్ కేంద్రం పునరుద్ధరింపబడడంతో వినియోగదారులకు ఆధార్ సేవలు అందుబాటులోనికి వచ్చినట్టయింది.

## వాహన చట్ట నిభంధనలను పాటించాలి. ఎస్ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, ఆగస్టు 11, ప్రభాతవార్త**



రోడ్డు భద్రత,వాహనచట్ట నిబంధనలను పాటించాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. సోమవారం జడ్డంగి మూడు రోడ్లు కూడలి కూడలి వద్ద రోడ్డు భద్రత, మోటార్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ ప్రతీ వాహనదారులు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, ఇన్సూరెన్స్, కాలుష్య ధ్రువపత్రాలు ఉండాలన్నారు. ప్రవేటు వాహనదారులు ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించరాదన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఔకానిస్టేబుల్స్ ప్రసాద్ రెడ్డి, సాయిరామ్, సిబ్బంది, వాహనదారులు స్థానికులు పాల్గొన్నారు.

## రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా శుభమ్ నొఖ్వాల్

**రంపచోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త**



రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ గా సోమవారం శుభమ్ నొఖ్వాల్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో నూతన సబ్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరణ కొరకు వచ్చిన నూతన సబ్ కలెక్టర్ వారిని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో సివిల్ సర్వీసేస్ ద్వారా ఐఏఎస్ అధికారిగా ఎంపిక అవ్వడం జరిగిందని అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం సబ్ కలెక్టర్ గా నియమించడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం నిత్యవసర సరుకులు సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు సరిత, శివ, త్రిమూర్తులు, సి హెచ్ చంటి, డి వై ఎస్ ఓ శ్రీదేవి, అలెగ్జాండర్, దాసు, విజయశాంతి, అశోక్ తదితరులు నూతన సబ్ కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## అరకు లోయలో ఆదికర్మయోగి అభియాన్ శిక్షణ ప్రారంభం

**- మూడు రోజుల పాటు జరగనున్న శిక్షణ**

**అరకురూరల్ ఆగస్టు 11, ప్రభాతవార్త**




అరకులోయ పట్టణంలో ని ప్రైవేటు అతిథి గృహంలో సోమవారం ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ పి వి టి జి ప్రాజెక్ట్ అధికారి రిశబ్ చతుర్వేది లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మరియు ఆది కర్మయోగి ప్రాజెక్ట మేనేజర్ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆది కర్మయోగి యొక్క ఉపయోగాలను వివరించారు ఆది కర్మయోగి అనేది భారత ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన జాతీయ స్థాయి కార్యక్రమమని చెప్పారు. దీని ముఖ్య ఉద్దేశ్యం గిరిజన ప్రాంతాల్లో గ్రామ స్థాయి నాయకత్వాన్ని పెంపొందించడం మరియు ప్రజా కేంద్రిత పాలనను బలోపేతం చేయడమని వివరించారు. దేశవ్యాప్తంగా 20 లక్షల గిరిజన గ్రామ స్థాయి కార్యకర్తలు మరియు ఫంక్షనరీలను తయారు చేసి, అభివృద్ధి పనులు గ్రామం వరకు చేరేలా చూడడం అన్నారు. పాలనలో భాగస్వామ్యం గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అని చెప్పారు.ప్రభుత్వ శాఖల సమన్వయం గిరిజన వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు అభివృద్ధి, జలశక్తి, విద్య, అటవీ శాఖలతో కలసి పని చేయడం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్థానిక నాయకులను తయారు చేసి, వారు ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు ప్రతి కుటుంబానికి చేరేలా చూడటం ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. ఆది కర్మయోగి అనేది గిరిజన సమాజానికి వారి సొంత నాయకత్వంతో అభివృద్ధి, సదుపాయాలు అందించడానికి రూపొందించిన పెద్ద ఉద్యమం అన్నారు. కాగా ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు జరగనుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ కార్యకర్తలకు సుముచిత స్థానం

**- పీఏసీఎస్ ఛైర్పర్సన్ అబ్బాయినాయుడు**

**చింతపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**



టీడీపీలో సీనియర్ కార్యకర్తలకు పార్టీ అదిష్టానం సుముచిత స్థానం కల్పిస్తుందని నూతనంగా నియమితులైన పీఏసీఎస్ ఛైర్మన్ గెమ్మెలి అబ్బాయి నాయుడు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో సుమారు 30ఏళ్లగా కార్యకర్తగా పని చేస్తున్నానన్నారు. తన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం పీఏసీఎస్ ఛైర్ పర్సన్ గా నియమించడంపై సంతో షంగా ఉందన్నారు. తనను పీఏసీఎస్ ఛైర్ పర్సన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజక వర్గం ఇన్చార్జి గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

## నివాసముంటున్న కాలనీకి సాగులో ఉన్న భూమికి మాకు హక్కు కల్పించాలి

**- చుట్టుమెట్ట గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కి వినతి**

**పాడేరు, ఆగస్ట 11, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా జీ.మాడుగుల మండల కేంద్రానికి కూతవీటి దూరంలో ఉన్న చుట్టుమెట్ట గ్రామస్తులు, సిపిఐ నాయకులు అమర్ ఆధ్వర్యంలో సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి కలిసి నివాసముంటున్న కాలనీ సాగులో ఉన్న భూమిని హక్కు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1960 లో మా తాతలు తండ్రులు ఈ గ్రామం స్థాపించారని ఆనాటి నుండి నేటి వరకు మేము నిర్మించుకున్న గృహాలకు ఇంటి పన్ను రసీదు కడుతున్నామని సుమారుగా 60 సంవత్సరాలు పైబడి ఈ గ్రామంలో నివసిస్తున్నామని అయితే మత్స్యరాస సన్యాసిరాజు కుటుంబీకులు ఈ భూమి మాధవి మాకు పట్టా ఉందని మీరు తక్షణమే ఖాళీ చేయాలని గ్రామస్తులతో వాకువాదం దిగుతున్నారన్నారు. గతంలో 2016 సంవత్సరంలో గొడవలు దిగడంతో ఆనాడు ఉన్న తాహాశీల్దార్ పాడి పంతులు, అలాగే పిసా కమిటీ తీర్మానం చేసి ఆ గ్రామంలో ఉన్న భూమికి మీరు పోవద్దని వారికి పూర్తి హక్కు ఆ గ్రామస్తులకే ఉందని చెప్పడంతో కొన్ని సంవత్సరాలు గుప్ చెప్పగా ఉంటూ మళ్లీ 2025 ఆగస్టు 8వ తేదీన కుటుంబీకులు కలిసి మరలా వచ్చి గ్రామస్తులు నిర్మిస్తున్నటువంటి గృహాలు తక్షణమే నిలిపివేయాలని ఈ భూమి మాదని వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా కంగుతిని గ్రామస్తులు అందరూ భయాందోళనలకు గురై తక్షణమే జిల్లా కలెక్టర్ తో కలిసి మా సమస్య విన్నవించాలని వచ్చామన్నారు. అయితే ఈ భూమి సర్వే నెంబర్ 35లో రెండు ఎకరాల 44 సెంట్లు కలదు అలాగే మూడు ఎకరాల ఒక సెంటు కలదు మొత్తం ఐదు ఎకరాల 45 సెంట్లు చుట్టుమట్ట గ్రామం నిర్మితమై ఉంది దీనిపై ఎలాగైనా మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరగా జిల్లా కలెక్టర్ సనుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కారం మార్గం చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వంతల తిమోతి , కృష్ణారావు, సూరిబాబు, గొల్లూరి కొండబాబు,కె. మత్యమ్మ, రత్నాలమ్మ,గౌరమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము ట్రాక్టర్లపై పట్టించుకోని అధికారులపై పోలీసులకు పిర్యాదు..

**- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రామారావు**

**రాజవొమ్మంగి, అగస్టు 11, ప్రభాతవార్త**



బి.టి. రహదారులపై వీల్స్ తో దమ్ము ట్రాక్టర్లు తిరగటం వల్ల పూర్తిగా నష్టం జరుగుతుందని పిర్యాదు ఇచ్చినా అధికారులు హడావిడి చేసి పట్టించుకోని డి.ఎల్. పి.ఓ., ఎంపిడిఓ, ఇ.ఓపి. ఆర్డి, పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎస్. ఐ కు సోమవారం పిర్యాదు ఇచ్చినట్లు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ప్రకటనలో పేర్కొన్నారు. వాతంగి పంచాయితీ కొమరాపురం నుండి లోదొడ్డి పంచాయితీ వరకూ ఉన్న బి. టి. రహదారిని తొమ్మిది సంవత్సరాలు క్రితం వేయడం జరిగిందన్నారు. వాతంగి, లోదొడ్డి పంచాయితీలు పరిధిలో 12 గ్రామాలకు చెందిన గిరిజనులు విద్య, వైద్యం, నిత్యావసరాలు, మండల కేంద్రానికి వెళ్లాలన్నా ఇదే రహదారిని వినియోగిస్తారని అన్నారు. ఈ రోడ్డు మరమ్మత్తులకు కూడా నోచుకోలేదని తెలిపారు. ఈరహదారిపై వీల్స్ తో దమ్ము ట్రాక్టర్లు తిరుగుతున్నాయని రామారావు వెల్లడించారు. సమస్య తెలిసి కూడా పట్టించుకోని అధికారులు, ట్రాక్టర్ ఓనర్లు పై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో రామారావు పేర్కొన్నారు. ఈ పిర్యాదును జిల్లాకలెక్టర్, జిల్లా ఎస్పీకి పంపించినట్లు రామారావు అన్నారు..

## సంచార చికిత్స కార్యక్రమ గ్రామాలు ఇవే

**రాజవొమ్మంగి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

మండలంలో 104 వాహనం ద్వారా వైద్యసేవలను అందించే సంచార చికిత్స గ్రామాల వివరాలను 104 డి. ఇ. ఓ శ్రీనివాస్ తెలిపారు. 12 తేదీ అమినాబాద్, 13 తేదీ చికిలింత, 14 తేదీ వంచంగి, 15న తంటికొండ, 16 తేదీ అప్పలరాజుపేట గ్రామాలతో వారం వైద్యసేవలు ముగుస్తాయని అన్నారు.

# అటవీ శాఖ నర్సరీలను సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్

**- మన్యంలో అటవీ సంపద అభివృద్ధికి మరింత కృషి చేయాలి**
**- నర్సరీల నిర్వహణ భేష్**
**- అటవీ శాఖ అధికారులు సిబ్బందిని ప్రశంసించిన కె. సాహిత్**

**ముంచంగిపుట్టు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు రేంజ్ పరిధిలో నిర్వహిస్తున్న పలు నర్సరీలను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్ సోమవారం సందర్శించారు. మండలంలోని కించాయి కొట్టు పంచాయతీ కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సరీ, కిలగాడ గ్రామ పరిధిలో 20 హెక్టార్లలో అభివృద్ధి చేసిన ఎన్.టి.ఎస్.హెచ్ ప్లాంటేషను మండల కేంద్రంలో కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న నరసనేని సైతం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా సందర్శించిన అన్ని నర్సరీలను బాగా అభివృద్ధి చేసినందుకు ముంచంగిపుట్టు రేంజ్ అటవీశాఖ అధికారులను సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ఇటీవల ఆర్ఓ ఎఫ్ ఆర్ లో ప్రజలకు అవసరమైన రోడ్లు ఫైబర్ నెట్ కేబుల్ మంజూరులో అటవీ శాఖ క్రియాశీలకంగా వ్యవహరించినందుకు వారిని ఆయన అభినందించారు. మన్యంలో అటవీ సంపదను మరింత అభివృద్ధి చేసేందుకు అటవీశాఖ అధికారులు సిబ్బంది మరింత కృషి చేయాలని, అదేవిధంగా గిరిజనులకు ఆర్థికంగా ఉపయోగపడే పండ్ల మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించి గిరిజనులను ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎన్.ఆర్ ఈజీఎస్ ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ఆ నర్సరీలో పూల మొక్కలను సైతం పెంచడం వల్ల గ్రామాల్లో ప్రజలు నర్సరీలకు వచ్చి పూల మొక్కలనుకొనే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దానిద్వారా అటవీ శాఖకు ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆయన సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ముంచంగిపుట్టు మండల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం. మురళీకృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చిట్టపులి. నారాయణ పడాల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీను, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.





Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/11/2025 11:08 PM Page 1






## బల్క్ డ్రగ్స్‌పార్క్‌కు భూములు ఇచ్చేది లేదు..

# ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోండి.!








### - అధికారులకు రైతులు వినతి..

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ప్రమాదకరమైన బల్క్ డ్రక్స్ పార్కుకు ఏపీఐఐసీ సేకరించాలనుకున్న భూములను ఇచ్చే ప్రసక్తే లేదని తక్షణమే 6ఏ నోటీసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి జిల్లా సిపిఎం కార్యదర్శి వరకు సభ్యులు ఎం అప్పలరాజు లు కలసి ఆ గ్రామాల రైతులతో కలిసి సోమవారం తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి మొదలుకొని ఆర్డిఓ వివి రమణ జిల్లా కలెక్టర్ వరకు వినపత్రాలను అందజేశారు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు రైతులు సమస్యలను వారు పూర్తిస్థాయిలో వివరించారు. నక్కపల్లి మండలం లోని సి.హెచ్.ఎల్.పురం రెవెన్యూ పరిధి జానకయ్యపేట గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు మండలం,సి.హెచ్.ఎల్.పురం రెవెన్యూ పరిధిలోని మా జానకయ్యపేట గ్రామానికి చెందిన చిన్న,సన్న కారు రైతులకు చెందిన 192 ఎకరాలు భూమి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడానికి భూమి సేకరించడానికి 2025 మే 27వ తేదీన న్యూస్ పేపర్ నందు 6(తి) నోటిఫికేషన్ ప్రభుత్వం తరఫున అనకాపల్లి జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారని,ఈ ప్రకటన లో 60 రోజులలో మా అభ్యంతరాలు తెలపమని చెప్పి ఉన్నారని, దీని పై మా రైతులము అందరం 2025 జూలై 25 వతేదీన నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం నందు అందరం కలిసి భూములు ఇవ్వమని వ్రాత పూర్వకంగా అభ్యంతరాలు తెలియజేయడం జరిగిందని వారికి వివరించారు. అభ్యంతరాలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం ఆలోచించకుండా ఆగష్టు 6వ తేదీన నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం వద్ద నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి మరింత భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చటి పంట పొలాలు, కొబ్బరి, జీడిమామిడి తోటలు పండించే మా భూములు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు ఇవ్వడం ఇష్టం లేని మేమంతా తీవ్రంగా ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకించి మా యొక్క నిరసన వ్యక్తం చేయడం చేశామని అన్నారు . మా తో పాటు భూములు సేకరణ చేయడానికి చూస్తున్న దొండవాక, పెద్దతీనార్ల, చిన్న తీనార్ల,ఉపమాక, ఎన్.నర్సాపురం, ఎస్.రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామానికి చెందిన రైతులు, ఇప్పటికే భూములు సేకరించిన నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామానికి చెందిన రైతులు, పెద్ద ఎత్తున మత్స్యకారుల, పర్యావరణవేత్తలు ఈ ప్రాంతానికి చెందిన అన్ని వర్గాలు ప్రజలు బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజలు ప్రాణాలు, పర్యావరణానికి, మత్స్యకారుల ఉపాధి కి నష్టం కలిగించే అత్యంత ప్రమాదకరమైన బల్క్ డ్రగ్స్ పార్క్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని మీ ఎదుటే నిరసన తెలియజేశామని ఈ సందర్భంగా నరసింహమూర్తి, అప్పలరాజు అధికారులకు వివరించారు. మేమంతా ఈ భూములనే నమ్ముకుని తరతరాలుగా జీవిస్తున్నాము, ఈ భూములు తప్ప మాకు వేరొక ఆదారం లేదు కావున మా జీవనాధారమైన మా భూములు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు మేము ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులను వేరువేరుగా కలిసిన సందర్భంలో వివరిస్తూ వినతి పత్రాల్లో పేర్కొన్నారు. మా జీవనోపాధిని,మా తరతరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మా భూములు సేకరణకు ప్రభుత్వం ఇచ్చిన 6(తి) నోటీసును ఉపసంహరించుకోవాలని ,మా భూములు మాకు ఉండే విధంగా తాసిల్దార్ మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఆలోచించి ప్రభుత్వానికి తెలియజేయాలని వారిని కలిసి సందర్భంలో కోరారు. వారితోపాటు కలిసిన వారిలో వైఎస్ఆర్సీపీ నాయకులు దేవర సత్తిబాబు, మామిడి కృష్ణ,చందక శివ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పోటీలకు హాకీ జట్లు ఎంపిక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న జరిగే పోటీలు సందర్భంగా నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణము నందు ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థ ఆదేశాలు మేరకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలురు, బాలికల క్రీడాకారుల ఎంపికలు నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో సోమవారం నిర్వహించడం జరిగిందని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఎల్వి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ




ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న ఈ హాకీ ఎంపిక లో విజేతలకు విశాఖపట్నం లో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని అన్నారు. జోనల్ స్థాయిలో విజేత అయిన జట్లు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు.ఈ మేరకు ఎంపిక అయిన క్రీడాకారులుకు గ్రామ పెద్దలు, బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, జాతీయ సీనియర్ క్రీడాకారుడు రామచంద్ర రావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయ, కోచ్ రాంబాబు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ,నానాజీ అడ్డూరి రంజిత్, తదితరులు అభినందనలు తెలిపారు.

## ఈనెల 13న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం భూములు వేలం పాట

**కసింకోట, ఆగస్టు 11, ప్రభాతవార్త**

ఈనెల 13న కసింకోటలో గల శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో, దేవస్థానానికి సంబంధించిన శిస్తు వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాలయ శాఖ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కసింకోట శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన భూములు 40 ఎకరాల 68 సెంట్లు భూములకు శిస్తు చెల్లించుటకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఈనెల 13న ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటకు సంబంధిత గ్రామాలలో గల రైతులు శిస్తు వేలంపాటలో పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇరువురికి జరిమానా.. ఇరువురికి జైలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి సర్కిల్ పరిధిలో సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇరువురు వ్యక్తులకు పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించి, మరో ఇరువురు వ్యక్తులకు నాలుగు రోజులు పాటు జైలు శిక్ష విధిస్తూ ఎలమంచిలి కోర్టు జడ్జ్ సోమవారం తీర్పు చెప్పినట్లు ఎస్సై సన్నీ బాబు స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయనతోపాటు ట్రైనింగ్ ఎస్సై అంజుమ్ సాహెబ్ ఉన్నారు.

## నేడు ఎస్.రాయవరం మండలంలో హోం మంత్రి "అనిత" పర్యటన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పర్యటించనున్నారని, ఆమె పర్యటించే కార్యక్రమాలను కూటమికి చెందిన పార్టీ నాయకులు జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం సోమవారం తెలిపారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఎస్. రాయవరం మండలం వెంకటాపురం గ్రామం నందు ట్రాక్టర్లు, ఎడ్ల బళ్ళు తో జరిగే ర్యాలీలో పాల్గొంటారని, అనంతరం వెంకటాపురంలో హోం మంత్రి అనితమ్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అనితమ్మ పార్కు ప్రారంభించి రైతులతో కొంతసేపు ముఖాముఖిగా మాట్లాడుతారని అబద్ధం చెప్పారు. అదే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## వ్యాధిల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాకవరపాలెం ఆగస్టు 11 ప్రభాతవార్త**



ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో ప్రజలు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పీహెచ్ సి వైద్యాధికారి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం మండలంలో రామన్నపాలెంలో రోగాలు అధికంగా ఉండడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో రామన్నపాలెం గ్రామంలోని ప్రతి ఇంటికి సర్వే చేసి స్థానికుల సమక్షంలో లార్వాను గుర్తించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాలు పడుతున్న తరుణంలో పారిశుధ్యం లోపించి, రోగాలు ప్రభులే ప్రమాదం ఉందని ప్రజలను హెచ్చరించారు. రెండు రోజులకు మించి జ్వరం వస్తుంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం మలేరియా సబ్ యూనిట్ అధికారి నేతల రమణ, పి హెచ్ ఎన్ సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్ రావు, హెల్త్అసిస్టెంట్ శివ, ఎం ఎల్ హెచ్ పిలు, పంచాయతీ కార్యదర్శి, అధిక సంఖ్యలో ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయండి

### - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా

**అగనంపూడి, ప్రభాతవార్త**



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారు. సోమవారం అగనంపూడి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి అంచలంచెలుగా ఎదుగుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి కమిటీ హాస్పిటల్ రోగులకు సేవ చేసేందుకు మంచి అవకాశం అని, హాస్పిటల్ అభివృద్ధికి ఎలాంటి సలహాలు ఇచ్చి బాగుంటాదని వాటికి అనుగుణంగా పనిచేయాలని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో హాస్పిటల్ అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తన కృషి ఉంటుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా హాస్పిటల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్లుగా దాసరి త్రినాథ్, కోసూరు తాతారావు, డొక్కా రమేష్, గజ్జల రవణమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ గోపాలకృష్ణ, ఏవో రవి రాజు, నర్సింగ్ సూపర్డెంట్ హేమ లక్ష్మీ, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, ఇ ల్లపు వరలక్ష్మి ప్రసాదు, గాజువాక టిడిపి ఇన్చార్జి ప్రసాదల శ్రీను కూటమి వార్డు అధ్యక్షులు కర్రీ దశంద్ర, గవర సోమశేఖర్, మేడిశెట్టి విజయ్, కారణం జగదీష్, సీనియర్ టిడిపి నాయకులు కరణం సత్యారావు, బలిరెడ్డి సత్యనారాయణ , కొర్రయి నాగార్జున రావు, గంగరాజు, అండి బోయిన బోన మంగరాజు, చందు రమేష్, పలక అచ్చుత్, ముచిరాజు, ఎదురు గౌరీ, దుల్లచల్లారావ్, గొల్లవిల్లి వెంకటరావు, సింగిడి సింహాచలం, జనసేన నాయకులు దుల్ల రామా నాయుడు, కరణం కనకారావు, గంధం వెంకటరావు, కరణం పెంటారావు, నార పిన్ని అప్పలరాజు, మహిళలు గొల్లవిల్లి గంగాభవాని, పద్మ, అనేకమంది సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్‌లో ముగిసిన అంతరాష్ట్ర ఖోఖో పోటీలు

**పాయకరావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**

స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు మూడు రోజులుగా నిర్వహిస్తున్న సిబిఎస్ఈ క్లస్టర్7 తెలుగు రాష్ట్రాల బాల బాలికల క్రీడల పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ఉత్సవంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, అంతరాష్ట్ర ఖో ఖో ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 180 కి పైగా జట్లు, 2000 మంది క్రీడాకారులు ఈ పోటీలనందు ఎంతో ఉత్సాహం గా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు చదివితేనే తెలివైన వారు కాదు,లేదంటే తెలివి తక్కువ వారు కాదన్నారు. 3 రోజుల నుండి సుదూర ప్రాంతాల నుండి గెలుపే లక్ష్యంగా ఆడి గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిత్యం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. క్రీడలకు చదువుతో పాటుగా ప్రాధాన్యమిస్తున్న ఈ విద్యార్థిలు మంచి శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ధైర్యం పొందడమే కాకుండా గెలుపు ఓటమిలను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ పోటీల నందు ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో సిబిఎస్ఈ పరిశీలకులు సిహెచ్.ఎల్.ఎమ్ శ్రీనివాస్, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎమ్. అపర్ణ, వివిధ ప్రాంతాలనుండి హాజరైన విద్యార్థులు, కోచ్ లు, మేనేజర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విజేతల వివరాలు: అండర్ 19 బాలికల విభాగంలో ప్రథమ స్థానం : సిస్టర్ నివేదిత స్కూల్, హైదరాబాద్. ద్వితీయ స్థానం : వెరిటాస్ సైనిక్ స్కూల్, తిరుపతి. అండర్ 19 బాలుర విభాగంలో ప్రథమ స్థానం: వెరిటాస్ సైనిక్ స్కూల్, తిరుపతి. ద్వితీయ స్థానం: ఫార్చ్యూన్ బటర్ఫ్లై స్కూల్, మహబూబ్ నగర్. అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట. ద్వితీయ స్థానం: మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అనంతపూర్. అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట ద్వితీయ స్థానం: ఎకార్డ్ స్కూల్, తిరుపతి. అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ స్థానం: హీల్ స్కూల్, నరసింగపాలెం,కృష్ణా జిల్లా ద్వితీయ స్థానం : సూర్యా అకాడమీ స్కూల్, హైదరాబాద్. అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపే టద్వితీయ స్థానం :ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్, మెహబూబ్ నగర్.






## సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత

**అనకాపల్లి, ఆగస్ట్ 11, ప్రభాతవార్త**



మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఈనెల 27వ తేదీ జరిగే వినాయక చవితి సందర్భంగా అందరూ శుద్ధమైన మట్టితో చేసినటువంటి ప్రకృతి సిద్ధమైన హిందూ సాంప్రదాయాలు ఉట్టి పడే వినాయక చవితిని అత్యంత ఆనందోత్సవాలతో జరుపుకుందామని ఆయన అన్నారు. గణపతి చవితికి వేల సంఖ్యలో గణపతి మట్టి గణపతి విగ్రహాలను వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ దానికి అనుబంధంగా 26 వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా ప్రజలకు మట్టి ప్రతిమలు అందజేయడం అభినందనీయమని, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ వినాయక చవితికి నిమజ్జనోత్సవ కార్యక్రమాలకు ఏ ఆటంకం కలగకుండా చూడాలని వినతి పత్రం ద్వారా శాసనసభ్యులను కోరారు. అనంతరం కొణతాల రామకృష్ణ స్పందిస్తూ గణపతి నిమజ్జనోత్సవ కార్యక్రమానికి ఏ ఆటంకం కలగకుండా సంబంధిత అధికారులకు పోలీస్ శాఖ వారికి చూడాలని ఆదేశించారు. అనంతరం వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి వెంకటేశ్వర స్వామి కళ్యాణ లడ్డును శాసన సభ్యులు కొణతాల రామకృష్ణకి అందించిరి. ఈ కార్యక్రమంలో కమిటీ నేతలు వేగి. మోహన్ కార్తీక్ పీలా గొల్లబాబు, చదరం నాగేశ్వరరావు, అప్పికొండ గణేష్, దాడి బుజ్జి బర్నికాన రమణ బాబు, కసిరెడ్డి వాసు వనం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటాం

**కశింకోట, ఆగస్టు 11, ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై అధిక లోడుతో వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటాం అని కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు.సోమవారం రాత్రి మండలంలోని కన్నూరుపాలెం చెక్ పోస్ట్ వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంవిమ్ కాశీవిశ్వనాథ్‌తో కలసి అల్లు స్వామి నాయుడు ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, సిబ్బంది కలసి వాహనాలను తనిఖీ చేశారు.ఈ క్రమంలో 45 వాహనాలను తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను అధిక లోడుతో నడిపితే మోటారు వెహకల్స్ రూల్ ప్రకారం చర్యలు చేపడతామని,భారీ చలాన్లు విధిస్తామని హెచ్చరించారు. ఇంకా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ అల్లు స్వామి నాయుడు సూచించారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి పెద్దపీటవేసిన సీఎం చంద్రబాబు

### - మాజీ జీసీసీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్

**చింతపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీటవేశారని మాజీ జీసీసీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్ అన్నారు. సోమ వారం తాజంగి గ్రామ పంచాయతీ కేంద్రలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి గిరిజన ప్రాంత అభివృద్ధికి తన ప్రణాళికను స్ప ష్టం చేశారన్నారు. ప్రతి గిరిజనుడు ఆర్థికంగా బలపడేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలతులోకి తీసుకొస్తున్నారన్నారు. గిరిజ నులు పండిస్తున్న కాఫీకి ఆయన ప్రపంచ స్థాయిలోనే ప్రత్యేక బ్రాండింగ్ తీసుకొచ్చారన్నారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగుకి ఆయన నిధులు కేటాయించారన్నారు. అర్హులం దరికీ పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి తారు రోడ్లు, రక్షిత మంచి నీటి పథకాలు నిర్మాణానికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీలకు శతశాతం ఉద్యోగాలు కల్పించేందుకు నాడు జీవో నంబరు3 తీసుకొచ్చింది చంద్రబాబేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఈజీవోను దేశ అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోగా జీవో నంబరు3ను పునరుద్ధరణకు కనీస చర్యలు తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక జీవోను తీసుకొస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. న్యాయస్థానాలు జీవోని రద్దుచేయకుండగా పక్కాగా చట్టబద్ధ కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించ డంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకుల ఆర్థరహిత ఆసత్య ప్రచారాలను విడిచిపెట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బేరా సత్యనారాయణ, కిముడు లక్ష్మయ్య, శ్యాంసుందర్, పార్వతి, పొంగి రామారావు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 8/11/2025 11:35 PM Page 1



## నగరంలో ఈట్ రైట్ క్యాంపైన్ ప్రారంభం

**- అమలుకు 16 షి టీమ్స్ సిద్ధం - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త**
విశాఖ నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కొరకు జీవీఎంసీ ఈట్ రైట్ క్యాంపైన్ ప్రారంభించి వాటి అమలుకు 16 ప్రత్యేక షి టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్) లను ఏర్పాటు చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నగరంలో హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించకపోవడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, పలు ఆహార పదార్థాల్లో హానికరమైన రసాయనాలు వినియోగించడం వలన క్యాన్సరు, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి జోన్ కు రెండు"షి" టీములను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ టీమ్ లో సహాయ వైద్యాధికారి, శానిటేషన్ సూపర్వైజర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, సచివాలయం శానిటరీ కార్యదర్శి తో పాటు సచివాలయం మహిళా పోలీసు ఒక బృందం గా ఉంటారని తెలిపారు. వీరు ప్రతిరోజు కనీసం రెండు లేదా మూడు ఆహారం విక్రయించే కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి వారు వినియోగించే ఆహార పదార్థాలతో పాటు ముడి సరుకులు నాణ్యత, వంటశాల పరిశుభ్రతలను పరిశీలిస్తారని, పర్యావరణ పరిరక్షణ కొరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున వారు నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా"షి" టీమ్ లు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ టీమ్ లు మొదటిసారిగా ఆహార పదార్థాలు నాణ్యత, పరిశుభ్రత మొదలైనవి ఆహార తయారు చేసే నిర్వహణకు అవగాహన కల్పిస్తారని, తరచుగా ఆహార నాణ్యత పరిశుభ్రత పాటించని వారికి అపరాద రుసుము వసూలు చేస్తారని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం జోన్ కు రెండు టీమ్ లు ఉన్నాయని అవసరమైతే 32 టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి జోన్ కు నాలుగు చొప్పున కేటాయిస్తామన్నారు. అందుకు ఆహార ఉత్పత్తి చేసే సంస్థలు, ప్రజలు విశాఖను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కమిషనర్ తెలిపారు.

## ఘనంగా గర్జన ఆత్మీయ కలయిక

**- రెండు రాష్ట్రాల నుండి పాల్గొన్న 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



హైదరాబాద్ యూసఫ్ గూడ పోలీస్ లైన్స్ లో వున్న ఆనాటి గ్రే హౌండ్స్ కార్యాలయం వద్ద గర్జన ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రల నుండి సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిధి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ( డీజీ., ఫైర్ సర్వీస్) మాది రెడ్డి ప్రతాప్ హాజరయ్యారు. ఈ సభ లో విశాఖ సిటీ లో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి కరతాళ ధ్వనుల మధ్య తెలియజేశారు.. ఈ కార్యక్రమాలు విశాఖ హోంగార్డ్స్ ఆర్ ఐ దాడి కోటిబాబు పాల్గొన్నారు



## విస్తృతంగా జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్

*- నగరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ*
*దిశగా జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ*
*- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్*

**విశాఖపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త**
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, పార్కులు, రిజర్వ్ ప్రదేశాలు, ఇతర ప్రజా ఆస్తులు, ప్రజా ప్రాజెక్టులు, పట్టణ ప్రణాళిక, ప్రజా



సౌకర్యాల కోసం అత్యంత ముఖ్యమైనవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత, ఆస్తులపై హక్కులు పూర్తిగా ప్రభుత్వం జీవీఎంసీ కి కలిగి ఉంటాయని, వాటిని ఆక్రమణకు గురిచేసినా, ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని, నగరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ దిశగా జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని విస్తృత పరుస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, అందుకు అందరూ సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.విశాఖ నగరంలో ప్రభుత్వ ఆస్తులు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా జీవీఎంసీ ఇప్పటికే "ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి నగరంలో ఆక్రమణకు గురైన ఆస్తులను ఖాళీ స్థలాలను కాపాడడం జరుగుచున్నదని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని మరింత విస్తృత పరిచి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో గల జెసిబి లు, ట్రక్కులు మరియు ఇతర భారీ యంత్రాలను కలిగిన యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లందరికీ ప్రభుత్వ /జివిఎంసి భూముల్లో అనధికార ప్రవేశం మరియు ఆక్రమణ పూర్తిగా నిషేధం అని, ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగునని మరొకసారి స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ విషయమై కొన్ని ప్రత్యేక విధులను జీవీఎంసీ పట్టణ ప్రణాళికా విభాగం ఎస్టేట్ అధికారికి అప్పగించడం అయినదని, అందరికీ కొన్ని సూచనలను కూడా ఈ పత్రికా ప్రకటన ద్వారా ఇవ్వడం జరుగుచున్నదని, ఈ సందర్భంగా కచ్చితంగా పాటించవలసిన సూచనలను కమిషనర్ తెలిపారు. ప్రవేశం నిషేధం: జీవీఎంసీ ఎస్టేట్ ఆఫీసర్ నుండి లి ఖితపూర్వక అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు, జివిఎంసి ఓపెన్ సైట్లు, పార్కులు, రిజర్వ్ ప్రదేశాలు మరియు ఇతర ప్రజా ఆస్తులలోకి వాహనాలైన జెసిబి, ట్రక్కు లేదా ఇతర భారీ యంత్రాలు ప్రవేశించరాదన్నారు. ఆక్రమణ నిషేధం: సరైన అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు లేదా జివిఎంసి భూములపై తాత్కాలిక/శాశ్వత నిర్మాణాలు చేయడం, వినియోగించడం లేదా ఆక్రమించడం చట్టవిరుద్ధమన్నారు. ఉల్లంఘన పరిణామాలు: ఈ సూచనలను పాటించకపోతే యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం, 1988 మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం, అలాగే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయన్నారు.ప్రజా ఆస్తుల సంరక్షణ, నగర అభివృద్ధి, హరిత ప్రదేశాల రక్షణ కొరకు ప్రజలు, జెసిబి, ట్రక్కు, భారీ యంత్రాల వాహనాల యజమానులు, డ్రైవర్లు, యూనియన్ నాయకులు అందరూ సహకరించాలన్నారు.

## కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను చింతపల్లిలో ఏర్పాటు చేయాలి

**చింతపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**
జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను చింతపల్లిలోనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని జడ్పిటిసి పోతురాజు బాలయ్య వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి, గూడెం, కొత్త వీధి, కొయ్యూరు ,జి.మాడుగుల మండలాలలో కాఫీ విలువగా పండుతుందన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను చింతపల్లిలో ఏర్పాటు చేయడానికి ఈ ప్రాంతం చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. యూనిట్లు పెట్టడానికి స్థలము అభ్యంతరం చూపిస్తే చింతపల్లిలో కాఫీ నెట్టు పెట్టడానికి ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయి అన్నారు. అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న చింతపల్లి ప్రాంతంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ని పెట్టకుండా మైదాన



ప్రాంతమైన మాకవరం మండలంలో ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే జీవో నెంబర్ త్రీ పోయి ఉపాధి లేక గిరిజన యువతి యువకులు నిరుద్యోగంతో విలవిలలాడుతుంటే చిన్నచిన్న అవకాశాలు కూడా గిరిజన యువతకు దక్కకుండా కుటిన రాజకీయాలు చేస్తూ , ప్రతిదీ మైదాన ప్రాంతానికి తరలించుకుపోవడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని దుయ్యబట్టారు. గిరిజన యువతకు ఎటువంటి ఉపాధిని దక్కనివ్వకుండా, తన ఇలా కాలు కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టుకోవడానికి శాసనసభాపతి కుయుక్తులు పన్నారని అందులో భాగంగానే ఈ యూనిట్ను మాకవరపాలెం మండలం శెట్టిపల్లి లో పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. ఆదివాసి దినోత్సవం నాడు సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వక్చువల్ గా ప్రారంభం చేసినట్టు వార్తలు వచ్చాయన్నారు. ఇక్కడున్న అధికారులు కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిసిసి ఎండి మరియు మిగతా ఉన్నతాధికారులు విరివిగా కాపీ పండే ప్రాంతంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పెడితే ఈ ప్రాంత రైతాంగానికి నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా చాలామంది గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడంలో విఫలం అయ్యారని ఎదవ చేశారు. దీనిని యావత్ గిరిజన సమాజం ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారు. గిరిజనులకు అందవలసిన చిన్నపాటి అవకాశాలు కూడా దక్కకుండా రాజకీయ ముసుగులో కొంతమంది నాయకులు మైదాన ప్రాంతాలకు తరలించుకుపోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. దీనికి మన్య ప్రాంతంలో ఉన్న మేధావులు నిరుద్యోగ యువత రైతాంగం ఉద్యోగ ఉపాధ్యాయ అన్ని రాజకీయ పార్టీలు పెద్దలందరూ సమన్వయంతో కలిసి పోరాటం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు బొబ్బిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

**అరకులోయ, ఆగస్టు 11, ప్రభాతవార్త**




అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి గతుం బుజ్జిబాబు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను ప్రతి గిరిజనుడు వాడవాడలా పండగలా జరుపుకోవాలని అన్నారు. ఆదివాసులకు ఉన్న ప్రత్యేకమైన భాష, సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించవలసిన బాధ్యత ఈ తరానికి ఉందని చెప్పారు. తరాలు మారుతున్నా ఆదివాసుల స్థితిగతులు మారడం లేదని, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని పేర్కొన్నారు. భారత పౌరులుగా మన ఆదివాసి సాంప్రదాయాలు, పండగలు మరచిపోకూడదని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ప్రతి ఒక్కరు విద్యావంతులుగా మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకూడదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ కళాశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థినుల నైపుణ్యాలు వెలికితీతపై ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. కళాశాల మంజూరు కోసం అనేక పోరాటాలు చేసి, ప్రస్తుతం అద్భుతమైన విద్యాలయం నిర్మాణానికి సాయశక్తుల సహకారాన్ని అందించిన ఎస్ ఎఫ్ ఐ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివాసులకు ఉన్న హక్కులు, రిజర్వేషన్లు, భాషా, సాంస్కృతి వివిధ కళలను రక్షించాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు పాంగి రామన్న, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, కళాశాల లెక్చరర్స్ బి. శుభన్ , ధర్మరాయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు చింతపల్లిలో పర్యటన

**చింతపల్లి. ఆగస్టు 11, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆగస్టు 12వ తేదీ(నేడు) మంగళవారం ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు చింతపల్లిలో పర్యటిస్తున్నట్లు అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య తెలిపారు. పంచకర్ల రమేష్ బాబు పర్యటన ఏర్పాట్లపై ఆయన సోమవారం చింతపల్లిలో జనసేన పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జన సైనికులు జయప్రదం చేయాలని తెలిపారు. నేడు డిగ్రీ కాలేజ్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉల్లి సీతారాం, గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు, బుజ్జి బాబు,పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, వసుపరి ప్రసాద్, సుర్ల వీరేంద్ర, త్రిమూర్తులు,చింతపల్లి,గూడెం కొత్త వీధి మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖసిటీ పోలీస్‌కమిషనర్ పీజిఆర్‌ఎస్‌కు 105 ఫిర్యాదులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**




విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయి.. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు.స్వయంగా ఫిర్యాదిదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.



## నులిపురుగులు వల్ల జరిగే నష్టాలపై తెలియజేయాలి..

**రాజవొమ్మంగి, అగస్టు 11, ప్రభాతవార్త**



మంగళవారం జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల జరిగే నష్టాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ముందుగా వివరించాలని రాజవొమ్మంగి పి. హెచ్. సి హెచ్. వి. అప్పలనర్స అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన విద్య, వైద్య, ఐసీడియస్ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. హెచ్. వి. అప్పలనర్స మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఏర్పడితే ఆకలి మందగించి రక్తహీనత సమస్య ఏర్పడి తెల్లగా పాలిపోవడం జరుగుతుందన్నారు. 1 నుండి 2 సం. లోపు వారికి ఆల్బెండజల్ మాత్ర అర ముక్క (200 యం. జి)ను వేడి నీటిలో మాత్రను పొడిలా చేసి పట్టించాలన్నారు. 2..19 సం. వారికి ఒక మాత్ర (400 యం. జి) వేయించాలన్నారు. మాత్రవేసే సమయంలో త్రాగునీరు దగ్గర ఉండాలన్నారు. అగస్టు 20 తేదీన మాత్రలు వేసుకొని వారికి వేయించడం జరుగుతుందని అప్పలనర్స వెల్లడించారు. ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ మూడు పిహెచ్. సి లు పరిధిలో 102 అంగన్వాడీ కేంద్రాల్లో 1,603 చిన్నారులు, 99 అన్ని స్థాయి పాఠశాలల్లో 6, 741 మంది విద్యార్థులు, బయట 88 మంది ఉన్నారని, వారందరికీ మాత్రలు వేయడానికి ఐక్యంగా పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ కె. వి. వి. సత్యనారాయణదొర, సి. డి. పి. ఓ సుజాత, సూపర్ వైజర్ వీరయ్యమ్మ, సి. హెచ్. ఓ పద్మావతి, యం.పి.హెచ్. ఇ.ఓ. గొడుగు నాగవాసు, హెల్త్ ఏడ్యూకేటర్ పి. సత్యవతి, హెచ్.విలు అప్పలనర్స రమాబాయి, రమణ, అంగన్వాడీ వర్కర్స్, ఆశలు, ఏ. ఎన్. యం. లు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పరీక్షలను యం.ఇ.ఓలు తనిఖీలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 11, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి అల్లూరి సీతారామ రాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి ప్రారంభమయిన ఎఫ్. ఏ 1 పరీక్షలను రాజవొమ్మంగి మండల విద్యాధికారులు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి లు పరిశీలించారు. యం. ఇ. ఓ. కె.వి. వి. సత్యనారాయణదొర మాట్లాడుతూ మండలంలో 98 ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రవేటు పాఠశాలలు కలిపి 100 పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ 5, 400 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎఫ్. ఏ. 1 పరీక్షలను అసెస్ మెంట్ బుక్ లో జవాబులను వ్రాయాల్సి ఉంటుందన్నారు. ఓ యం. ఆర్ షీట్ కూడా అసెస్మెంట్ బుక్ లో ఉంటుందన్నారు. 14 తేదీ వరకూ ఈ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. ప్రతీ విద్యార్థి జవాబులను వ్రాసిన అసెస్ మెంట్ బుక్ ను ప్రతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కానింగ్ చేసి హెచ్. యం లాగిన్ అప్ లోడ్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, సిఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీఎం జన్ మాన్ లబ్ధిదారులకు టెక్నికల్ శాపం..!

**- పునాదులు నిర్మించుకున్నప్పటికీ జమ కాని సొమ్ము**

**కొయ్యూరు ఆగస్టు11 ప్రభాతవార్త**



పీఎం జన్ మాన్ పథక హౌసింగ్ లబ్ధిదారులకు టెక్నికల్ శాపం వెంటాడడంతో వీరు పునాదులు నిర్మించుకుని నెలలు గడుస్తున్నప్పటికీ వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 230 మంది లబ్ధిదారులు పీఎం జన్మన్ పథకంలో భాగంగా పక్కా ఇళ్ళు నిర్మించుకునేందుకు ఇప్పటికే హౌసింగ్ శాఖ నిబంధనల ప్రకారం పునాదులు నిర్మాణం పూర్తి చేశారు. అయితే వీరిలో సుమారు 90 మంది పీఎం జగన్ హౌసింగ్ లబ్ధిదారులకు వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. ఈ విషయమై హౌసింగ్ అధికారి గోవిందు ను వివరణ కోరగా 230 మంది లబ్ధిదారులకు గాను 90 మంది లబ్ధిదారుల పేర్లు టెక్నికల్ సమస్యతో డిస్ప్లే కావడం లేదని, ఈ కారణం తోనే వారికి పేమెంట్లు నిలిచిపోయాయని, ఈ సమస్యను ఉన్నతాధికారులకు విన్నవించామని వివరించారు. కాగా పునాదులు నిర్మించుకున్న తమకు త్వరితగతిన పేమెంట్లు అందజేయాలని ఇటీవల కొంతమంది లబ్ధిదారులు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. తొలిదశ పేమెంట్లు తమకు అందజేస్తే, తాము త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటామని లబ్ధిదారులు కోరుతున్నారు.

## అధికారుల మెప్పుకోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య**
**జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ**

**పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**



అధికారుల మెప్పు కోసం. ఏకలవ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం లబ్బూరు గ్రామ సమీపంలో అసంపూర్తిగా ఉన్న ఏకలవ్య పాఠశాల భవనాలలోకి పిల్లలను పెదబయలు నుంచి తరలించవద్దని విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు అరికాలు చుట్టు ప్రాధేయపడుతున్న అధికారుల మెప్పు కోసం విద్యార్థిని విద్యార్థులకు తరలించే ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారని తల్లితండ్రుల గోడు వినకుండా విద్యార్థుల సంక్షేమం, రక్షణ చూడకుండా విద్యార్థులను తరలిస్తే ఏ విద్యార్థికైనా జరగరానిది ఏమి జరిగినా పూర్తి బాధ్యత అక్కడ స్కూల్ యాజమాన్యం అధికారులదేనని వారు హెచ్చరించారు. గతవారం క్రితం పేరెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశా ల ప్రిన్సిపాల్, మరియు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలసి విన్నవించడం జరిగిందని. భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరుగుతున్న తమ పిల్లలను అక్కడ పంపించాలని అధికారులను కోరగా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ భవనాలు పూర్తయిన తర్వాతనే స్కూల్ పిల్లలను తరలించాలని చెప్పిన అది వినకుండా స్కూల్ యాజమాన్యం అసంపూర్తి భవనాలు, బిల్డింగ్స్ పూర్తిస్థాయిలో కాకుండానే విద్యార్థులను తరలించే ప్రక్రియ మానుకోవాలని విద్యార్థులకు ఏం జరిగినా పూర్తి బాధ్యత స్కూల్ యజమాన్యమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని వారు డిమాండ్ చేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## అవయవ దానాలతో ఆదర్శంగా నిలవాలి : చీపురుపల్లి సిఐ శంకర్రావు



చీపురుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని అవయవ దానాలతో అందరికీ ఆదర్శంగా నిలవాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి కి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బీవీ గోవిందరాజులు ఆధ్వర్యంలో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సమీపంలో నేత్ర అవయవ దాన ఆవశ్యకతపై స్థానిక సత్య రామ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి, శంకరరావు సమక్షంలో నేత్రదాన ఉద్యమకర్త మరియు చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గోవిందరాజులుకి సుమారు 56 విద్యార్థిని విద్యార్థులు అంగీకర పత్రాలను అందజేశారు. సత్యరామ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ పిఒ ముకుందరావు, లక్ష్మణరావు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి.. వ్యవసాయ శాఖ ఏడిఎన్ కోటేశ్వరరావు

చీపురుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం పైన ప్రతి ఒక రైతు దృష్టి సారించే విధంగా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ ఏడిఎన్ కోటేశ్వరరావు సోమవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో చీపురుపల్లి గరివిడి, మెరక ముడిదం గుర్ల, నెల్లిమర్ల మండలాలకు సంబంధించిన రైతు సేవ కేంద్రాల వ్యవసాయ శాఖ సహాయకులకు ఈనెల 11, 12, 13 తారీకులలో శిక్షణ తరగతులను ప్రారంభించారు.. ఆర్టిఎల్ ప్రకాష్ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యక, ప్రకృతి వ్యవసాయం ఉపయోగం, ప్రకృతి వ్యవసాయంలో దిగుబడిలు గురించి అలాగే 9 సార్వత్రిక సూత్రాలు గురించి శిక్షణ ఇచ్చారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనందరావు, అడిషనల్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వామి నాయుడు, చీపురుపల్లి వ్యవసాయ శాఖ అధికారిని సూర్యకుమారి, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం గొర్ల నెల్లిమర్ల మండలాల వ్యవసాయ శాఖ అధికారులు రైతు సేవా కేంద్రం అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ..

చీపురుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



హర్ ఘర్ తిరంగా కార్యక్రమములో భాగంగా సోమవారం చీపురుపల్లి డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది జాతీయ పతాకాలతో చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి నియోజకవర్గం మన్యం జిల్లాలో కలపండి..

బొబ్బిలి, ఆగస్టు 11, ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గం పార్వతిపురం మన్యం జిల్లాలో విలీనం చేయాలని బొబ్బిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఆనంద్ కుమార్, ఆర్.ప్రసాదు కోరారు. సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర నియోజకవర్గాల పునర్విభజన జరుగుతున్న తరిమెల ప్రభుత్వం బొబ్బిలి నియోజకవర్గం పార్వతీపురం మన్యం జిల్లాలో చేర్చితే పరిపాలన సౌలభ్యం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు జిల్లా కలెక్టర్ మొదలగు అధికారులు దీనిపై దీర్ఘంగా ఆలోచించి పునర్విభజనకు సహకరించాలని కోరారు. బొబ్బిలి బార్ అసోసియేషన్ కార్యవర్గం సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాఊరిని ప్రభుత్వం అమ్మేసింది-గ్రీవిన్స్‌లో ఫిర్యాదు

శృంగవరపుకోట,ఆగస్టు11,ప్రభాతవార్త



మాఊరిని ప్రభుత్వం అమ్మేసిందని మాకు న్యాయం చేయాలని మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ దెప్పూరు గ్రామస్థులు సోమవారం గ్రీవిన్స్‌లో ఫిర్యాదు చేశారు.దెప్పూరు గ్రామంలోని సర్వే నంబర్ 146-4లో సుమారు 13 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇదే సర్వే నెంబర్‌లో 33 ఎకరాల భూమిని వారు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి గతంలో జగనన్న కాలనీ పేరుతో ఇల్లులు కూడా మంజూరయ్యాయి. ఇందులో గిరిజనులకు ఇల్లులు రిజిస్ట్రేషన్ చేస్తామంటూ గతంలో వన్ టైం సెటిల్‌మెంటు ద్వారా ప్రభుత్వం డబ్బులు కూడా కట్టించుకోవడం జరిగింది.కానీ వారు నివాసం ఉంటున్న ఇల్లులు జిందాల్ సంస్థకు రిజిస్ట్రేషన్ అయినట్లు వెలుగులోకి రావడంతో ఈవిషయం తెలుసుకున్న గిరిజనులు లబోదిబోమంటూ గ్రీవిన్స్ ద్వారా తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. ప్రభుత్వంతో పాటు జిందాల్ సంస్థ కూడా మాకు మోసం చేసిందని మాభూములు మాకు తిరిగి ఇప్పించాలని మాకు న్యాయం చేయాలని కోరుతూ గ్రీవిన్స్‌లో ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దెప్పూరు గిరిజనులు పాల్గొన్నారు.

## యోగా సాధకులకు బంగారు పతకాలు



శృంగవరపుకోట,ఆగస్టు11,ప్రభాతవార్త

ఎస్.కోట సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) సంస్థ యోగాలో బంగారు పథకాలు సాదించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెసానిక్ టెంపుల్లో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన్ చాంపియన్ 2025 పోటీల్లో సిమ్ సంస్థకు సంభందించి యోగా సాధకులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో బొబ్బిలి రామకృష్ణ, రేపాక సుజన, కొమ్మొజు సంతోషిదేవి, ఎ.ప్రభాష్ మంచి ప్రతిభను నిరూపించుకుని బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సీతం కళాశాల సిఇవో వై.ఎస్.ఏ.ఏ.పి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మజ్జి శశిభూషనణ్, జనరల్ సెక్రటరీ వి.వి.నరసింహామూర్తి, కాకినాడ జె.ఎన్.టి.యు.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్.సుధాదేవి,జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అరుణ కుమారి, ఎియిమ్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎ.ఇందుమణి,సిమ్ డైరెక్టర్ వై.విజయలక్ష్మిలు పాల్గొని బంగారు పథకాలు సాధించిన యోగా సాధకులకు బహుమతులను అందజేసి అభినందించారు.

## జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్లో పాచిపెంటకు 9 అవార్డులు



పాచిపెంట, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఏపీ స్టేట్ 36వ జూనియర్ ఇంటర్, డిస్ట్రిక్ట్ ఎత్తెలాటిక్స్ 20 25 సంవత్సరం గాను ఈ నెల 9 ,11 తేదీల్లో చీరాలలో నిర్వహించిన క్రీడల్లో అండర్ 20 రన్నింగ్ లోబాయ్స్ ప్రతిభ సాధించిన (మన్యం జిల్లా పార్వతీపురం) పాచిపెంట మండలం పాచిపెంట గ్రామానికి చెందిన పలువురు క్రీడాకారులకు ఆరు బంగారు పాటు రెండు సిల్వర్ మరియు బ్రాంజ్ పథకము సాధించిన క్రీడాకారులకు స్థానిక,కోచ్ నేతేటి శేఖరు మరియు పలువురు క్రీడాకారులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. పథకాలు సాధించిన వారు క్రీడాకారులు బి.సాయి 1000, 500, మీటర్లలో రన్నింగ్‌లో మొదటి స్థానం సాధించి, 4.400 రిలేలో మొదటి స్థానాలు, సాధించి బంగారు పథకాలు అందుకున్నారు. అలాగే వి సతీష్ వెయ్యి మీటర్స్ రన్నింగ్‌లో రెండవ స్థానం సాధించి వెండి పథకం లభించింది. అదేవిధంగా ఎం హరీష్ 1500, 3000 మీటర్లు రన్నింగ్‌లో మొదటి స్థానం సాధించి బంగారు పథకాన్ని సాధించారు అలాగే 4.400 రిలేలో మొదటి స్థానం సాధించి బంగారు పతకాలని ఆయన సాధించారు. అండర్ 18 బాయ్స్‌లో బి .హరీష్ 5000 రేసులో వాక్‌లో ద్వితీయ స్థానం సాధించి వెండి పథకం సాధించారు. అండర్ 18లో గర్ల్స్ యు మా లక్ష్మి 1000 మీటర్లు రన్నింగ్లో మూడో స్థానం సాధించి బ్రాంజ్ పథకం సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు గ్రామస్తులు కోచ్ శేఖర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఏట ఎంతోమంది నిరుద్యోగ క్రీడాకారులకు 30 తర్ఫీజ్ ఇచ్చి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న శేఖర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు.

## మొరాయించిన మొబైల్ సేవలు

మక్కువ, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలో కోన, దబ్బగడ్డ గోపాలపురం, తూరుమామిడి బంగారు వలస పంచాయతీలకు గత మూడు రోజులుగా ఎియిర్టెల్ మొబైల్ నెట్ సర్వీసులు పనిచేయక పోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటీవల మొబైల్ సేవలు కూడా నిలిచిపోయిన అనంతరం ఈసారి నెట్ సేవలు లభించకపోవడంతో వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత నెట్వర్క్ అధికారులు స్పందించి ప్రజలకు సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. సేవలను పునరుద్ధరించని ఎడల వేరే నెట్వర్క్ లోకి మారక తప్పని పరిస్థితిని వారంతా ఆవేదన చెందుతున్నారు.

## మన్యం జిల్లా ఎరుకుల కులం సేవా సంఘ కమిటీ జిల్లా అధ్యక్షునిగా మరిశర్ల సత్యం

బలిజిపేట ఆగస్టు 11 ప్రభాతవార్త



బలిజ పేట మండలం వెంగాపురం గ్రామానికి చెందిన ఏరుకుల కులానికి చెందిన మరిచర్ల సత్యం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏరుకుల కులం సేవ సంఘం అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు విలేకరుల సమా వేశంలో తెలియజేశారు. ఆదివారం పార్వతీపురంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో జిల్లా 11 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో ఎం.సత్యం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కొని తీర్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల కులం సేవా కమిటీ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాస గేదెల లక్ష్మణ గేదెల సత్తిబాబు సూర్యనారాయణ సన్యాసిరావు పద్మావతి సత్యవతి మరియు ఇతర నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బండ్ జోల్ మాత్రలు వేసుకోవాలి



దత్తిరాజేరు ఆగస్టు 11 ప్రభాతవార్త

నులిపురుగుల నివారణ కొరకు ఆల్బండ్ జోల్ మాత్రలు వేయించాలని కే కోత్తవలస వైద్యులు డాక్టర్ రఘు అన్నారు. కే కొత్తవలస పిహెచ్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో మరియు ప్రతి అంగన్వాడి సెంటర్లో స్కూలు, కాలేజీ చదివిన పిల్లలందరికీ ఆల్బండ్ జోల్ టాబ్లెట్లు వేయించాలన్నారు 24 16 మంది విద్యార్థులకు లక్ష్యంగా వేయడం జరుగుతుందన్నారు. చేతుల శుభ్రత గురించి నులిపురుగుల నివారణ గురించి విద్యార్థులకు టీచర్లకు అవగాహన కల్పించారు. సిహెచ్ ఓ మురళి హెల్త్ ఎడ్యుకేటెడ్ గిరిబాబు హెచ్.వి.లక్ష్మి ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పెన్షన్‌కి నోసుకోని వికలాంగురాలు రాధా కుమారి

బలిజిపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



బలిజిపేట మండలం తుమరాడ గ్రామానికి చెందిన మడక రాధాకుమారి పుట్టుకతోనే అంగవైకల్యం పుట్టడంతో శాపంగా మారిన వైవిధ్యం జిల్లా వైద్య అధికారులు మడక రాదాకు 90% అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం జారీ చేశారు అయినప్పటికీ ఆమె అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నాకు పెన్షన్ మంజూరు చేయించండి అని ఎన్నిసార్లు మొరపెట్టు కొన్నది అయినా ఇప్పటికీ కూడా పెన్షన్ రాకపోవడం గమనార్హం ప్రభుత్వాలు మారుతున్నాయి ప్రజాప్రతినిధులు పాలకులు మారుతున్నారు. కాని ఇలాంటి వికలాంగు గుర్తించలేదని ఇప్పటికైనా అధికారులకు ప్రజాప్రతినిధులకు ఇలాంటి అంగవైకల్ ఉన్నట్టే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరుకుంటున్నాను.

## రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం: కురుపాంలో విజయోత్సవ ర్యాలీ

కురుపాం, ఆగస్టు 11,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వము రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాంలో అన్నదాత సుఖీభవ విజయోత్స ఆలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మొదటగా మూలిగూడ సెంటర్ నుంచి కురుపాం పిఎసిఎస్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ట్రాక్టర్‌ని నడిపిస్తూ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీరేంద్ర దేవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ప్రకారం ఒక్కటిగా నెరవేరుస్తున్నారని ఆయన రైతు పక్షపాతి అని రైతు సంక్షేమ కోసమే అని పాట పడుతున్నారని అన్నారు.

### పిఎసిఎస్ అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేసిన కిషోర్ కుమార్

కురుపాం పిఎసిఎస్ అధ్యక్షుడుగా డొల్లు కిషోర్ కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. సత్యన్నారాయణ, సూర్యనారాయణ ఇద్దరు ప్రమాణస్వీకారం చేశారు. ఆయనచే ఎమ్మెల్యే మొదట సంతకం చేయించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్, ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి, ట్రైకర్ డైరెక్టర్ లావణ్య, కాపు సంక్షేమ డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, అన్ని మండల పార్టీ కన్వీనర్లు, మాజీ ఎఎంసి అధ్యక్షుడు రంజిత్ కుమార్, అరుకు పార్లమెంట్ వ్యవసాయ అధ్యక్షుడు రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ భవనం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, ఆగస్ట్11 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్‌కి సమీపంలో అన్న క్యాంటీన్ కొరకు సోమవారం ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. అన్న క్యాంటీన్ పూర్తయితే నియోజకవర్గ కేంద్రానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలు తక్కువ ఖర్చుతో భోజనం చేయవచ్చని అన్నారు. నాలుగు నెలల్లో అన్న క్యాంటీన్ ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, ఆగస్టు 11, ప్రభాతవార్త

రాష్ట్రంలోని తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన మరుక్షణమే తమ ప్రభుత్వం నాలుగు వేలు పింఛన్ అందజేసిందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా ఏడాదిలో అమలు చేశామన్నారు. ఇంకా ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి అమల్లోకి వస్తుందని అన్నారు. ఇలా దశలు వారీగా హామీలన్నీ అమలు చేసే విధంగా ప్రభుత్వము చర్యలు చేపడుతుందన్నారు. అభివృద్ధి వైపు కూడా రాష్ట్రం పరుగులు తీస్తుందన్నారు.

### రైతు బజారు ఏర్పాటుకు చర్యలు

గజపతినగరంలో రైతు బజార్ ఏర్పాటుకు చురుగ్గా చర్యలు చేపడుతున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గజపతినగరం పట్టణ సుందరీకరణకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. గజపతినగరం మేజర్ పంచాయతీ పరిధిలోని హైవే ఆనుకొని ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, గంట్యాడ శ్రీదేవి, బండారు బాలాజీ, కొండపల్లి భాస్కర్ నాయుడు, వైకుంఠం ప్రదీప్ కుమార్ శ్రీర%శీ%రెడ్డి రాంకుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో వంటశాలను నిర్మించిన జోగారావు

బొబ్బిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త



మండలంలో గొయ్యికొండవలస మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్ఎం కే.జోగారావు ఘనంగా సత్కరించారు. సోమవారం కొయ్య కొండవలస మోడల్ ప్రైమరీ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న కే జాగారం తన సొంత డబ్బు రూ.20వేలతో వంటశాలను నిర్మించారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ రమేష్ కుమార్. జి.వాసు వంటశాలను ప్రారంభించి జోగారా మాస్టర్‌ను సాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.పోలి నాయుడు వై.పైడిరాజు కే.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పున్నపు రెడ్డి పేటలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ



గుర్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త

భారతదేశం అంతటా దేశభక్తిని పెంపొందించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్ గర్ తిరంగ్ కార్యక్రమం చేపట్టారని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు తెలిపారు. భాగంగా సోమవారం పున్నపరెడ్డిపేటలో ఎంపీపీ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ ఉత్సాహభరితంగా నిర్వహించామని తెలిపారు. కనక రాజు మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పేవిధంగా ఆగస్టు 15న ప్రతి పౌరుడు తమ ఇంటి పైన మువ్వన్నెల జెండా ఎగురవేయాలి అన్నారు.పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. గ్రామమంతా దేశభక్తి పొంగిపొర్లి నినాదాలతో గ్రామ వీధులన్నీ పులకరించి పోయాయని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్,జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు....ఎండుతున్న పొలాలు

గరివిడి ఆగస్టు,11 ప్రభాత వార్త



నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. వర్షాలు పడాల్సిన సమయంలో ఎండలు మండి పోతున్నాయి. వరుణుడు కరుణించక పోవడంతో రైతు కంట కన్నీరొలుకుతోంది. కళ్లెదుటే పచ్చని పంట పొలాలు ఎండిపోయే దుస్థితిలో రైతుల్లో దిగాలు చోటుచేసుకుంది. వరి నారు దశ దాటిన సమయంలోనే నీరు అందక పొలాలు ఎండిపోయే పరిస్థితి రావడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ప్రధానంగా తోటపల్లి కాలువలో నీరు ప్రవహించడం లేదు, వరుణుడు కరుణించడం లేదు. నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడం లేదు. ఈ స్థితిలో ఈ ప్రాంత రైతాంగం వరి పంటను ఆదిలోనే కోల్పోయే దయనీయ స్థితిని ఎదుర్కొనాల్సి వస్తోంది. అన్నదాతల మోములో దరహాసం తొంగిచూసే అవకాశం ఏర్పడుతుంది. పంటలు పుష్కలంగా పండే అవకాశం ఉంటుంది.

## అక్రమాలకు అడ్డులేదు.. చెరువు గర్భాలకు దిక్కులేదు



కోటబొమ్మాళి-ప్రభాతవార్త

మండలంలో ఆక్రములకు అడ్డు లేకుండా పోయింది. ఆక్రమణకు కాదేది అనర్హం అన్న చందాన ఎవరికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ బాగా వేసేస్తున్నారు. దీంతో ముఖ్యంగా చెరువులు, బందలు, కోనేరులు వంటివి కూడా నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఇటీవల కోటబొమ్మల పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 237/2లో సుమారు రెండు ఎకరాలు విస్తీర్ణంలో గల చిన్నాన్న కర్ర అనే చెరువు కబ్జాకు గురైంది. అంచెలంచెలుగా చెరువు ఆక్రమిస్తూ సురువు గర్భాన్ని ఇప్పుడు పూర్తిగా మట్టితో పూర్తి వేశారు. ఈ చెరువు కింద సుమారు 45 ఎకరాలు హాయ్ కొట్టు సాగవుతుండేది. ఇప్పుడు చెరువు పూర్తిగా నామరూపాలు లేకుండా పోవడంతో కింద రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంత భాగం వంశధార కాలువ ద్వారా వస్తున్న నీరు కలుస్తుండటంతో కొంత ఊరట కలుగుతుంది. అయితే మిగతా వర్షాధారం కావాల్సినా పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిపై ఇప్పటికే స్థానికుల కొంతమంది స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా అతి గోప్యంగా పరిశీలించిన అధికారులు ఇప్పటికే పనులు నిలుపుదల చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి ఆక్రములపై దృష్టి సాధించకపోతే రానున్న రోజుల్లో రైతుకు సాగునీరు కరువయ్యే పరిస్థితులు ఏర్పడనున్నాయి అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ అప్పలరాజు ను వివరణ కోరగా ఇటీవలే తన దృష్టికి వచ్చిందని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాకర్లవలస గిరిజనులపై 107 కేసులు

రామభద్రపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని మిర్తివలస పంచాయతీ కాకర్ల వలస గిరిజనులపై 107 బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తహసీల్దార్ అజా రఫీ జాన్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పనులకు ఆటంకం కలిగించడం, తరచూ ఆ ప్రాంతంలో వివాదాలు సృష్టించడంతో 25 మంది గిరిజనులపై ఈ కేసులు నమోదు చేశామని తెలిపారు. సుమారు వంద మీటర్లలోపు గుంపులుగా గుమిగూడినా, వివాదాలు సృష్టించినా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.గిరిజనులకు నోటీసులు పోలీసుల ద్వారా పంపించామని తెలిపారు.

## ప్రతీ రైతు ఈ- పంట నమోదు చేసుకోవాలి

రామభద్రపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త

వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రతీ రైతు రైతు సేవా కేంద్రాలో ఈ- పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ దీనివలన పెట్టుబడి సాయం, వడ్డీ రుణాలు, అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైత ఎలకు నష్టపరిహారం అందుతుందని తెలిపారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో 1780 హెక్టార్లలో వరి విస్తీర్ణం ఉండగా ఇప్పటికీ 510 హెక్టార్లలోనే ఉభాలు జరిగాయని తెలిపారు. ఇప్పటికే పెసర, మినుము విత్తనాల కోసం జాబితాలు సిద్ధం చేస్తున్నామన్నారు.

## సొసైటీ చైర్మన్‌గా మేడపురెడ్డి..



శృంగవరపుకోట,ఆగస్టు11,ప్రభాతవార్త

మండలంలోని కిల్తపాలెం పంచాయతీ కృష్ణమహంతిపురం సొసైటీ చైర్మన్‌గా మేడపురెడ్డి శ్రీనును నియమించారు. అలాగే త్రిసభ్య కమిటీ సభ్యులుగా ఐ.శ్రీనువాస రాజు, పి.రమణబాబులను నియమించారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో సొసైటీ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాల తేదీలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణలు ఖరారు చేస్తారని వారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార ఏర్పాట్లు జరగనున్నట్లు తెలిసింది.

## బైపాస్ రోడ్‌లో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

సాలూరు,ఆగస్ట్ 11 ప్రభాతవార్త



సాలూరు పట్టణ బైపాస్ రోడ్ పక్కన అరకు కిలోమీటర్ దూరంలో వేసిన చెత్త నుండి పొగ రావడంతో దీని గురించి వార్త దిన పత్రికలో వచ్చిన "ప్రయాణికులకు హెచ్చరిక - ఈ దారి ప్రమాద కరం అనే కథనానికి మున్సిపల్ కమీషనర్ రత్నకుమార్ స్పందించి వెంటనే చర్యలు తీసుకున్నారు. సోమవారం ఉదయం ఫైర్ సిబ్బంది ని రంగంలోకి దించి వాటర్ ట్యాంక్ ద్వారా మంటలను అదుపు చేశారు. వర్షాకాల ప్రభావంతో చెత్త వ్యర్థాలను పైన డంప్ చేయడం వీలుకాక బైపాస్ రోడ్డు పక్కన వేయడంతో కిందనుండి మంటలు ఏర్పడి పొగ రావడం జరిగిందని తెలిపారు. దీనివలన ఆ రోడ్డుగా వస్తున్న పాదాచారులు, వాహనచోదకలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే రాత్రి సమయంలో ప్రయాణించే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని వార్త దినపత్రిక హెచ్చరించడంతో హుటాహుటిన చర్యలు చేపట్టామని కమీషనర్ రత్నకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ప్రత్యేకంగా వార్త దినపత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

## పాము కాటుకి మహిళ మృతి



గరివిడి ఆగస్టు,11 ప్రభాతవార్త

స్థానిక బద్రి ప్రసాద్ కాలనీకి చెందిన వరదా సత్యవతి( 60)అనే మహిళ పాము కాటుకి గురై ప్రాణాలు కోల్పోయారు. ఆమెను ఆదివారం అర్ధరాత్రి పడుకునే సమయంలో పాము కాటువేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెనువెంటనే విజయనగరంలో ఒక ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృత్యువాత పడ్డారు. గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తవలసలో పోలీసుల" కార్డెన్ అండ్ సెర్చ్"

గజపతినగరం, ఆగస్టు11, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి 8 గంటల వరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ ఆధ్వర్యంలో సర్కిల్ పోలీస్ సిబ్బంది మండలంలోని ఎం.కొత్తవలస గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామంలో ఎటువంటి ఆయుధాలు దొరకలేదు. ఈ రకమైన సెర్చ్ కార్యక్రమంతో పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామానికి తరలి రావడంతో గ్రామస్తులు తొలిత ఆందోళన గురయ్యారు. ఆ తర్వాత పోలీసులు గ్రామస్తులను సమావేశపరిచి కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించడంతో ఊపిరి పీల్చుకున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు, సర్కిల్ పరిధిలోని పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందపడకల ఆసుపత్రిలో వైసీపీ అండ్ కోకు వైద్యం ఉచితం



సాలూరు, ఆగస్ట్ 11 ప్రభాతవార్త

గతంలో వైసీపీ సర్కార్‌లో ఉన్న డిప్యూటీ సీఎం రాజ న్నదొర వందపడకల ఆసుపత్రిలో ఎమ్మెల్సీ సంధ్యారాణి ఉచితంగా వైద్యం చేసుకోవచ్చన్నారని, ఇప్పుడు నేను చెప్తున్నాను రాజన్నదొర ఇంకా వైసీపీ బ్యాచ్ అందరూ ఈ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం పొందవచ్చునని మంత్రి సంధ్యారాణి కౌంటర్ ఇచ్చారు. ఆమె సోమవారం సాలూరు పట్టణంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల హాస్పిటల్ ను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. హాస్పటల్ సూపరిండెంట్ మీనాక్షి, నిమ్మది చిట్టి, పరమేసు, డాక్టర్లు, వైద్య సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవంను జయప్రదం చేయండి : ఎంపీడీవో

లక్కవరపుకోట, ఆగస్టు 11, ప్రభాతవార్త



మంగళవారం మండలంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవం జయప్రదం చేయాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో జరిగిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శరీరానికి అవసరమయ్యే శక్తిని హరించే నులిపురుగులు పొట్టలో ఉంటాయని అవి అధికంగా ఉంటే రక్తహీనత పొత్తి కడుకు నొప్పి వంటివి రావడం పిల్లలు ఎదుగుదలలో లోపాలు కనిపించడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది ఐసీడీఎస్ సూపర్ వైజర్లు ఎంఈఓ 2 శ్రీనివాసరావు పాల్గొన్నారు

## కందిపప్పు ఇప్పించరూ.. బీజేపీ వినతి



గజపతినగరం, ఆగస్టు 11, ప్రభాతవార్త

రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు, మంచి నూనె ఇప్పించాలని కోరుతూ మండల బిజెపి అధ్యక్షులు ఎం.భాస్కరరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్థానిక తహశీల్దార్ బొంతు రత్న కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. బహిరంగ మార్కెట్లో ఈ రెండు వస్తువులు అధిక ధరలు వల్ల పేద, బడుగు, బలహీన వర్గాలు ఇబ్బందులకు గురవుతున్నారని, సమస్యని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కే.తవుడు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## 15న ప్రతి ఇంటా మువ్వన్నెల రెపరెపలు -మంత్రి కొండపల్లి

విజయనగరం ఆగస్ట్ 11, ప్రభాతవార్త ప్రతినిధి



దేశభక్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యం లో కోట జంక్షన్ నుండి గంటస్తంభం వరకు జాతీయ పతాక ర్యాలీను ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యురాలు అదితి గజపతి రాజు, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, పర్యాటక అధికారి కుమార స్వామి, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

12-8P□g7exHMNWJQE.qxd:12-8P□g7exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



# క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్

## 650 పాయింట్లకే పంట రుణం
## మూడేళ్ల రికవరీ ట్రాక్ తప్పనిసరి
## రైతులకు మంజూరు కాని లోన్లు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. పంటల పెట్టుబడులకు అవసరమైన రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. నిబంధనల పేరుతో కొర్రి వేసి రుణాలు ఇవ్వకుండా బ్యాంకులను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంట రుణాలను మంజూరు చేయాలంటే సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. అందులో మంచి పాయింట్లు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు రైతాంగాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్త తున్నాయి. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 650 నుండి 700 పాయింట్లు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకు అధికా రులు చెబుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సిబిల్ స్కోర్‌తో ప్రధానంగా చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులు పంట రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తు న్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటు న్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలా మందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది.

దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయిం చుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతులపేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారం తా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదే విధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ,అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడి పోయింది.

దీంతో లక్ష లాదిమందిచిన్న,సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగాతేలారు. బంగారం తాక ట్టుపెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌పరిగణనలోకి తీసుకుంటుం డడంతో రైతుల్లో కలవరం మొదలైంది.

# "స్త్రీ శక్తి" మహిళ ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.స్త్రీ శక్తిపేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది. తిరుమల- తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది.

బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయానికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అలానే బస్టాండ్ లో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు. ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్చిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

# తెలంగాణలో బిజెపిని ఎవరు పట్టించుకుంటారు?

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు11,ప్రభాతవార్త:** బిజెపిది పైకి జాతీయవాదం లోపల అంతా మతతత్వం, అధికారతత్వమని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని ఈ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ఒక్క బిజెపి నాయకుడిని చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ దేశ రక్షణ కోసం మూడుసార్లు యుద్ధం చేసిన గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని ఆయన గుర్తుచేశారు. అమెరికాను కూడా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ లెక్క చేయలేదని వివరిం చారు. దేశమంతా యుద్ధం చేయండని మీ వెంట మేం ఉంటామంటే చేతులెత్తిసిన చరిత్ర మోడీదని అపహాస్యం చేశారు. ట్రంప్ చెప్పాడని యుద్ధం ఆపేసి దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని దుయ్యబట్టారు. తెలంగాణ బిసిలకు ఓ న్యాయం, బిహార్ బిసిలకు ఓ న్యాయమా, ఎందుకు గవర్నర్ న్యాయసమీక్షకు పంపారు రామచంద్రరావు ముందు తెలంగాణ బిసిలకు సమాధానం చెప్పు అని ఆయన ప్రశ్నించారు. రామచంద్రరావు ఎంత హడావిడి చేసినా తెలంగాణ ప్రజలు బిజెపి నమ్మరని ఆయన అన్నారు. కేంద్రంలో 400 సీట్లు గెలుస్తామని చివరకు 240 సీట్లకు పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. బిజెపి పని కేంద్రంలోనే అయిపోయింది ఇక తెలంగాణలో ఎవరు పట్టించుకోరని ఆయన అన్నారు.

# ప్రజాస్వామ్యానికి బ్యూరోక్రసీ కీలకం

## సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక అభ్యర్థులు: డిప్యూటీ సీఎం విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలనీ సూచించారు. హైదరాబాద్‌లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన 178 మందికి లక్ష రూపాయలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ వనరులు అతి ముఖ్యమైనవి, వాటిని సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారన్నారు. సివిల్స్ సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అలాగే సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయంతో పాటు, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మొదటి



సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా, వీరిలో 10 మంది సివిల్ సర్వీస్ కి ఎంపికయ్యారన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుందని తెలిపారు. నిబద్ధత సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సిఎండి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమాకు రూ.3,200 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివారజ్ చౌహాన్ దీనికి సంబంధించిన నిధులను సోమవారం విడుదల చేశారు. ఈ సారి మొత్తం రూ.3,200 కోట్లు 30 లక్షల మంది రైతులకు జమ చేస్తోంది. ఈపథకంలో అతిపెద్ద లబ్ధిదారులు మధ్యప్రదేశ్ రైతులే ఉన్నారు. వారికీ రూ.1,156 కోట్లు జమ చేసింది. అలాగే రాజస్థాన్ రైతులకు రూ.1,121 కోట్లు, ఛత్తీస్‌గఢ్ రైతులకు రూ.150 కోట్ల నిధులు విడుదలయ్యాయి. మిగతా రాష్ట్రాల రైతులకు కలిపి రూ.773 కోట్లు విడుదల చేసింది. కాగా వర్షాభావం, వరదలు, తుఫానులు, కరువు, తెగుళ్ల వంటి కారణాలతో పంటలు నష్టపోయినప్పుడు ఈ బీమా వర్తిస్తుంది. అంతేకాదు, పంట కోయగానే పొలంలో ఆరబెడుతున్న సమయంలో జరిగిన నష్టానికి కూడా ఈ పథకం రక్షణ ఇస్తుంది. అధికారులు నష్టాన్ని అంచనా వేసి, 15 రోజులలోపే క్లెయిమ్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఇక 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు వంటి కారణాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ఆదుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ పథకంలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. ఖరీఫ్ పంటలకు కేవలం రూ.2, రబీ పంటలకు రూ.1.5 , వాణిజ్య పంటలకు రూ.5 మాత్రమే. మిగతా ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తాయి. దీని వల్ల రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది.

# రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయి అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషనర్ పెద్దిరాజును ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటీషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపైనా పిటీషనర్ పెద్దిరాజు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. కాగా సోమవారం విచారణ సందర్భంగా పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ధర్మాసనం తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలుచేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ 4వారాలకు వాయిదా వేసింది.




సోమవారం ధర్నాచౌక్‌వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వివిధ బ్యాంకుల పెన్షనర్లు

# పెన్షన్ అప్‌డేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ నాయకులు డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** గత 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ అప్‌డేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ ఏ.పీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్‌బీఐ నుండి ఏ.రమేష్‌బాబు, సిండికేట్ బ్యాంకు నుంచి కే.సురేష్‌బాబు, ఇండియన్ బ్యాంకు నుంచి కే.సూర్యనారాయణమూర్తి, ఎస్‌బీహెచ్‌కు చెందిన ఎం.చక్రపాణి, రోహిణిరావు, ఉప్పు సుధాకర్, కెనరా బ్యాంక్ నుంచి సీఎస్‌ఆర్ ఆంజనేయులు, ఫెడరల్ బ్యాంకు నుంచి టివి సుబ్బారావు, సెంట్రల్ బ్యాంక్ నుంచి కే.మధుసూదన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ రిటైరయిన వారి కోసం 4.5 లక్షల కార్పస్ ఫండ్ అందుబాటులో ఉంది కాబట్టి, పెన్షన్ రెగ్యులేషన్ 35(1)లో పేర్కొన్న విధంగా పెన్షన్ అప్‌డేషన్ చేసినందువల్ల బ్యాంకులపై కానీ, ప్రభుత్వం పైన కానీ ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుననుసరించి, స్పెషల్ అలవెన్స్‌ను మూల వేతనంగా పరిగణించాలని, పదవీ విరమణ చేసిన వారి ఆరోగ్య భీమా ప్రీమియం మొత్తం బ్యాంకులే భరించాలని డిమాండ్ చేశారు.

# ఫీజు బకాయిలుచెల్లించలేని స్థితిలో ప్రభుత్వం:ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహదీపట్నం), ఆగస్టు 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయలు కూడా చెల్లించలేని అసమర్థ పాలన కొనసాగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఘాటుగా విమర్శించారు. ఇలాంటి అసమర్థ పాలన ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అన్నారు. సోమవారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రైవేటు యూనివర్సిటీలలో బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణలో 14.లక్షల మంది కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలు ఏకంగా రూ.6.వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద



వుతున్నా 20 రూపాయలు కూడా స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేయలే దన్నారు. బడ్జెట్ లో రూ.5.వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. స్కాలర్ షిప్‌లను విడుదల విద్యార్థులకు చదువుకునేందుకు ఉపయోగపడే ఈ స్కాలర్‌షిప్ విధానంను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్షల కోట్ల అప్పులు చేస్తూ, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎందుకు అప్పులు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20.నెలల చేయకపోతే లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్కారు స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మంజూరు చేయాలని, లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో విద్యార్థి సంఘం నాయకులు నందగో పాల్, మణికంఠ, శివ, ప్రీతం, నిఖిల్, ధనూష్‌తో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 14 నుండి ఖనిజ బ్లాకుల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ఖనిజాల బ్లాక్‌ల క్వారీ రీజుల మంజూరుకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ రెండో విడత వేలానికి ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 34 చిన్న తరహా ఖనిజాల బ్లాక్‌ల లీజుకు వేలం జరగనుంది. ఈ నెల 14 నుండి 22వ తేదీ వరకూ ఈ రెండో విడత వేలం జరగనున్నాయి. వేలం ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తవుతుందని గనులు, భూగర్భ శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి ఇప్పటికే గత నెల 17వ తేదీన నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. కాగా ఈ ఏడాది జరిగిన తొలివిడత వేలంలో దాదాపు 187.5 ఎకరాల విస్తీర్ణంలోని 256 ఖనిజాల బ్లాక్‌లను వేలం వేసింది. ఇందులో 19 బ్లాక్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 56 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.

# కెసిఆర్ కుటుంబం ఏ క్షుద్రపూజలు చేసిందో ఎస్‌ఎల్‌బిసి కూలింది

## ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో అరెస్టులు ఉంటాయనుకోవద్దు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని క్షుద్రపూజలు చేసినట్టున్నాడని అందుకే ఎస్.ఎల్.బి.సి కూలిపోయిందని రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన చెందారు. సోమవారం సచివాలయంలో విలేఖరులతో చిట్‌చాట్‌లో వెంకటరెడ్డి మాట్లాడుతూ మా జిల్లా మాజీ మంత్రికి షాబాద్‌లో 80 ఎకరాల ఫామ్ హౌస్ ఉందని ఆరోపించారు. బిఆర్ఎస్ అగ్రనేతల బినామీలు ఫోన్ ఎత్తడంలేదని అన్నారు. బిఆర్ఎస్‌లో వాళ్లకు వాళ్లే కొట్టుకుంటున్నారని ఆయన అన్నారు. నేను ఏడుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ఆరుసార్లు గెలిచా అని ఆయన వివరించారు. నా అఫిడవిట్ లో ఎలాంటి తప్పులు లేవు. ఆంధ్రప్రదేశ్ రాజకీయం వేరు తెలంగాణలో రాజకీయం వేరు అని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను చూసి తెలంగాణలో అరెస్టులు ఉంటాయని అనుకోవద్దు అని ఆయన చెప్పారు. చింతల్ టూ హయత్ నగర్ డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 96శాతం భూసేకరణ పూర్తిచేశాముఒక్క రీజినల్ రింగ్ రోడ్డుపైన 20నుంచి 30 మీటింగ్స్ పెట్టామని చెప్పారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఏ పార్టీ వారు అయినా అపాయింట్మెంట్ అడగ్గానే గడ్కరీ ఇస్తున్నారు. గతంలో ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఢిల్లీ ఎక్కడ ఉందో తెలియదు. ప్రశాంత్ రెడ్డికి అధికారులు తెలియదు ఎవరూ తెలియదుసెక్రటేరియట్ కట్టి రూ.350 కోట్లు బకాయిలు మా మీద పెట్టారు. 32 జిల్లాల్లో కలెక్టర్ ఆఫీసులు కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్తుంది.

32 కలెక్టర్ ఆఫీసుల నిర్మాణానికి చేసిన అప్పులు ఇప్పుడు క్లియర్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరం చేశామని కెటిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారుకానీ ఉప్పల్ నుంచి నారపల్లి రోడ్డు 8కిలోమీటర్లు 2017 నుంచి ఇప్పటివరకు పూర్తికాలేదని అపహాస్యం చేశారు.

# ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఎల్ఐసీ ఉద్యోగుల మద్దతు

**హైదరాబాద్ (ముషీరాబాద్),ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగుల సమ్మెలకు ఎల్ఐసీ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సోమవారం ఎల్ఐసీ, సికింద్రాబాద్ డివిజన్, ఐసీఈయూ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఐడీబీఐ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మెకు సంఘీభావంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేంద్ర ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఐడీబీఐ బ్యాంకును ప్రైవేట్ పరం చేసే విధానాన్ని అన్ని ఉద్యోగ సంస్థలు ఖండిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసియూ అధ్యక్షులు ఎస్. గుణశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్.సి. అనూరాధ, చంద్రశేకర్, ప్రభాకర్, కౌశిక్, జావేద్, హిమబిందు పాల్గొన్నారు.

# బియ్యం సేకరణకు ఒప్పుకోని ఎఫ్‌సిఐ

## గోదాములు ఖాళీగాలేవన్న సాకుతో తిప్పిపంపుతున్న సిఎంఆర్ బియ్యం

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తెలంగాణలో బియ్యం సేకరణకు మోకాలడ్డుపెడుతోంది. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ దిగుమతికి గోదాములు ఖాళీలేవని అధికారులు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు దిగుమతి కావటం లేదు. మిల్లుల ఆవరణలో ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే నాణ్యత తగ్గుతుంది. నిల్వలు వెనక్కి తీసుకోవాలని అధికారులపై మిల్లర్లు ఇప్పుడు ఒత్తిడి పెంచుతున్నారు. లేదా వెంటనే బియ్యం దిగుమతి చేసుకోవాలి. ఎఫ్‌సిఐ తెలంగాణలో తన సొంత గోదాములతోపాటు ఎస్‌డబ్ల్యుసి,సెంట్రల్ వేర్‌హౌజ్‌గిడ్డంగులు ఇతర ప్రైవేటు అద్దెగిడ్డంగుల్లో సుమారు ఇప్పటికే 22లక్షలమెట్రిక్‌టన్నుల ధాన్యం నిల్వ చేశామని ఇక తెలంగాణలో మిల్లర్ల నుంచి ధాన్యం కొనుగోలు చేయలేమని చేతులు ఎత్తేయడంతో రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు, రాష్ట్రప్రభుత్వం గగ్గోలు పడుతోన్నది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లుల్లో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పౌరసరఫరాల సంస్థ గోదాములు బియ్యం బస్తాలతో పూర్తిగా నిండిపోయాయి. ఎఫ్‌సిఐ తెలంగాణ బాయిల్డ్ రైస్‌ను సేకరించకుండా ఉండటానికే ఇక్కడి గోదాముల్లో నిండిన స్టాక్‌ను ఇతర ప్రాంతాలకు తరలించడంలేదని కొంత మంది రైస్‌మిల్లర్లు ఆరోపిస్తున్నారు. కేంద్రప్రభుత్వరంగ సంస్థ ఎఫ్‌సిఐ సిఎంఆర్ బియ్యం సేకరణ చేయకుండా ఉండేందుకు మే31తో ముగి సిన గడువును ఉద్దేశ్యపూర్వకంగా పెంచడంలేదని తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి గడచిన మే 31వ తేదీతో సిఎంఆర్ బియ్యం అప్పగించే గడువు ముగి సింది. ఇంకా మిల్లర్లు రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం ఖరీఫ్ బియ్యం అప్పగించాలి. కేంద్రం ఇప్పటివరకు గడువు పొడిగించలేదు. దీంతో గత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించిన బియ్యం దిగుమతి చేసుకునే అవకాశం లేదు. ఇక రబీకి సంబంధించిన బియ్యం అప్పగించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నా గోదాములు ఖాళీ లేవు. ఎఫ్‌సిఐకి తెలంగాణ వ్యాప్తంగా ఆరు నుంచి ఏడు లక్షల మె.ట ఆహార ఉత్పత్తులను నిల్వచేసే సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు పరిమితమైన స్థాయిలోనే ఉన్నాయి. నిజామాబాద్



జిల్లా డిచ్‌పల్లిలో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగి ఉంది. మిర్యాలగూడలో 90వేల మె.టన్నులు, నల్లగొడలలో 60వేల మె.ట. చర్లపల్లిలో లక్షా 25వేలమె.ట. సనత్‌నగర్‌లో 65వేలమె.ట, వరంగల్‌లో 1,10,000 మె.ట, జమ్మికుంటలో 62వేలమె.ట, పెద్దపల్లిలో 16వేలమె.ట. మంచిర్యాలలో 30వేల మె.ట సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు ఉన్నాయి. సొంతగిడ్డంగులతో పాటు అద్దెగిడ్డంగులలో రాష్ట్రవాప్తంగా సరుకు నింపి ఉంచారు. ఆ సరుకు ఉండగా మేం వేరే సరుకు తీసుకోమని ఎఫ్‌సిఐ అధికారులు పంపుతున్నారు. మిల్లర్లు మాత్రం ఎఫ్‌సిఐ ప్రతి నిల్వలను లాట్లుగా చేసి నిల్వచేస్తారని ఒక్కోలాటులో రెండు నుంచి మూడు ఎస్‌కెల బియ్యం ఖాళీలు ఉన్నప్పటికి లాట్లు అన్ని నిండి ఉన్నాయని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆరు ఎస్‌కెల బియ్యం నిల్వ చేస్తే ఒక లాటుగా చూపుతారు. ఎస్‌కెకు 290మె.ట బియ్యం ఉంటాయి. బాయిల్డ్ రైస్‌ను తెలంగాణ నుంచి సేకరణ చేయవద్దనే ఇక్కడి సరుకు పొరుగు రాష్ట్రాలకు పంపడంలేదని తెలుస్తోంది. అదే విధంగా మహారాష్ట్ర,కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో తమిళనాడు,కేరళలో వరిపంట దిగుబడి పెరడంతో తెలంగాణ బాయిల్డ్‌రైస్‌కు దేశంలో డిమాండ్ తగ్గింది. దీనితో సిఎంఆర్ బియ్యం సేకరణ గడువు ముగిసినా మళ్లీ పెంచకుండా బియ్యం తీసుకోకుండా మోకాలడ్డు పెడుతున్నారని వ్యాపారులు అంటున్నారు.

# ఐటిపి సేవలను ప్రారంభించిన పోస్టల్ శాఖ

**హైదరాబాద్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంట్ సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఐటిపి (ఇంటర్నేషనల్ ట్రాక్ ప్యాక్డ్ సర్వీసెస్) పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఈ సేవలతో ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో ఉండే భారతీయులతో పాటు ఆయా దేశాల్లో ఉండే వారికి వేగంగా సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ సేవలతో ఇకామర్స్ ఎగుమతిదారుల అవసరాలకు అనుగుణంగా, సరిహద్దు లావాదేవీల కోసం రూపొందించబడిన ఒక ప్రత్యేక పరిష్కారమని అదే సమయంలో వ్యక్తిగత కస్టమర్లకు కూడా సమానంగా తమ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. మొదటి దశలో చైనా, హాకాంగ్,జపాన్, మలేసియా, సింగపూర్,కెనడా,జర్మని, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో పాటు యుఎస్ఎ,గ్రేట్‌బ్రిట్ వంటి అగ్రదేశాలకు కూడా ఐటిపి సేవలు అందించవచ్చని తెలిపింది. ఈ సేవల్లో వెయిట్ లిమిట్ ఉటుందని, 2 కేజీల నుంచి 5కేజీల వరకు బరువుకు సంబంధించిన పార్సిల్స్ మాత్రమే అంగీకరించనున్నట్లు పేర్కొంది. తమ పార్సిల్స్‌లను ఎక్కడిక్కడే ట్రాక్ చేసుకునే సుదపాయం కూడా ఉంటుందని తెలిపింది. పార్సిల్ సర్వీసులను వేగవంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, తెలిపింది. ఈ సేవలను వినియోగించుకునేందుకు 18 శాతం జిఎస్టీ కూడా వసూలు చేస్తున్నట్లు సంస్థ ఒక పత్రటనలో పేర్కొంది.

12-8 pg 9.qxd OK:12-8 pg 9.qxd 1/1/02 6:20 AM Page 1



# వర్షాల్లో సంరక్షణకు..



వర్షాన్ని ఆస్వాదించడమంటే ఎవరికైనా ఇష్టమే! అయితే దీని వల్ల అందం పై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు. ఎందు కంటే అప్పటికప్పుడే వర్షం పడడం, ఎండగా ఉండటం, హ్యుమిడిటీ స్థాయిలు ఎక్కువ కావడం.. ఇలా వెను వెంటనే మారే వాతా వరణం దెబ్బతీస్తాయి. అయితే కొన్ని ఫేస్ ప్యాక్‌లు వేసుకోవడం వల్ల ఈ కాలంలో వర్షాన్ని సంరక్షి ంచుకోవచ్చంటున్నారు నిపుణులు.

**రోజ్‌వాటర్‌తో...** పావుకప్పు రోజ్‌వాటర్ని తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ చందనం పొడి, పావు చెంచా పసుపుని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల, పొక్కులు.. ట్యానింగ్ తొలగిపోయి ముఖం నిగారింపును సంతరించుకుంటుంది. పసుపు, చందనంలో ఉన్న గుణాలు చర్మ సంబంధిత అలర్జీలు రాకుండా చేస్తాయి.

**గ్రీన్ టీతో...** రెండు టేబుల్ స్పూన్ల గ్రీన్ టీ పొడి తీసుకోవాలి. దీనికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, రెండు చుక్కల బాదం నూనె వేసి బాగా కలిసే వరకు బ్లెండర్లో వేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమంలో బాదం నూనెకు బదులు మీ చర్మతత్వానికి సరిపడే ఇతర అత్యవసర నూనెలను కూడా ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు 'దరిచేరవు' అంటున్నారు నిపుణులు.

**పుదీనాతో...** గుప్పెడు పుదీనా ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. అరటిపండులో సగ భాగాన్ని తీసుకొని దాన్ని కూడా మెత్తగా చేసుకోవాలి. ఈ ఉత్పత్తులను బ్లెండర్‌లో వేసి పేస్ట్‌గా చేసుకొని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఫేస్‌ప్యాక్ బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. అరటి పండులోని పోషకాలు చర్మం తేమను కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మం నుంచి వచ్చే రక్షి దే గుణాలు పుదీనాలో ఉన్నాయి.

**ముల్తానీతో...** ముల్తానీ మట్టిలో సగభాగం తీసుకొని దాన్ని మెత్తని పేస్ట్ చేసుకోవాలి. దీనికి కొద్దిగా నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని పది నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖ చర్మానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది.

**కోడిగుడ్డు తెల్లసొనతో...** గుడ్డులోని తెల్లసొనకు చెంచా తేనె జత చేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి దట్టంగా పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం క్లెన్సర్‌గా పనిచేసి ముఖాన్ని శుభ్రం చేస్తుంది. జిడ్డుదనాన్ని తగ్గిస్తుంది. ◻

# మహిళా సర్పంచ్‌లకు ఢిల్లీ పిలుపు !

**ఢిల్లీలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. దేశ సైనిక శక్తిని, సాంస్కృతిక విశిష్టతల్ని ప్రపంచానికి చూపే సంబరం. ఎర్రకోట వేదికగా జరిగే ఈ ఉత్సవాలకి ప్రత్యేక ఆహ్వానం అందుకుని గొప్ప గౌరవం పొందారో మహిళలు. గ్రామ సర్పంచ్‌లుగా తమ పల్లెల్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకుగాను, ఆగస్టు 15న పతి సమేతంగా ఢిల్లీ రావాలంటూ కేంద్రం నుంచి పిలుపు అందుకున్నారు.**

**సర్పంచ్ అవ్వడం నాన్న కల..** ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్లపాడు గ్రామ దాసరి శిల్ప సౌందర్యది. ఎమ్‌కాం చదువుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం కూడా వచ్చింది. కానీ, 2021 సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావడంతో ఉద్యోగం వదిలేశారామె. 'విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచేది' అని శిల్ప నాన్న రమేష్ ఎప్పుడూ చెబుతుండేవారు. ఆయన సర్పంచ్ అయ్యి గ్రామానికి సేవచేయాలనుకున్నారు. ప్రయత్నించి విఫలమ య్యారు. ఆయన కోరిక నేరవేర్చడం కోసమే ఆమె ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ, 'నామినేషన్ వేయడానికి రాజకీయ, సామాజిక ఇబ్బందులు చాలానే ఎదుర్కొన్నా' అంటారామె. 'గ్రామస్థుల ప్రోత్సాహంతో గెలిచినా బెదిరింపులు ఆగలేదు. అయినా మొండిఘటంలా అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేదాన్ని. దాని ఫలితమే... సిమెంటు అంతర్గత రోడ్లు, కాలవల నిర్మాణానికి రూ.కోటికి పైగా వెచ్చించి, పనులు చేయించాం. ఎప్పటినుంచో ఉన్న వీధి దీపాల సమస్యను పరిష్కరించా. వర్షపు నీటి నిల్వకి ఇంకుడు గుంతలు తవ్వించా. క్యాన్సర్‌ను ఓడించిన... నటి గౌతమితో మా గ్రామంలో క్యాన్సర్ అవగాహన సదస్సును కలిసి నిర్వహించా' అంటారు శిల్ప.



**ఏడాదిలో రెండోసారి ....** గుంటూరు జిల్లా తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామ సర్పంచ్ పాలడుగు జయనాగలక్ష్మి ఢిల్లీ నుంచి పిలుపు అందుకోవ డం ఇది రెండోసారి. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా కేంద్ర పంచాయతీరాజ్ విభాగాల వేడుకలకు ఆహ్వానం అందింది. కేంద్ర పథకాలతోపాటు ఇతర అంశాల్లో ఉత్తమ పనితీరుగానూ సర్పంచుల ఎంపిక వేడుకల్లో పురస్కారాలు అందుకున్నారు. ఇప్పుడు స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కానున్నారు. 2021లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన నాగలక్ష్మి... నిత్యం ప్రజల సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి కృషి చేశారు. గ్రామంలో పలు దేవాలయాల అభివృద్ధి పనుల్లో భాగస్వాములయ్యారు. హిందూ శ్మశాన వాటికలో నిర్మాణ పనులు, కర్మల భవనం ఏర్పాటు, బస్టాప్ నిర్మాణం, ఆరు ధోబీ ఘాట్లను అందుబాటులోకి తీసుకురావడం, ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు పనులను సొంత నిధులు, మిత్రులు, దాతల సహకారంతో పూర్తి చేశారు. క్రమం తప్పక ఉచిత ఆరోగ్య శిబిరాలు ఉన్నారు. రూ.4 కోట్ల ప్రభుత్వ నిధులతో రోడ్లు, కాలువలు నిర్మించారు. ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వడంతో పాటు స్వచ్ఛతలోనూ గ్రామాన్ని ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెబుతారు నాగలక్ష్మి.



**పెద్ద కూతురిలా ఉండాలని..**
అనుకోని పరిస్థితుల్లో సర్పంచ్ పోటీ చేయవలసి వచ్చినా... తనకు దక్కినందుకు ఇక అనుకోకుండా సద్వినియోగపరచుకోవాలను కున్నారు. శ్రీసత్యసాయి జిల్లా, గొట్లూరు గ్రామ సర్పంచ్ పిట్టా నరసమ్మ. ఉమ్మడి జిల్లాలోనే మొదటి బహి రంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామం గొట్లూరు. జిల్లాలో స్వచ్ఛత కార్య క్రమాలు చేపట్టాలంటే ఈ గ్రామంలోనే పంచాయతీ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఆ పేరుని అలానే కొనసాగించాలను కున్నారు నరసమ్మ. 'జీ ఫర్ గొట్లూరు జీ ఫర్ గ్రీన్ జాన విలేజ్ నినాదంతో... చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ గ్రామంలోని 'చెత్త నుంచి సంపద' తోట తయారైన సేంద్రియ ఎరువుకు మంచి డిమాండ్ ఉంటుంది. ఇదేకాదు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమై బిన్‌బ్యాగ్ పద్ధతిని వివరించడంతోపాటుతో ప్రభుత్వ నిధులతో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. సుమారు రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చుచేసి గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. సురక్షిత మంచినీటి సరఫరాకు రూ.20 లక్షల నిధులు, ప్రభుత్వ పాఠశాల లో రూ.3లక్షలుతో ఖర్చుచేసి వంటగదులను నిర్మించారు. 'సర్పంచ్.. అంటే అదేదో పదవిగా భావించలేదు. ఊరికి పెద్ద కూతురిలా ఉండాలనుకున్నానంతే. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నా. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కాబోతున్నం దుకు చాలా సంతోషంలా ఉంది అంటున్నారు నరసమ్మ.



**చెక్‌డ్యామ్‌తో జలపాతాన్ని సృష్టించి...**
గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని తపించేవారు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సర్పంచ్ సి. సుజాతమ్మ. 2013, 2021ల్లోనూ సర్పంచ్‌గా ఎన్నికైన ఈమె. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూశారు. గ్రామంలో సీసీ రోడ్లు, చెత్త నుంచి సంపద సృష్టించే సదుపాయం, రక్షిత మంచినీటి సరఫరా, గర్భిణులు, బాలింతలు, శిశువులకు పౌష్టికా హారం... తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ గ్రామ శివారులో ఉన్న కొండ మధ్యలో అర కిలోమీటరు పొడవున భారీ చీలిక ఉంది. ఆ చీలికకు అడ్డంగా 60 ఎత్తైన కాంక్రీటు గోడ నిర్మించి దాన్ని చెక్ డ్యామ్‌లో రూపొందించారు. వర్షం కురిసినప్పుడు ఆ చీలికలో భారీగా నీరు చేరుతోంది. ఆ నీరు సుమారు 150 ఎకరాల సాగుకు ఉపయోగపడుతోంది. వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు కొండలు, పచ్చని చెట్ల మధ్యన జలపాతాన్ని తలపించేలా చెక్ డ్యాం కాంక్రీటు గోడపై నీరు పడుతుండడంతో ఓ పర్యాటక ప్రాంతంగానూ మారింది. నేను అనుకున్న గ్రామాభివృద్ధి చేయగలిగాను. రెండుసార్లు సర్పంచ్ అవకాశం రావడం కూడా నాకు వరంలా మారింది. అన్ని శాఖల పరిధిలో సుమారు రూ.10కోట్ల విలువైన పనులు గ్రామంలో చేయగలిగారు. మా కృషిని ఢిల్లీ పెద్దలు గుర్తించడం గ్రామానికి దక్కిన గౌరవం అంటున్నారు సుజాతమ్మ. ◻



# మీ మౌత్‌వాష్ ఎలాంటిది?



**మామూలుగా మనం నోటి శుభ్రత కోసం మౌత్‌వాష్ లిక్విడ్‌లు వాడుతుంటాం.** అందులోనూ ఆల్కహాల్ బేస్డ్‌వి వాడే అమ్మాయిల సంఖ్యా ఎక్కువే. మీరూ ఆ జాబితాలో ఉన్నారా? అయితే, వాటి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎందుకంటే, ఈ లిక్విడ్‌లోని హానికర రసాయనాలు మన ఆరోగ్యానికి చేటు చేస్తాయట. దీన్ని 3 నెలలపాటు తరచూ వాడితే..చిగుళ్ల సమస్యలతోపాటు పేగు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణంగా మన నోట్లో మంచీ, చెడూ రెండు రకాల బ్యాక్టీరియా ఉంటుంది. అయితే, ఈ లిక్విడ్ లోని హానికర రసాయనాలు జీర్ణక్రియకూ, నోటి శుభ్రతకూ ఉపయోగపడే కీలకమైన ఓరల్ మైక్రోబయోమ్‌లను నాశనం చేస్తాయట. అంతేకాదు, బీపిని నియంత్రించే యాక్టినోబ్యాక్టీరియా కూడా ఈ ఆల్క హాల్ మౌత్‌వాష్ వాడకం వల్ల తగ్గిపోతుందట. కాబట్టి, అవి కొనేముందే ఎటువంటి రకాలో చూసి కొనడం ఉత్తమం. ◻

# నిమ్మ తొక్కే కానీ..

**రోజు వారీ వంటకాల్లో భాగంగా నిమ్మను చాలా రకాలుగా వాడేస్తుంటాం. రసం పిండి తొక్కల్ని పారేస్తాం. కానీ, ఈ సారి అలా చేయొద్దు. దీన్ని విడిగానో లేదంటే కాస్త వంటసోడా చేర్చో వినియోగిస్తే ఎన్నో లాభాలు.**

నిమ్మని ఆల్‌పర్పస్ క్లీనర్‌గా వాడొచ్చు. తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఓ బాటిల్ వేసి కాసిని నీళ్ల పోయండి. రాత్రంతా ఉంచి ఉదయాన్నే కాస్త వంట సోడా చేర్చి ఈ మిశ్రమాన్ని గిన్నెలు, ఫ్లోర్ దుస్తులు.. ఇలా వేటినైనా శుభ్రం చేసేందుకు వాడొచ్చు.

◆ తెల్ల దుస్తులు ఇట్టే మురికి పట్టేస్తాయి. మరకలు ఓ పట్టాన వదలవు. అంతేకాదు ఉతుకుతూ ఉంటే కొన్నాళ్లకు రంగూ తగ్గుతాయి. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టాలంటే వాడేసిన నిమ్మచెక్కపై కాస్త సర్ఫ్ వేసి.. మచ్చపై రుద్ది, కాసేపాగి దాన్ని ఉతికితే సరి. ఇవి కొత్తవాటిలా మెరవాలంటే ఉతికే నీళ్లలో కాస్త నిమ్మ రసమూ చేర్చాలి.

◆. మొక్కల చుట్టూ ఉండే మట్టిలో ఒక్కోసారి చీమలు పడుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు నిమ్మచెక్క నాలుగైదు లవంగాలు మెత్తగా నూరి మొదళ్ల చుట్టూ వేస్తే సమస్య దూరమవుతుంది.



◆ నిమ్మచెక్కపై కాస్త బేకింగ్ సోడా చల్లి బోర్డుపై గట్టిగా రుద్దితే సరి. జిడ్డు తొలగిపోతుంది. బ్యాక్టీరియా, ఫంగస్ దరిచేరవు. ◻

# అరిటాకులో తిందామా..



**అరటి పండ్లను ఇష్టపడే వారు సామాన్యంగా ఉండరు. అలాగే పచ్చి అరటికాయ లతో కూర, బజ్జీలు, చిప్స్.. ఇలా ఎన్నో వెరైటీలు చేస్తాం. వాటి సంగతలా ఉంచితే అరిటాకు కూడా తినదగ్గదే. అందులో అన్నం తినడం ఎంత మంచిదంటే...**

అరిటాకులతో పచ్చడి, హల్వా చేస్తారు. దీన్ని తినడం వల్ల శరీరానికి విటమిన్లు, ఖనిజాలుఅందుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉం టుంది. చర్మం పొడి బారదు, ముఖానికి కాంతి వస్తుంది. ఊబ కాయం రాదు. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో పేరిన మలినాలు, విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. గుండెజబ్బులకు దూరంగా ఉంచుతుంది. నొప్పి, వాపు, పుండ్లను తగ్గిస్తుంది. ఒకప్పుడు అరిటాకులో అన్నం వడ్డించే వారు. పునుగుల్లాంటి తినుబండాలను ఆకులోనే చుట్టి ఇచ్చేవారు. అందులో ఉండే యాంటీబ్యాక్టీరియల్ గుణాలు సూక్ష్మక్రిములను చేరనివ్వవు. ఇప్పుడు ప్లాస్టిక్ పళ్లేలు, పాలిథిన్ కవర్లూ, కాగితా లను వాడుతున్నాం. వీటి వల్ల ఒంట్లో ప్లాస్టిక్ చేరుతుంది. శుభ్రత లోపి స్తుంది. ఇవి అనేక జబ్బులకు దారి తీస్తాయి. వాడిన తర్వాత కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను పెంచినట్టవుతుంది. వాతావర నం కాలుషనయం కూడా. అరిటాకులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది, సహజ పరిమళమూ ఉంటుంది. బదులుగా ప్లాస్టిక్ అరిటాకును వాడితే.. అనారోగ్యాలూ రావు, చుట్టూ కాలుష్యాలు చేరవు. అందు లో తినటం వల్ల అందం గానూ ఉంటుంది. మన సంప్రదాయాన్ని కాపాడి నట్టూ అవుతుంది. ◻

# పిల్లలు నిద్రపోవడం లేదా ?

రాత్రి 11 గంటలైనా ఎనిమిదేళ్ల కొంది మంది పిల్లలు పట్టడం లేదు అంటారు. అలాగే 15 ఏళ్ల పిల్లలు కూడా కొంత నిద్రపోవడానికి ఆసక్తి చూపారు. పగలంతా స్కూల్, హోంవర్క్ అంటూ అలసిపోతారు. అయినా నిద్రలేమికి గురవుతున్నారంటే దానికి కారణం స్క్రీన్, డిజిటల్ టెక్నాలజీ ప్రభావమే అంటూన్నారు నిపుణులు. ఈ సమస్యను పరిష్కరించక పోతే, పిల్లలు శారీరక, మానసిక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తు న్నారు. పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పని తీరు మెరుగ్గా ఉండాలంటే చిన్నప్పటి నుంచి వాళ్లకు నాణ్యమైన నిద్ర అవసరమెంతో ఉంది. కంటినిండా నిద్ర వాళ్ల మెదడుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. శారీరక ఎదుగుదలకు దోహద పడుతుంది. కానీ నిద్రకు ముందు ఫోన్ వినియోగిస్తే అది పిల్లల మెదడు, మనసును ఉత్తేజ పరుస్తుంది. అలాగే ఫోన్, టాబ్లెట్, టివి నుంచి వెలువడే నీలి కాంతి మెదడులో సహజంగా విడుదలయ్యే మెలటోనిన్ స్థాయిలను నిరోధి స్తుంది. ఇది నిద్రను ప్రభావితం చేస్తుంది. స్నేహితులతో చాట్ చేయడం, గేమ్స్, రీల్స్ చూడటం వంటివన్నీ నిద్ర పోవాలనే ఆసక్తిని తగ్గిస్తాయి. అంతేకాదు, రోజులో ఎప్పుడైనా ఫోన్ లేదా టివిలో చూసిన హింసాత్మక కంటెంట్ ప్రభావమూ పిల్లల మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది.



**నివారించడమెలా...** సాయంత్రంవేళల్లో స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. ఉదయం లేదా సాయంత్రం తల్లిదండ్రులు పిల్లలతో సరదాగా కాసేపు నడిస్తే, నక్రమేపీ వారికి వ్యాయామం అలవడుతుంది. శారీరక శ్రమతో కండరాలు అలిసి హాయిగా నిద్రపోతారు. ఫోన్ వాడకానికి పరిమిత సమయాన్ని కేటాయించి, నిద్రవేళకు గంట ముందే డిజిటల్ వినియోగాన్ని నిలిపేసేలా అలవాటు చేయాలి. నిద్రపోయే ముందు తల్లిదండ్రులు వారికి కథలు చెప్పడం, ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకోవడం వంటివి చేయాలి. ముఖ్యంగా నిద్రపోయే ముందు ఇంటిల్లిపాది ఒకచోట ఫోన్లన్నీ భద్రపరచాలనే నియమాన్ని పెట్టుకోట్టుకోవాలి. అంతేకాదు, పడకగదిలో పెద్దవాళ్లు కంప్యూటర్, స్మార్ట్‌వాచ్‌లను వినియోగించే అలవాటుంటే మానేయడం మంచిది. లేదంటే వాటి నుంచి వచ్చే నీలికిరణాలు పిల్లల నిద్రపై చెడు ప్రభావం చూపు తాయి. బెడ్‌రూంలో టివి వంటివి లేకుండా ఆ ప్రాంతాన్నంతా సాంకేతికతరహితంగా మార్చితేనే పిల్లలు కంటినిండా నిద్రపోతారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారు. ◻

# కళ్లు పొడిబారకుండా !

**కళ్లు మంటగా అనిపించడం, దురద పెట్టడం, ఎర్రగా మారడం, మసకబారడం, మూసుకుపోవడం, ఉబ్బడం, కన్నీళ్లు రాకపోవడం. ఇవన్నీ కళ్లు పొడిబారు తున్నాయని (డ్రై ఐ సిండ్రోమ్) తెలిపే లక్షణాలు. ఈ సమస్యను ప్రారంభంలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దీర్ఘకాలంలో మరిన్ని కంటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.**



**ఎందుకు వస్తుందంటే!**
కళ్లు పొడిబారడానికి చాలా కారణాలున్నాయి. విటమిన్'ఎ' లోపించడం, హార్మోన్ల అసమతుల్యత, థైడ్, కంప్యూటర్లు/మొబైల్స్/ టీవీ ముందు ఎక్కువసేపు గడపడం, వివిధ రకాల ఎలర్జీలు, వృద్ధాప్యం, దుమ్ము, దూళి తదితర కారణాల వల్ల కళ్లు పొడిబారతాయి. ఇక కంటి ఆరోగ్యంలో లాక్రిమల్ గ్రంథి ప్రధాన పాత్ర దీని నుంచి ఉత్పత్తయ్యే ద్రవాలే కళ్లను శుభ్రపరచి కాపాడుతుంటాయి. అయితే పొడి కళ్ల కారణంగా కంటి అనుకూలంగా డీహైడ్రేటెడ్గా మారుతుంది. చికాకు, దురద స్థిర ఇబ్బంది పెడతాయి. ఇక చాలామంది కళ్లకు వేసుకునే మేకప్‌ను తొలగించుకోవడంలో నిర్లక్ష్యం చూపుతారు. ఇది కూడా కళ్లు పొడిబారడానికి కారణమవుతుంది.

**ఇలా ఉపశమనం పొందచ్చు...** కంప్యూటర్లు/మొబైల్స్ ఉపయోగించినప్పుడు చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తారు. ఇలా చేయడం వల్ల కళ్లు పొడిబారి, బాగా మంట పెడతాయి. అందుకే వీటికి దూరంగా ఉంటూనే. కంటి కుదుర వేసుకునే తారు. ల్యాప్‌టాప్స్, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌ను ఉపయోగించినప్పుడు మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకోవాలి. మరీ చల్లని నీరు/వేడి నీటితో కాకుండా గోరువెచ్చని నీటితో కళ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. కళ్లలోని లాక్రిమల్ గ్రంథులు సమర్థంగా పనిచేయాలంటే ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలి. అదేవిధంగా నీటి శాతం ఎక్కువగా ఉండే కీరా, పుచ్చకాయ, స్ట్రాబెర్రీ.. మొదలైన పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి.

◆ పొడి కళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలు ఎక్కువగా తినాలి. వీటితో పాటు వాల్నట్స్, బాదం, అరటి పండ్లు, ఎండు ద్రాక్ష అవకాడోలను తరచుగా తీసుకోవాలి.

◆. హెయిర్ డ్రయర్స్, ఏసిలు, కూలర్లు, హీటర్ల నుంచి వచ్చే గాలులు నేరుగా కళ్లపై పడకుండా జాగ్రత్త పడాలి.

◆ వైద్యులను సంప్రదించకుండా డ్రాప్స్, మందులు ఉపయోగించకూడదు.

◆. కంప్యూటర్లు/మొబైల్స్ నుంచి వచ్చే నీలి కాంతి నుంచి రక్షణ పొందడానికి బ్లూ లైట్ ఫిల్టర్ గ్లాసెస్ వాడడం మంచిది. కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసే వారు కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం ఎందుకంటే వాటివల్ల కళ్లు పొడిబారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

◆ కళ్లకు మేకప్ వేసుకునే అలవాటు ఉన్న వారు తప్పనిసరిగా కనురెప్పలు, కనుబొమ్మలు, కళ్ల చుట్టు పక్కల చర్మాన్ని మంచి నీటితో శుభ్రం చేసుకోవాలి. అలాగే పడుకునే ముందు మేకప్‌ను తొలగించుకోవడం తప్పనిసరి.

◆. బయటకు వెళ్లే సమయంలో సన్‌గ్లాసెస్ ధరించడం మంచిది. దీనివల్ల దుమ్ము, దూళి, కాలుష్యం నుంచి కాకుండా సూర్యుని నుంచి వెలువడే అతినీల కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవచ్చు

◆ పని చేయడానికి చీకటిగా ఉన్న, ఏసి గదులను కాకుండా గాలి, వెలుతురు బాగా వచ్చే ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి. ◻

# శ్రీ ప్రత్యంగిరా దేవి

ఆధ్యాత్మికం

శ్రీ ప్రత్యంగిరా దేవిశ్రీ ప్రత్యంగిరా దేవి పూజ అనేక విశిష్టతలు, ఆధ్యాత్మిక గాఢతను కలిగి ఉంది. ఈ దేవి ఆరాధనలో ప్రధానంగా నిర్వహించబడే అర్చనలు, హోమాలు ప్రత్యంగిరా హోమం"గా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చే అమావాస్య రోజున ఈ హోమాన్ని విశేషంగా నిర్వహిస్తారు.

దీని ద్వారా పూర్వ జన్మ కర్మ ఫలాల ప్రభావం తగ్గుతుందన్న ప్రగాఢ నమ్మకం ఉంది. ప్రత్యంగిరాదేవి సర్వదుష్ట శక్తులను నిర్మూలించగల శక్తిశాలినిగా శాస్త్రాలు అభివర్ణిస్తున్నాయి. వ్యాపారం, ఉదోనయగం కుటుంబ జీవితంలో ఎదురయ్యే సంక్షోబాలను అధిగమించేందుకు భక్తులు ఆమెకు హోమాలు, జపాలు నిర్వహిస్తారు. శత్రుబంధనం, దుష్ట ప్రభావాలు మూఢనమ్మకాల వల్ల కలిగే భయాలను తొలగించేందుకు ఈ అమ్మవారి అనుగ్రహం కోర తారు. ప్రత్యంగిరా ఆలయాలలో "సులక్షణా పారాయణం", "మహా మంత్ర జపం", "తాంత్రిక హోమాలు" వంటి విశిష్ట పూజలు జరుగుతుం టాయి. అమ్మవారిని ఆరాధించా లంటే శుద్ధ జీవనం, నియమ పూర్వక ఆచరణ, భక్తి, శ్రద్ధల అవసరం ఎంతో ఉంది. ఆమెను మంత్రికా దేవతగా భావిస్తారు. ఆమె రూపాన్ని తలచిన వెంటనే హృదయంలో అగాధమైన గంభీరత, అపారమైన విక్రమం అనుభవంగా వెదజల్లుతుంది. శాస్త్రగ్రంథాల ప్రకారం, ప్రత్యంగిరాదేవి ఉపాసన దుర్విపత్తులు, శాపాలు, దుష్టశక్తుల ప్రభావాలను నిర్మూలించగలదని పేర్కొన బడింది. ఆమె ఆరాధన భక్తులలో ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, శాంతిని కలిగిస్తుంది. భయమూ, భ్రమలూ తొలగిపోయి, ఆత్మశక్తి వికసిం చేందుకు ఈ ఉపాసన దోహద పడుతుంది. ప్రత్యంగిరా ఆలయాలు నిత్యం మంత్రోచ్ఛారణలతో, హోమ ఘోషలతో కళకళలాడు తుండడం విశేషం. భక్తులు అమ్మవారికి క్రతువులు, దానధర్మాలు సమర్పిస్తూ ఆమె అనుగ్రహాన్ని కోరుకుంటారు. శక్తి, రక్షణ, శాంతి కోసం ఈ దేవిని ఉపాసించే వారు అన్ని వయస్సుల వారూ, అన్ని ప్రాంతాల వారూ ఉండటం ఆమె వైశాల్యాన్ని సూచిస్తుంది. ఇలా, శ్రీ ప్రత్యంగిరా దేవి ఆరాధన భక్తుల వ్యక్తిగత జీవితం మాత్రమే కాక, సమాజానికి కూడా శాంతి, సంక్షేమాన్ని అందించగల దివ్యశక్తిగా నిలుస్తుంది. ఆమె అనుగ్రహం మన జీవితాల్లో చీకట్లను తొలగించి, వెలుగు నింపగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

**- సి. హెచ్. ప్రతాప్.**

# జలుబుకు వంటిల్లు ఉందిగా..

ఎంత జాగ్రత్తగా ఉన్నా సరే.. ఈ కాలంలో ఒక్కోసారి వర్షంలో తడుస్తుంటాం. దాంతో జలుబూ, దగ్గుల బారిన పడుతూనే ఉంటాం. అలాంటప్పుడు వెంటనే ట్యాబ్లెట్ వేసుకోకుండా.. వంటింట్లో అందుబాటులో ఉండే పదార్థాలతోనూ తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు. అవేమిటంటే..

◷ వెల్లుల్లి పాయల్లో అల్లిసిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. అది జలుబూ, దగ్గు, ఫ్లూ జ్వరాల బారిన పడ కుండా కాపాడుతుంది. అలాగే వాపు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రోగ నిరోధకశక్తినీ పెంచుతుంది. మానసిక ఒత్తిడి తగ్గించి, కణాల ఉత్పత్తి మెరుగయ్యేలా చేస్తుంది.

◷ నువ్వుల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అవి రక్తపోటును నియంత్రిస్తాయి. వెంటనే శక్తి వచ్చేలా చేస్తాయి. రక్తహీనత నుంచీ కాపాడతాయి. చర్మం ముడతలు పడనీయకుండా ఆరోగ్యంగానూ ఉంచుతాయి అందుకే నువ్వులను ఏదో రూపంలో తినడం అలవాటు చేసుకుంటే అనేక అనారోగ్యాల నుంచి బయట పడొచ్చు.

◷. విటమిన్-సి ఉన్నకూరగాలూ, పండ్లూ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా ఎన్నో ఇబ్బందులను వంటింటి చిట్కాలతో తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు. ◻

# నిమిషాల్లో మిర్చి పచ్చడి

**అన్నం**లోకి ఎన్ని కూరలున్నా.. కాస్తంత రోటిపచ్చడో, ఊరగాయో ఉంటే ఆ తృప్తే వేరు. రాజస్థాన్ వారి విందు భోజనంలో 'హరీ మిర్చి కా ఆచార్' ఉంటుంది. దీని కోసం.. పావుకిలో పచ్చిమిరప కాయలు, ముప్పావు కప్పు ఆవనూనె, అర కప్పు వైట్ వెనిగర్, పసుపుపచ్చ ఆవాలు, సోంపు 5 టేబుల్ స్పూన్ల చొప్పున, నాలుగంగుళాల అల్లం ముక్క, నల్ల జీలకర్ర, మెంతులు, పసుపు చెంచా చొప్పున, ఉప్పు రుచికి తగినంత, కాశ్మీరీ కారం, జీలకర్ర టేబుల్ స్పూన్ చొప్పున, అర చెంచా ఇంగువ తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. ఆవాలు, సోంపు, జీలకర్ర, మెంతులను డ్రైగా వేయించి.. చల్లారాక గ్రైండ్ చేయాలి. తొడిమలు తీసి, కడిగి ఆరబెట్టిన పచ్చిమిరపకాయలను ముక్కలుగా చేసి.. నూరిన అల్లం, ఉప్పు, ఆవాలు సోంపు పొడి, కారం, పసుపు, నల్ల జీలకర్ర వేసి కలపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఇంగువ వేసి.. కొన్ని క్షణాలుంచి సెగ తీసేయాలి. చల్లారాక మిర్చి ముక్కల్లో కలిపి, తడి లేని సీసాలో భద్రం చేసుకోవాలి. అంతే.. 'హరీ మిర్చి కా అచార్' తయారై పోతుంది. ◻



# 'వార్ 2'తో అభిమానులు కాలర్ ఎత్తుకునేట్లుచేస్తా : ఎన్‌టిఆర్

'వార్ 2' తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను.. బొమ్మ అదిరిపోయింది. పండుగ చేసుకోండి. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తారక్ మీకు (అభిమానులు) అన్నా నాకు తమ్ముడు.. మనమంతా ఒక కుటుంబం.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హృతిక్ రోషన్ఇండియన్ ఐకానిక్ స్టార్స్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో (యశ్ రాజ్ ఫిల్మ్స్) బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మాతగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2'. ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను ఆగస్ట్ 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీని తెలుగులో సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ మీద నాగవంశీ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమానుల్లో అంచనాలు పెంచేశాయి. చిత్రం విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో) నాడు భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ,అభిమానులతో ఇలా కలిసి సెలబ్రేట్ చేసుకునేలా చేసిన మా వంశీకి థాంక్స్. బాద్ షా ఫంక్షన్‌లో వరంగల్‌కు చెందిన అభిమాని చనిపోయారు. అప్పటి నుంచి ఇలా పబ్లిక్ ఫంక్షన్లకు కాస్త దూరంగా ఉంటూ వచ్చాను. నా 25 ఏళ్ల సినీ జర్నీని సెలెబ్రేట్ చేయాలని నన్ను ఫోర్స్ చేసిన వంశీకి, వంశీని ఫోర్స్ చేసిన అభిమానులకు ధన్యవాదాలు. 'వార్ 2' చేయడానికి ప్రధాన కారణం ఆదిత్య చోప్రా. 'వార్ 2' చేయాల్సిందే అని నన్ను వెంటపడిన ఆదిత్య చోప్రాకి,అభిమానులు గర్వపడేలా చేస్తాను ఆదిత్య చోప్రా నాకు భరోసానిచ్చారు. నన్ను ఇందులో భాగం చేసిన యశ్ రాజ్ ఫిల్మ్స్ టీంకు థాంక్స్. . మళ్లీ టీంతో పని చేయాలనిఅనుకుంటున్నాను.'బ్రహ్మాస్త్ర'ఈవెంట్‌కు నేను రావాల్సింది. కానీ అప్పుడు కుదరలేదు. కానీ ఇప్పుడు ఆయన దర్శకుడిగా, నేను హీరోగా ఇక్కడకు వచ్చాం.'వార్ 2' అయాన్ మాత్రమే తెరకెక్కించగలడు అని ఆగస్ట్ 14న అందరికీ తెలుస్తుంది. విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, నటరత్న, పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు ఆశీస్సులు నా మీద ఉన్నంత కాలం నన్ను ఎవ్వరూ ఆపలేరు. అభిమానులకు ఎంత చేసినా, ఏం చేసినా రుణం తీర్చుకోలేను. కొడుకుగా మా నాన్న జన్మను ఇచ్చినా.. నా ఈ జన్మ మాత్రం అభిమానులకే అంకితం. అభిమానుల ప్రేమే నాకు చాలు. అభిమానుల్ని గర్వపడేలా చేసేందుకే ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న అభిమానులకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నా. దేవుడి ఆశీస్సులతో ఇంకొన్నేళ్లు మనం ఇలానే కలిసి ముందుకు వెళ్దాం.'వార్ 2'తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను.'వార్ 2' లో డ్యాన్సులు, ఫైట్స్ అదిరిపోయాయి. కావాల్సిన అన్ని అంశాలుంటాయి.'వార్ 2' హిందీ సినిమా మాత్రమే కాదు.. తెలుగు సినిమా కూడా. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ మాట్లాడుతూ, తారక్ మీకు అన్న.. నాకు తమ్ముడు.. మనమంతా ఒక కుటుంబం. అభిమానుల్ని ఇలా ఇక్కడ చూస్తుండటం ఆనందంగా ఉంది. క్రిష్ మూవీని ఇక్కడ షూట్ చేశాం. తెలుగు వాళ్లు నా మీద ఎంతో ప్రేమను చూపిస్తుంటారు.'వార్ 2' రావడానికి ఇంకా నాలుగు రోజుల సమయం ఉంది. యుద్ధానికి రెడీగా ఉన్నారా?.. తారక్, నేను సహ నటులుగా జర్నీని స్టార్ట్ చేశాం.. ఈ పాత్రను పోషించడం నాకు ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ సారి మరింత ఇంటెన్స్, డ్రామా ఉంటుంది. తారక్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో మరింత స్పెషల్‌గా మారింది,ఆయన్నుంచి నేను ఎన్నో నేర్చుకున్నాను. సెట్కు, షాట్‌కు వంద శాతం కాన్ఫిడెన్స్‌తో వెళ్లేవాను. ఇప్పటి వరకు ఇలా నేను ఎప్పుడూ చేయలేదు. నేను ఆయన నుంచి అది నేర్చుకున్నాను. తారక్ అద్భుతంగా వంట చేస్తారు. . లైఫ్ లాంగ్ ఆయన చేసిన బిర్యానీని తింటూనే ఉంటాను. మా 'వార్ 2' చిత్రం రాబోతోంది. చూసి ఎంజాయ్ చేయండిఅని అన్నారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,నందమూరి తారక రామారావుతో నాది 25 ఏళ్ల ప్రయాణం. హృతిక్ నటించిన 'కహోనా ప్యార్ హై' మూవీని చూసి థియేటర్లో చప్పట్లు కొట్టాను. ఆయన తీసిన 'దివానీ హై జవానీ'మూవీని డజను సార్లు చూశాను. నాగవంశీ నా కుటుంబ సభ్యుడు. ఇలాంటి వారందరినీ ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉంది. ఈవెంట్లో ఇది దేవర నామ సంవత్సరం అని చెప్పాను. ఇప్పుడు హృతిక్ రామారావు నామ సంవత్సరంగా ప్రకటిద్దాం. ఇద్దరూ కలిసి డ్యాన్స్ చేస్తుంటే చూడటానికి రెండు కళ్లు చాల్లేదు. అలాంటి ఇద్దరిని పెట్టి సినిమా తీసిన అయాన్‌కు హ్యాట్సాఫ్. ట్రైలర్ చూస్తేనే మూవీ ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. వినాయక చవితి పండగ కంటే వారం ముందే 'వార్ 2' రాబోతోంది. మా వంశీ, అయాన్, యశ్ రాజ్ ఫిల్మ్స్‌కి పెద్ద విజయం దక్కాలి. 'వార్ 2' ని అందరూ చూడండి అని అన్నారు.నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ,ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ పేరు వినిపిస్తోంది. హృతిక్ సర్‌కి టాలీవుడ్‌లోకి వెల్కమ్. అయాన్ హ్యాట్రిక్ హిట్ ఇవ్వబోతోన్నారు. అక్షయ్ తీసిన'సయారా'బ్లాక్ బస్టర్ అయింది. తారక్, హృతిక్ చేసిన పాట సరైన టైంలో వస్తుంది. అభిమానులు పేపర్లు రెడీ చేసుకుని పెట్టుకోండి. ఆగస్ట్ 14 కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం అని అన్నారు.నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ,'వార్ 2' ని చూస్తుంటే తారక్ అన్నని హిందీలోకి కాకుండా.. హృతిక్ ని తెలుగులోకి తీసుకు వస్తున్నట్టుగా ఉంది.'వార్ 2'లో తారక్ అన్నని చూసిన తరువాత ఏ తెలుగు డైరెక్టర్ కూడా ఇంత బాగా చూపించలేదే అని అభిమానులు అనుకుంటారు.'వార్ 2' కంటే పదింతలు ఎక్కువ ఓపెనింగ్స్‌ను అభిమానులు ఇవ్వాలి.

హిందీలో డే వన్ నెట్ కంటే మనం ఎక్కువ ఇవ్వాలి. 'వార్ 2' సినిమా అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కరూ నిరాశ చెందరు. చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ,హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లతో పని చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు దక్కిన గౌరవం. 'వార్ 2' జర్నీలో భాగం అవ్వడం నా అదృష్టం.'వార్ 2'ని చూసిన తరువాత అందరూ సర్ ప్రైజ్ అవుతారు. మేం హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లను తెరపై అద్భుతంగా చూపించాలని ఈ రెండేళ్లు మేం చాలా కష్టపడ్డాం. 'వార్ 2''వార్ 2' మధ్య ఉన్న తేడా ఆగస్ట్ 14న మీకు తెలుస్తుంది. ఇద్దరి హీరోల్ని అద్భుతంగా చూపించాం. ఎన్టీఆర్ వర్సెస్ హృతిక్, హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ అన్నట్టుగా ఉంటుంది. ఈ చిత్రం కోసం మేం అంతా కూడా ఎంతో కష్టపడ్డాం. మా సినిమా చూసి ఆడియెన్స్ అంతా సర్ ప్రైజ్ అవుతారు అని అన్నారు.



## రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర'



'మాస్ జాతర' టీజర్ మాస్ అంశాలు, వినోదం మేళ వింపుతో ఆకట్టు కుంటున్న 'మాస్‌జాతర' టీజర్‌ఆగస్టు 27న థియేటర్లలో మాస్‌పండుగ మాస్ మహారాజారవితేజకథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్‌పతాకాలపైసూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఆగస్టు 27న విడుదలకానున్నమాస్ జాతరకోసంఅందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు ఆకటుట్టకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్ విడుదలైంది.మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఆశించే అన్ని అంశాలు 'మాస్ జాతర' టీజర్ లో ఉన్నాయి. నిజానికి అభిమానులు ఆశించిన దానికంటే ఎక్కువే ఉన్నాయి. రవితేజ శైలి యాక్షన్, వింటేజ్ ఎనర్జీతో నిండిన ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్టైనర్ ను చూడబోతున్నామనే హామీని టీజర్ ఇస్తోంది.మాస్ ప్రేక్షకులు మెచ్చే అంశాలతో పాటు వినోదాన్ని మేళవిస్తూ టీజర్ ను మలిచిన తీరు ఆకట్టుకుంది. అభిమానులు కోరుకునే అసలుసిసలైన మాస్ రాజా తెరపై ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. రవితేజ తనదైన చురుకుదనం, కామెడీ టైమింగ్ తో కట్టిపడేశారు. శ్రీలీల మరోసారి బలమైన పాత్రలో మెరిసిపోయారు. రవితేజ, శ్రీలీల ఎప్పుడు తెరను పంచుకున్నా అది స్వచ్ఛమైన మాయాజాలానికి హామీ ఇస్తుంది. 'మాస్ జాతర' టీజర్‌లో ఈ జోడి మరోసారి మాయ చేసింది. దర్శకుడు భాను భోగవరపు మాస్ ప్రేక్షకులతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చే విధంగా అసలైన పండుగ సినిమాలా మాస్ జాతరను మలుస్తున్నారు. వినాయక చవితి కానుకగా విడుదలవుతున్న ఈ చిత్రం పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచనుంది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మరోసారి రవితేజ కోసం తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. టీజర్ లో నేపథ్య సంగీతం చాలా బాగుంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు కూడా అద్భుతమైన స్పందన లభించింది. ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరా పనితనం ఆకట్టుకుంది. ఎడిటర్ నవీన్ నూలి ఎప్పటిలాగే సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తున్నారు.వరుసగా ప్రేక్షకులను మెప్పించే చిత్రాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై'మాస్ జాతర' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఆగస్టు 27న థియేటర్లలో మాస్ జాతర'మాస్ జాతర' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న థియేటర్లలో అడుగు పెట్టనున్న ఈ చిత్రం.. అభిమానుల ఈలలు, గోలలతో మాస్ పండుగను తీసుకురాబోతుంది. అప్పటి వరకు ఈ టీజర్ మాస్ మహారాజా తిరిగి వచ్చాడని అందరికీ గుర్తు చేస్తుంది.

## 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, ఎస్ఎల్‌వి సినిమాస్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫెరోషియస్ అవతార్‌లో స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ రిలీజ్ నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రా స్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్‌లుక్ పోస్టర్లతో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ ని రిలీజ్ చేశారు మేకర్స్.జైల్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ వీడియోలో, రామోజీ ఫిలిం సిటీలో 15 రోజుల పాటు షూట్ చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌కి ఎక్సైటింగ్ గ్లింప్స్ కనిపించాయి. కత్తులు పట్టుకున్న ఖైదీలు చుట్టుముట్టినప్పటికీ, నాని పాత్ర ఒంటరిగా, చేతిలో ఆయుధం లేకుండా, ఏమాత్రం భయపడకుండా, సీట్లో కూర్చొని ధైర్యంగా వారిని సవాలు చేస్తూ కనిపించడం అదిరిపోయింది. రెండు జడలు, ముఖం మీద గాట్లు, రఫ్ టఫ్ లుక్‌తో నాని పవర్ ఫుల్ గా కనిపించారు. చుట్టూ గందరగోళం జరుగుతున్నా, సీట్లో కూర్చొని, కత్తులు పట్టుకున్న గుంపుని కూల్‌గా గమనిండం ఫెరోషియస్‌గా వుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల బోల్డ్ విజన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. క్యారెక్టర్ డిజైన్ నుంచి ప్రతి ఫ్రేమ్ వరకూ తన బ్రిలియన్స్‌ని చూపించారు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్ వ్యాల్యూస్ అద్భుతంగా వున్నాయి.సినిమాకి రా, రియలిస్టిక్ టోన్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్తుంది. ప్రతి ఫ్రేమ్‌కి థ్రిల్‌ని జోడించి, పల్స్ పెంచే మ్యూజిక్ అందించారు. రాఘవ్ జుయల్ కీలక పాత్రలో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. బలమైన క్యారెక్టర్స్‌తో కూడిన కథ ప్రేక్షకులకు విజువల్ స్పెక్టకిల్‌తో పాటు స్ట్రాంగ్ కంటెంట్ అందించడానికి రెడీ అవుతోంది.'ది ప్యారడైజ్'2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ ఇండియన్ సినిమాలో మోస్ట్‌అవైటెడ్ యాక్షన్ డ్రామాలలో ఒకటిగా నిలుస్తోంది.



## 'కన్యాకుమారి' 27న విడుదల



మధుశాలిని ప్రెజెంట్స్ రాడికల్ పిక్చర్స్ "కన్యా కుమారి" ఆగస్టు 27న థియేటర్లలో రిలీజ్ ప్రముఖనటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యాకుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీచరణ్ గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమెచేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించినట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది "అన్‌ఆర్గానిక్‌ప్రేమకథ" అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్ష కుల్లో క్యురియాసిటీ పెంచింది. రిలీజ్ దగ్గరపడటంతో టీమ్ మరింత జోరుగా ప్రమోషన్స్‌కి సిద్ధమవుతోంది. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లోసహజవాతా వరణ ంలో నడిచే ఈలైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్ ని అందించనుంది. రవి నిలమర్తి అందించిన ఆకట్టుకునే సంగీతం, శివ గాజుల, హరి చరణ్ కె అద్భుతమైన సినిమాటోగ్రఫీ, నరేష్ అడుపా ఎడిటింగ్ ఇవన్నీ ఈ ప్రేమకథను మరింత అందంగా మలిచాయి. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది. తారాగణం: గీత్ సైనీ, శ్రీచరణ్ రాచకొండ సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ రాడికల్ పిక్చర్స్ సమర్పణ మధు షాలిని రచన, దర్శకత్వం నిర్మాత : సృజన్ అట్టాడ, డిఓపి :శివగాజుల,హరి చరణ్ కె, సంగీతం : రవి నిడమర్తి,ఎడిటింగ్: నరేష్ అడుప,సహ నిర్మాతలు – సతీష్ రెడ్డి చింత, వరేనియా మామిడి, అప్పల నాయుడు అట్టాడ, సిద్ధార్థ్ ఎ.సౌండ్ డిజైనర్ నాగార్జున తాళ్లపల్లి సౌండ్ మిక్సింగ్ వంశీప్రియ రాసినేని (సౌండ్‌రూఫ్ స్టూడియోస్ )

## యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025



ఘనంగా యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 బంజారాహిల్స్ హోటల్ రెసిడెన్షియల్ పార్క్ హయత్‌లో యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్కతొలిఎడిషన్‌నుఘనంగానిర్వహించారు.ఈకార్యక్రమం సౌత్ ఇండియా వినోదపరిశ్రమయొక్క ఆకర్షణీ యమైన, స్టైలిష్ వ్యక్తిత్వాలను గౌరవించడంలో కొత్తఅధ్యాయాన్ని గుర్తించిందని వరల్డ్‌వైడ్ మీడియా డైరెక్టర్, జేఈఎన్ఎల్, బిసిసెల్ టీవీ డిజిటల్ నెట్‌వర్క్ సిఇఒ రోహిత్ గోపాకుమార్‌చెప్పారు. సినిమా రంగంతో పాటు ఫ్యాషన్ రంగాలకు చెందిన ప్రతి భావంతులైన కళాకారులను గౌరవించడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. దేశంలోని పలు నగరాల్లో విజయవంతమైన తర్వాత దక్షిణాదిన తొలిసారిగా ఫిలింఫేర్‌గ్లామర్‌స్టైల్ అవార్డ్స్‌సౌత్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ ప్రయాణంలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ భాగస్వామిగా ఉండటం ఎంతో ఉపయోగంగా నిలిచిందన్నారు. ఫిలింఫేర్‌ఎడిటర్ ఇన్ చీఫ్ జితేష్ పిళ్ళై మాట్లాడుతూ, తాము ఈవెంట్‌లతో దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళాము, ఈ సమయంలో, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ముందుకు వెళ్ళేటప్పుడు అందరి మద్దతు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశం మాకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందని, దీని ప్రభావం తెరను మించి, ఫ్యాషన్‌లో సంభాషణలను రూపొందించడం, వ్యక్తిత్వాన్ని ప్రేరేపించడం, దేశవ్యాప్తంగా శైలి కోసం బెంచ్‌మార్క్‌లను ఏర్పాటు చేసిందన్నారు. యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ఛైర్మన్ ప్రదీప్ సేథి, డాక్టర్ అరిక బన్సాల్ మాట్లాడుతూ, యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వద్ద, టాము ఖచ్చితమైన, కళాత్మకత, ఆవిష్కరణల ద్వారా జుట్టు పునరుద్ధరణలో గ్లోబల్ స్టాండర్డ్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. తొలి ఎడిషన్ ఫిల్మ్ ఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్క ఎడిషన్ ఆ స్ఫూర్తికి సరైన వేడుక అని, ఈ భాగస్వామ్యం మాకు ఒక మైలురాయి క్షణాన్ని సూచిస్తుంది అని చెప్పారు.అనూజ్‌చార్ వింధ్య విశాకా వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ప్రముఖ హీరో చిరంజీవితో పాటు, అల్లు అర్జున్ తదితరులకు అవార్డులు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ స్టైల్,

## డబుల్ సెంచరీ దాటిన 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్

ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రీసెంట్‌గా రిలీజ్ అయిన డివోషనల్ యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ' ప్రేక్షకులను మెప్పిస్తూ వసూళ్ల వర్షం కురిపిస్తోంది. హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ నుంచి వచ్చిన ఈ సినిమాకు అన్ని భాషల ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. యానిమేషన్ సినిమా అయినప్పటికీ, ఈ సినిమాలోని డివోషన్‌కు మంత్రముగ్ధులు అవుతున్నారు. ఇక ఈ సినిమాను దర్శకుడు అశ్విన్ కుమార్ డైరెక్ట్ చేయగా, ఇందులోని గ్రాఫిక్స్, కంటెంట్, డివోషనల్ డ్రామా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. దీంతో ఈ సినిమాను చూసేందుకు జనం థియేటర్లకు క్యూ కడుతున్నారు. అటు బాక్సాఫీస్ దగ్గర మరే ఇతర సినిమా కూడా సౌండ్ చేయకపోవడంతో, ఈ సినిమాకే అందరూ ఓటేస్తున్నారు. కలెక్షన్స్ పరంగా ఈ చిత్రం కళ్లుచెదిరే వసూళ్లను రాబడుతోంది. ఇప్పటికే ఈ సినిమా రూ.210 కోట్లకు పైగా వరల్డ్‌వైడ్ గ్రాస్ మార్క్ దాటి సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది.

ఈ వారంలో రెండు బడా చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర దుమ్ము రేపేందుకు రెడీ అవుతున్నాయి. దీంతో ఈ గ్యాప్‌లో మరికొంత వసూళ్లను ఖాతాలో వేసుకునేందుకు ఈ చిత్రం రెడీ అవుతుంది. మరి టోటల్ రన్‌లో ఈ చిత్రం ఎలాంటి వసూళ్లు రాబడుతుందో చూడాలి.



## సుప్రీమ్ వారియర్స్ పూజా కార్యక్రమం



డా. మురళీ మోహన్ ప్రధాన పాత్రలో ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కిస్తున్న సుప్రీమ్ వారియర్ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం.. డా. మురళీ మోహన్ ప్రధాన పాత్రలో ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కిస్తున్న చిత్రం సుప్రీమ్ వారియర్. ఈ చిత్రానికి పెదపూడి బాబూ రావు నిర్మాతగా, హరి చందన్ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ సోమవారం (ఆగస్ట్ 11) నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దవళ సత్యం, బెల్లంకొండ సురేష్, దర్శకుడు వీర శంకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, శివ రాజ్ పాటిల్, మార్కాపురం శివ కుమార్, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా దవళ సత్యం, డా. మురళీ మోహన్ గౌరవ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం.డా. మురళీ మోహన్ మాట్లాడుతూ,ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా సుప్రీమ్ వారియర్స్ నాడు రామా నాయుడు స్టూడియోలో ప్రారంభమైంది. ఈ మూవీ కథను డైరెక్టర్ హరి చందన్ చెప్పినప్పుడే నాకు ఎంతో నచ్చింది. ఈ మూవీలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. ఇక నిర్మాత పెదపూడి బాబూ రావు నిర్మాతగా, నటుడిగా ఈ చిత్రంలో అందరినీ ఆకట్టుకోబోతోన్నారు. ఎన్నారై అయిన బాబూ రావు సినిమాల మీద ప్యాషన్ మీద ఇండస్ట్రీలోకి వచ్చారు. ఆయన మరెన్నోవిజయవంతమైన చిత్రాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఈసుప్రీమ్‌వారియర్స్‌తో పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ప్రముఖ దర్శక, నిర్మాత దవళ సత్యం మాట్లాడుతూ.. బాబూ రావుకి ఈ సారి పెద్ద హిట్ రావాలి. ఇక మళ్లీ అమెరికా వెళ్లకుండా ఇక్కడే వరుసగా చిత్రాలు నిర్మించాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ హరి చందన్ చెప్పిన కథ నాకు ఎంతో నచ్చింది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాకే షూటింగ్‌కు వచ్చారు. డైరెక్టర్‌కి ఎంతో డెడికేషన్ ఉంది. మంచి ఆలోచనలతో, కష్టపడి సినిమా తీస్తే తప్పకుండా విజయం దక్కుతుంది. ఈ సుప్రీమ్ వారియర్స్ చిత్రంపెద్దవిజయం సాధించాలని కోరుకుంటున్నానుఅని అన్నారు.హీరో, నిర్మాత పెదపూడి బాబూ రావు మాట్లాడుతూ,మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన దవళ సత్యం కి, బెల్లంకొండ సురేష్‌కి, వీర శంకర్‌కి ధన్యవాదాలు. గత రెండున్నరేళ్ల నుంచి ఈ కథ మీద మేం పని చేస్తున్నాం.

సైఫ్, యాక్షన్ థ్రిల్లర్‌గా'సుప్రీం వారియర్స్' మూవీని నిర్మిస్తున్నాం. ఇందులో సౌత్ నుంచి నార్త్ వరకు మంచి పేరున్న హీరోల్ని తీసుకుంటున్నాం. ఇందులో నేను ఓ లీడ్ పాత్రలో కనిపిస్తాను. మురళీ మోహన్ మరో పాత్రను పోషిస్తున్నారు. మా ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి. మురళీ మోహన్ అతడు చిత్రంతో నాకు నటుడిగా జన్మను ఇచ్చారు. అందరినీ ఆశ్చర్యపరిచేలా, ఆకట్టుకునేలామా సినిమా ఉంటుంది. త్వరలోనే నటీనటుల వివరాల్ని ప్రకటిస్తామని అన్నారు.దర్శకుడు హరి చందన్ మాట్లాడుతూ,కరోనా టైంలో ఈ కథను అనుకున్నాం. తైవాన్ మీద జరిగిన దాడి తరువాత ఈ కథను రాయడం మొదలు పెట్టాను. 8 పాత్రల చుట్టూ జరిగే ఈ కథలో మురళీ మోహన్ గారు ఇది వరకు ఎన్నడూ కనిపించనటు వంటి కారెక్టర్‌ను పోషిస్తున్నారు. నిర్మాత బాబూ రావు గారు కూడా మంచి పాత్రను పోషిస్తున్నారు. మిగిలిన పాత్రల కోసం కొంత మంది హీరోల్ని సంప్రదించాం. త్వరలోనే వాటి వివరాల్ని ప్రకటిస్తాం. సైఫై, యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ చిత్రంలో మిలటరీ, ఆర్మీ కుటుంబాల ఎమోషన్స్ ఎక్కువగా చూపిస్తాం. మేం దాదాపు 800 మంది ఆర్మీ కుటుంబాలను ప్రత్యక్షంగా కలిశాం. రెండున్నరేళ్లుగా ఈ స్క్రిప్ట్ మీద పని చేస్తూనే ఉన్నాం. అందరినీ ఆకట్టుకునేలా మాసుప్రీమ్ వారియర్స్‌ను ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తామని అన్నారు.

## అందరం బాగుండాలనే ధోరణిలో యూనియన్స్ వ్యవహరించాలి



టాలీవుడ్ లో ప్రస్తుతం నెలకొన్న సమ్మె పరిస్థితుల నేపథ్యంలో రైజింగ్ ప్రొడ్యూసర్స్ చిత్ర నిర్మాణం లోతాము ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు.

హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ఈ ప్రెస్ మీట్ లో నిర్మాతలు ఎస్ కేఎన్, ధీరజ్, రాజేశ్ దండా, ప్రైమ్ షో చైతన్య, ఛాయ్ బిస్కట్ శరత్, అనురాగ్, మధుర శ్రీధర్, మహేశ్వర్ రెడ్డి, రాకేశ్ వర్రె, తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లోనిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ, చిన్న నిర్మాతలు బాగుంటేనే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న మా లాంటి నిర్మాతలకు 30శాతం వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె మరింత ఇబ్బందిపెడుతోంది. మా సినిమా దీపావళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. ఇప్పుడు సమ్మె వల్ల షూటింగ్ ఆపేయాల్సివచ్చింది. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఒకచిన్న సీన్ చేయాలనుకుని జెనరేటర్ పెట్టాలన్నా యూనియన్ పర్మిషన్ కావాలి. హీరో, ఫ్రెండ్ సీన్ కోసం మేకప్, కాస్ట్యూమ్స్, వాళ్లకు వడ్డించే ప్రొడక్షన్..ఇలా 80 మందిని పెట్టుకోవాలి. చిన్న నిర్మాతకు ఇంతమందిని పెట్టుకోవడా పెనుభారంగా మారింది. వాస్తవానికి అక్కడ పనిచేసేది ఆరుగురు మాత్రమే. మిగతా వాళ్లకు పేమెంట్స్ ఇవ్వాలి. ఇంత మందిని మా నెత్తిన రుద్దడం ఏంటనేది పెద్ద ప్రశ్నగా మారింది. అన్నారు. నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ చిత్ర నిర్మాణం భారంగా మారుతోంది. రెండు కోట్ల రూపాయల్లో చేయాల్సిన సినిమాకు నాలుగైదు రెట్ల ఖర్చు అవుతోంది.ఒక సెట్ కోసమో, ఇంకో క్వాలిటీ కోసమే మేము పెట్టాల్సిన ఖర్చు ఇలా వృథా అవుతోంది. ఈ బంద్ ల వల్ల ఎవరికీ ఉపయోగం లేదుఅన్నారు.నిర్మాతరాకేశ్ వర్రె మాట్లాడుతూ నేను గతంలో ఒక సినిమాను లోకల్ టాలెంట్, యూనియన్ కార్మికులను కలిపి చేస్తే కోటిన్నర అయ్యింది. ఇప్పుడు మొత్తం యూనియన్ కార్మికులతో చేస్తే 8 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. చిన్న సినిమాకు అసలు బిజినెస్ లేదు. అలాంటి టైమ్ లో నాకు 8 కోట్ల బిజినెస్ ఎలా అవుతుంది. నష్టం నాకు వస్తుంది. ఒక ప్రొడ్యూసర్ నష్టపోతే ఆదుకునేందుకు ఎవరూ రారు. అన్నారు. మీరు డిమాండ్స్ మాత్రమే చేసి హక్కులు మర్చిపోతే ఎలా. మీరు మారకుంటే మా బడ్జెట్ లో వచ్చేవాళ్లతో సినిమాలు నిర్మించుకుంటాం. సినిమాకు మాకు కంఫర్ట్ కాదు ప్యాషన్. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా మాలాంటి చిన్న నిర్మాతలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా. అందరూ బాగుండాలి అని అనుకోవాలి గానీ మేము మాత్రమే బాగుండాలని యూనియన్స్ వాళ్లు ఆలోచించడం సరికాదు. ఏ హీరో కూడా మాకింత ఇవ్వకుంటే షూటింగ్స్ బంద్ అనడం లేదు. పరిస్థితి అర్థం చేసుకుని సినిమాలు చేస్తున్నారు. యూనియన్స్ కూడా ఇది మన ఇండస్ట్రీ మన ప్రొడ్యూసర్స్ అనే భావనతో పనిచేయాలని అన్నారు .

12 -8 pg10.qxd:12 -8 pg10.qxd 1/1/02 6:24 AM Page 1



# ప్రపంచ క్రీడల్లో.. స్వర్ణ పోరుకు నమ్రతా

## భారత్‌కు తొలి వుషు పతకం ఖాయం




న్యూఢిల్లీ: ప్రపంచ క్రీడలు-2025లో మహిళల సాండా 52 కిలోల విభాగంలో భారత్‌కు చెందిన నమ్రతా బాత్రా ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. చైనాలోని చెంగ్డులో సోమవారం జరిగిన టోర్నీలో నమ్రత ఫిలిప్పీన్స్‌కు చెందిన క్రిజాన్ ఫెయిత్ కొల్లాడోను 2-0 తేడాతో ఓడించి, వుషు క్రీడలో భారతదేశానికి తొలి ప్రపంచ క్రీడల పతకాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో, నమ్రత కనీసం ఒక రజతం అయినా గెలుచుకుంటుంది. ఫైనల్స్‌కు చేరుకోవడంతో మంగళవారం స్వర్ణం కోసం పోరాడుతుంది. ఆమె ఫైనల్లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందిన మెంగ్యూ చెన్‌తో తలపడనుంది. గత నెలలో జరిగిన మాస్కో స్టార్ ఇంటర్నేషనల్ వుషు ఛాంపియన్‌షిప్‌లో నమ్రతా బాత్రా స్వర్ణం సాధించింది. అంతకు ముందు పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించి, ఈ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకం సాధించాడు.

### ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్‌కు కాంస్య పతకం

## ఆరో స్థానంలో పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** అండర్20 ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళలు కాంస్య పతకం గెలుచుకున్నారు. పురుషుల విభాగం అండర్ 20లో భారత జట్టు ఆరో స్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కాంస్య పతక పోరులో భూమిక శుక్లా నేతృత్వంలోని భారత మహిళల జట్టు 12-5 తేడాతో ఉజ్బెకిస్తాన్‌ను ఓడించింది. సెమీఫైనల్లో చైనా చేతిలో 7-28 తేడాతో ఓడిపోయిన భారత్, కాంస్య పతక పోరులోకి అడుగుపెట్టింది. అంతకుముందు, భారత మహిళల జట్టు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో పూల్ డిలో రెండవ స్థానంలో నిలిచింది. కజకిస్తాన్ (17-10), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (31-7) లను ఓడించారు. అదే సమయంలో పూల్ మ్యాచ్‌లలో హాంకాంగ్ చేతిలో 7-31 తేడాతో ఓడిపోయారు.




టోర్నమెంట్‌లో భారతదేశం తరపున స్టార్ ప్లేయర్‌గా కెప్టెన్ శుక్లా నిలిచింది. కాగా భారత పురుషుల జట్టు ఈ పోటీలో ఆరో స్థానంలో నిలిచింది. ఐదవ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేతిలో 19-21 తేడాతో ఓడిపోయింది. అంతకుముందు ఐదవ, ఎనిమిదవ స్థానం వర్గీకరణ మ్యాచ్‌లో కజకిస్తాన్‌ను 24-19 తేడాతో ఓడించి ఐదవ స్థానం కోసం పోరాడే హక్కులను పొందారు. సుమిత్ కుమార్ రాయ్ నేతృత్వంలోని భారత పురుషుల జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయం, రెండు ఓటములతో పూల్ ఎ లో మూడవ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో నాలుగు ప్రయత్నాలు చేసిన గోల్డాన్ కుమార్ భారతదేశం తరపున అత్యుత్తమ ప్రదర్శనకారుడిగా నిలిచాడు.




### రోహిత్, కోహ్లీకి

# బిగ్ షాక్

## వన్డే భవిష్యత్ ప్రశ్నార్థకం
## ప్రపంచకప్‌కు కండిషన్లు అప్లై

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెట్‌దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత వారిద్దరూ వన్డేల్లో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వన్డే ప్రపంచ కప్‌లో ఆడదామని ఎదురు చూస్తున్న రోహిత్, కోహ్లీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో షాక్‌ఇచ్చింది. 2027 ప్రపంచకప్ ఆడాలంటే రోహిత్, కోహ్లీ తప్పకుండా దేశవాళీక్రికెట్ ఆడాలని షరతు పెట్టినట్లు తెలుస్తోంది. వన్డే జట్టులో తామిద్దరూ ఆడాలంటే తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలంటూ సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీ(దేశవాళీవన్డేటోర్నీ)లో కోహ్లీ, రోహిత్ తప్పకపాల్గొనాలి. ఈటోర్నీలో ఆడకపోతే టీమ్‌ఇండియాలోకి రావడానికి అవకాశాలు మూసుకుపోయినట్లే. ఇప్పటికే వీరిద్దరూ టెస్టులు, టీ20లకు దూరమవ్వడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గనుంది. ఈ క్రమంలో వారిద్దరి ఫిట్‌నెస్, ఫామ్‌ను అంచనా కోసం దేశవాళీ క్రికెట్ తప్పనిసరి అని సెలక్టర్లు భావిస్తున్నారు. ఇటీవలే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌లో ఒకరు మాట్లాడుతూ "2027 వరల్డ్ కప్ కోసం మేము రూపొందిస్తున్న ప్రణాళికల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు" అని వ్యాఖ్యానించారు. అయితే ఇటీవలే జరిగిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పాల్గొనేందుకు సిద్ధమైనా, వారిద్దరినీ జట్టులో నుంచి తప్పిస్తున్నట్లు సెలక్టర్లు ముందే తెలియజేసిన తరుణంలో వారిద్దరూ టెస్టులనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తాజాగా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విజయవంతం అవ్వడం, జట్టులో కుర్రాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో వన్డేటీమ్‌లోనూ మార్పులకు ఇదే కీలకమైన సమయమని సెలక్టర్లు నమ్ముతున్నారు. గిల్‌ను భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు సారథిగా చేయాలనే ఆలోచన కూడాఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ కోహ్లీకి, రోహిత్‌కి చివరిది కానున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారు దేశవాళీ క్రికెట్‌కు తిరిగి రావడం అసాధ్యమనేది స్పష్టమవుతోంది.

# హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ గ్రూప్ సూపర్ చార్జర్స్ ఓటమి

## 5 వికెట్లు తేడాతో ట్రెంట్ రాకెట్స్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్-2025లో కావ్యా మారన్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ తొలి ఓటమిని ఎదుర్కొంది. ట్రెంట్ రాకెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్లు తేడాతో సూపర్ ఛార్జర్స్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ ఛార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్లు నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45), గ్రహం క్లార్క్ (36) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, మిగలిన ఆటగాళ్లలో మాథ్యూ పాట్స్ (12 నాటౌట్), మొహమ్మద్ అమిర్ (11 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జాక్ క్రాలే (2), డేవిడ్ మలాన్ (4), మైఖేల్ పెప్పర్ (6), డాన్ లారెన్స్ (2), ఇమాద్ వసీం (0), టామ్ లాస్ (4), ఆదిల్ రషీద్ (0) దారుణంగా విఫలమయ్యారు. ట్రెంట్ రాకెట్స్ బౌలర్లలో అకీల్ హొసేన్, సామ్ కుక్, రెహాన్ అహ్మద్, మార్కస్ స్టొయినిస్ తలో 2 వికెట్లు తీయగా, ఫెర్గూసన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన రాకెట్స్ 96 బంతుల్లో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. టామ్ బాంటన్ (37), రెహాన్ అహ్మద్ (31)తో రాణించి రాకెట్స్‌ను గెలిపించారు. మిగిలన ఆటగాళ్లలో జో రూట్ 20, మ్యాక్స్ హోల్డన్ 8, మార్కస్ స్టొయినిస్ 8 (నాటౌట్), ఆడమ్ హోస్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం 3, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీశారు.



# పాకిస్థాన్‌కు పరాభవం

## 5 వికెట్లు తేడాతో వెస్టిండీస్ విక్టరీ

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసింది. ట్రినిడాడ్‌లో సోమవారం జరిగిన రెండవ వన్డే మ్యాచ్ వర్షం కారణంగా కుదించబడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పాక్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 33.2 ఓవర్లలో 184/5 స్కోరు చేసింది. వర్షం అంతరాయంతో పాక్ ఇన్నింగ్స్ 37 ఓవర్లలో 171/7తో ముగిసిన తర్వాత, డక్‌వర్త్ లూయిస్ సెర్న్ పద్ధతి ప్రకారం ఆతిథ్య జట్టు 35 ఓవర్లలో 181 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్ ఏడు ఓవర్లలో 3/23 వికెట్లు తీసుకున్నాడు. 18 ఓవర్ల తర్వాత 101-3తో ఉన్న వెస్టిండీస్ 24 ఓవర్లలో 111-5కి పడిపోయింది. రూథర్‌ఫోర్డ్ 33 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. చేజ్, గ్రీవ్స్ (31 బంతుల్లో 26) ఆరో వికెట్‌కు 77 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాగా వెస్టిండీస్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా హసన్ నవాజ్ పాకిస్తాన్ తరఫున కీలక పాత్ర పోషించాడు. వన్డే ఓపెనర్‌లో 63 పరుగులతో అజేయంగా నిలిచిన తర్వాత 30 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకు ముందు హసన్ ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు ఉన్నాయి. వాటిలో 2 వర్షం తర్వాత పాక్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఉన్నాయి. హుస్సేన్ 32 బంతుల్లో 31 పరుగులు చేశాడు. కానీ మిగిలిన పాక్ బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 16 పరుగులు చేసి గుడకేష్ మోటీ చేతిలో ఎల్‌బిడబ్ల్యుగా చిక్కుకున్నాడు. అంతకు ముందు జరిగిన తొలి వన్డేలో పాకిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది.




# వాణిజ్యం

### భారతీయ కరెన్సీల్లోనే

# అంతర్జాతీయ చెల్లింపులు!

## సర్క్యులర్ జారీచేసిన రిజర్వు బ్యాంకు

**ముంబయి, ఆగస్టు 11:** డాలర్‌ను బలహీనపరిస్తే ఉపేక్షించదిలేదంటూ ట్రంప్ హెచ్చరికలు చేస్తున్న వేళ ఆర్‌బిఐ కీలక నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల్లో భారతీయ కరెన్సీల్లోనే చెల్లింపులు ప్రోత్సహించేందుకు తమ ముందస్తు అనుమతి లేకుండానే భారత అధీకృత బ్యాంకులు విదేశా బ్యాంకుల్లో స్పెషల్‌రూపీ వ్రాస్టో ఖాతాలను ప్రారంభించవచ్చని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సర్క్యులర్‌కూడా జారీచేసింది.




రూపాయి కరెన్సీలో వాణిజ్యలావాదేవీల సెటిల్మెంట్‌ను వేగవంతంచేసేందుకు ఆర్‌బిఐ ఈ ఆదేశాలు జారీచేసింది. ఈ అంశంపై గతంలో జారీచేసిన మార్గదర్శకాలకు తాజా ఆదేశాలు పొడిగింపు అని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా మార్గదర్శకాలప్రకారం ఇకపై ఎగుమతి దిగుమతులకు చెల్లింపులను రూపాయిల్లోచేయడం సులువవుతుంది. దేశాలమధ్య కరెన్సీ ఎక్ఛేంజి రేటు మార్కెట్ ఫరిస్థితులను అనుసరించి నిర్ణయిస్తారు. గతంలో బ్యాంకులు ఆర్‌బిఐనుంచి ముందుగా అనుమతులు తీసుకున్నాకే వాస్ట్రో ఖాతాలు ప్రారంభించాల్సి వచ్చేది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈవిధానాన్ని ఆర్బీఐ ఇపుడు సవరించింది. చైనా రష్యాలు ఇప్పటికే తమ దేశ కరెన్సీలతో వాణిజ్య లావాదేవీలుచేస్తున్నాయి. బ్రిక్స్ కూటమి దేశాలకోసం ఒక ఉమ్మడి కరెన్సీ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిపైనే ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బ్రిక్స్ ప్రత్యేకకరెన్సీ తెస్తే ఆదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. రష్యాచమురు కొంటున్నదని భారత్‌పై ఏకంగా సుంకాలను 50శాతానికి పెంచినసంగతి తెలిసిందే.



# కనీస నిల్వలపై బ్యాంకులదే విచక్షణాధికారం

## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

**ముంబయి, ఆగస్టు 11:** బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వుబ్యాంక్ గవర్నర్‌సంజయ్ మల్హోత్రా స్పందించారు. కనీస నిల్వ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. ఆర్బీఐ నియంత్రణ ఏదీ ఉండదని అన్నారు. కనిసనిల్వ పరిమితిని ఐసిఐసిఐబ్యాంకు గరిష్టంగా 50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే.

దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నవేళ గుజరాత్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ గవర్నర్ కనీస సగటు బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనేది ఆర్‌బిఐ బ్యాంకులకే వదిలేసిందన్నారు.

కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తే మరికొన్ని రూ.2వేలు కొన్ని కనీస నిల్వ నిబంధనను ఎత్తివేసాయన్నారు. ఈ అంశం ఆర్బీఐ పరిధిలోనికి రాదని సంజయ్‌మల్హోత్రా తెలిపారు. పదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధరుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు తొలగించాయి. ఐసిఐసిఐబ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వమొత్తం భారీగాపెంచేసింది. 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచినవారికే ఇది వర్తించనున్నది. మెట్రో అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదారులు కనీసం రూ.50వేలు నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10వేలుగా ఉండేది.

ఇపుడు ఐదురెట్లుపెంచింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వమొత్తం రూ.5వేలనుంచి రూ.25వేలు, గ్రామీణ ఖాతాదారులకు రూ.2500 నుంచి రూ.10వేలవరకూ సవరించింది. కనీస నిల్వలేనిపక్షంలో ఛార్జీలు నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై ఆరుశాతం లేదా రూ.500 ఏది తక్కువయితే అది చెల్లించాలని ఐసిఐసిఐ బ్యాంకుప్రకటించింది.

# నోయిడాలో టెస్లా రెండో షోరూమ్!




**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** అమెరికాకుచెందిన ఎలక్ట్రిక్‌కార్ల తయారీసంస్థ టెస్లా భారత్‌లోమరో షోరూం తెరిచింది. దేశరాజధాని ఢిల్లీలోని ఏరోసిటీ, వరల్డ్‌మార్క్2లో తన రెండోషోరూమ్ సోమవారం ప్రారంభించింది. 8200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తషోరూమ్‌నుఅ ందుబాటులోకి తెచ్చారు. ఈ షోరూమ్‌కు సమీపంలోనే విమానాశ్రయం,రాయబార కార్యాలయాలు, కార్పొరేట్ ఆఫీసులు ఉండటంతో ఎక్కువమంది కస్టమర్లకు చేరువకావచ్చని కంపెనీ అంచనావేస్తోంది. కస్టమలర్లకు అనుకూలమైన ప్రదేశంలో ఉండటంవల్ల టేస్లాబేస్‌మెంట్ పార్కింగ్‌లో నాలుగు వి4 సూపర్‌ఛార్జర్లను ఏర్పాటుచేసింది. సాకేత్ నోయిడా ఆరిజన్ తదితర ప్రాంతాల్లో ఈసూరన ఛజాజర్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ముంబయిలో తొలిషోరూమ్ షురూచేసిన టెస్లా మొదటిసూపర్ ఛార్జర్‌స్టేషన్‌కూడా ప్రారంభించింది. హైదరాబాద్;పూణె, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ వంటి ఎనిమిది నగరాల్లోను ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. వి4 సూపర్‌ఛార్జర్ అనేది డీసి ఛార్జింగ్ సదుపాయంతో వస్తుంది. ఇక్కడ కారుకు ఛార్జింగ్‌చేయడానికి కిలోవాట్‌కు రూ.24 వసూలుచేస్తారు. 11 కిలోవాట్‌స్పీడ్ ఉన్న ఏసీ చార్జింగ్‌కు కిలోవాట్‌ధర రూ.11గా నిర్ణయించారు. ఈ వి4 సూపర్‌ఛార్జర్ కొత్తగా లాంచ్‌చేసిన టెస్లా మోడల్ వైకారుకు కేవలం 15నిమిషాలపాటుఛార్జిచేస్తే 267 కిలోమీటర్లు వెళ్లవచ్చు. రెండు వేరియంట్లు భారత్ మార్కెట్‌కు తెచ్చిన టెస్లా ప్రారంభ ధర 59.89 లక్షలు, లాంగ్‌రేంజ్ మోడల్‌ధర రూ.67.89 లక్షలుగా కంపెనీ వెల్లడించింది. ఒక్కసారి ఛార్జింగ్‌చేస్తే 500 నుంచి 600 కిలోమీటర్లవరకూ వెళ్లేవీలుంటుంది.


# భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. పిఎస్‌యు బ్యాంకులు, ఆటో, రియాల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్, ఎస్‌బిఐ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 750కిపైగా పాయింట్లు లాభపడగా నిఫ్టీ 200 పాయింట్ల లాభంతో మళ్లీ 25,550 ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. సెన్సెక్స్ ఉదయం 79,885.36 పాయింట్లవద్ద స్వల్పలాభాల్లోప్రారంభం కాగా క్రమంగా భారీ లాభాల్లోకి మళ్లింది. ఇంట్రాడేలో 80,636.05 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకిన సూచీ చివరికి 746.29 పాయింట్ల లాభంతో 80,604.08వద్ద ముగిసింది. నిఫ్టీ 221.75 పాయింట్ల లాభంతో 24,585.05 వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువ 87.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, భారతీయ ఎయిర్‌టెల్, మారుసుజుకి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, ఎటెర్నల్, ట్రెంట్ ఎస్‌బిఐ అల్ట్రాటెక్‌సిమెంట్‌షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 66 డాలర్లవద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 3362.26 డాలర్లవద్దకొనసాగింది.

# చైనాచిప్స్ ఎగుమతుల్లో అమెరికాకు లాభాల వాటా!

## ఎన్విడియా, ఎఎండి కంపెనీలతో అమెరికా ఒప్పందం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికానుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్‌చిప్‌లను ఎగుమతిచేసే పరంగా మరో ముందుడుగువేసింది. చైనా విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు వాటా చెల్లించేందుకు అమెరికన్ చిప్ కంపెనీలు ఎన్విడియా, ఎఎండిలు అంగీకరించాయి. దీనితో చిప్ ఎగుమతులు మళ్లీ ప్రారంభం అవుతునాననయి. భనరదతా కారణాలుచూపిస్తూ చిప్ ఎగుమతులు అమెరికా నిలిపివేసింది. ప్రతిగా చైనా అరుదైన ఖణిజాల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఈక్రమంలో లాభాల్లో వాటాతీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికాప్రభుత్వం అంగీకరించింది. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతిచేయడంపై అమెరికా బైడెన్ హయాంలో ఆంక్షలు విధించింది. చైనా మార్కెట్‌కోసం ఎన్విడియా అత్యాధునికి హెచ్20 చిప్‌లు రూపొందించింది. ట్రంప్ వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంవల్ల ఎగుమతులు నిలిపివేసారు. దీనితోచైనాలో ఎన్విడియా విక్రయించే హెచ్20 ఎఐచిప్స్ ఎఎండి విక్రయించే ఎంఐ 308 చిప్స్‌పై వచ్చేలాభాల్లో 15శాతం వాటాను అమెరికాకు చెల్లించేందుకు అంగీకరించాయి. చైనాకు చిప్‌లు ఎగుమతిచేసేందుక లైసెన్స్‌పొందిన ఉత్పత్తులకు మాత్రమే లాభాల్లో వాటాచెల్లించేవిధంగా ఇరుకంపెనీలు ఒప్పందంచేసాయి. రెండు కంపెనీలు తమ సేల్‌రికార్డులుభద్రపరచడంతోపాటు వాటిని అమెరికా అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం చిప్ రీసెర్చి టెక్నాలజీ సెక్యూరిటీకి వినియోగిస్తారు. అత్యాదునికచిప్‌లను చైనా మిలిటరీ అవసరాలకు వినియోగిస్తుందన్న భయం అమెరికాను వెంటాడుతోంది. అందుకే ఆంక్షలు విధించింది. మరోవైపు రెండుదేశాలమధ్య ట్యారిఫ్ వార్‌కు 90 రోజులు బ్రేక్ పడింది. అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు సడలించగాచిప్ ఎగుమతులకు ట్రంప్ సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# రూ.18వేల కోట్ల ఎఫ్‌పిఐల విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా భారత్ వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీలపై ప్రభావంపడుతున్నాయి. కార్పొరేట్‌ఫలితాలుకూడా నిరాశకలిగిస్తున్నాయి. తొలిత్రైమాసికంలో కంపెనీలు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఫారెక్స్ మార్కెట్‌లోరూపాయి క్షీణించడం వంటి పరిణామాలు విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను నిధుల విత్‌డ్రాకు పురిగొలుపుతోంది. ఫలితంగా ఎఫ్‌పిఐలు ఆగస్టునెలలో ఇప్పటివరకూ అంటే కేవలం ఆరుట్రేడింగ్ సెషన్లలో రూ.18వేలకోట్లమేరకు ఈక్విటీలు విక్రయించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకూ తరలించుకుపోయిన నిధులు పరిమాణం రూ.1.13 లక్షలకోట్లకు చేరింది.

డిపాజిటరీలవద్ద ఉన్న సమాచారం ప్రకారం జులై నెలలో ఇన్వెస్టర్లు నికరంగా రూ.17,741 కోట్లు విత్‌డ్రాచేసారు. ఈనెల 8 తేదీనాటికే నికరంగా రూ.17,924 కోట్లువిత్‌డ్రాచేసారు. మార్చినుంచి జూన్‌నెలలమధ్యకాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతంఎ ఫ్‌పిఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. వారు ఏమాత్రం రిస్క్‌భరించేస్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ ఆర్థికవేత్త వకర్‌జావేద్‌ఖాన్ అన్నారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా 50శాతం సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై ప్రభావం చూపిందనన్నారు. అమెరికా ట్రెజరీ రాబడులు మెరుగుపడటం విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోందని ఖాన్ వెల్లడించారు. ఈపరిస్థితుల్లోనే భారత్‌పే పబ్లిక్ ఇష్యూను వాయిదావేసింది. 19న రెండు కంపెనీలు ఐపిఒలు జారీచేస్తున్నాయి. షిప్పింగ్, లాజిస్టిక్ సొల్యూషన్లు అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, సూపర్‌మార్కెట్ రిటైల్ ఈనెల 19న పబ్లిక్ ఇష్యూలు జారీచేయనున్నాయి. 21న రెండు ఇష్యూలు ముగుస్తాయి. ఇష్యూలో ధరల శ్రేణిని రెండుకంపెనీలు నిర్ణయించనున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.